RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam







# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 | సంచిక : 03 | ఆదిలాబాద్ | మంగళవారం, మే 06, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాములాంటిది

- విధి నిర్వహణలో మీరు చిత్తశుద్ధితో పని చేస్తున్నారు
- చనిపోయిన పోలీసుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం
- రియల్ హీరోస్ అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్







హైదరాబాద్ : పోలీస్ ఉద్యోగమనేది కత్తిమీద సాములాంటిదని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో పోలీసులు నూటికి నూరుశాతం శాంతిభద్రతలు కాపాడుతున్నారని ఆయన తెలిపారు. దేశ సరిహద్దుల్లోని సైనికుల్లాగా వారు రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తున్నారని కొనియాడారు. సోమవారం హైదరాబాద్‌లో ఓ మీడియా సంస్థ నిర్వహించిన రియల్ హీరోస్ అవార్డుల కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో పోలీసులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు కాబట్టే మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా అందిస్తున్నామని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన ఐపీఎస్ ల కుటుంబాలకు రూ.2 కోట్లు
అడిషనల్ ఎస్పీ, ఎస్పీ ల కుటుంబాలకు రూ. కోటిన్నర అందిస్తున్నామని గుర్తు చేశారు. అలాగే విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలను ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వంలో చర్యలు తీసుకున్నామని వివరించారు. పోలీస్ పిల్లల భవిష్యత్ కోసం 50 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించామని తెలిపారు. వారికి మంచి భవిష్యత్ ను అందించే బాధ్యత తమదేనని హామీనిచ్చారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు యాంటీ నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. మారుతున్న కాలంతో పాటు నేరగాళ్లు కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారని తెలిపారు. అందువల్ల సైబర్ క్రైమ్ నియంత్రణకు ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేశామన్నారు. నేరం జరిగినప్పుడే కాదు.. నేరం జరగకుండా నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని గుర్తు చేశారు. అయితే ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయని వాపోయారు. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా? అని ప్రశ్నించారు. ఎందుకు మీ సమరం%౯% గతంలో లేని విధంగా మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా? అని అడిగారు. ప్రతీ నెలా ఏడు వేల కోట్లు ప్రతీ నెలా కట్టాల్సిన పరిస్థితి ప్రభుత్వానిది, గత పాలకులు 8500 కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు పెట్టి వెళ్లారు, కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి.. అవన్నీ వాళ్లు చెల్లించకుండా పెండింగ్ పెట్టి వెళ్లిన బకాయిలే, కేవలం పదహారు నెలల్లో మేం 30 వేల కోట్ల నగదు రైతుల ఖాతాలకు బదిలీ చేశాం. ఉచిత విద్యుత్ అని చెప్పి విద్యుత్ శాఖకు బకాయిలు పెట్టి వెళ్లారు. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు కొనుగోలు చేసి సింగరేణికిబకాయి పెట్టి వెళ్లారు. ప్రాజెక్టులు కట్టామని చెప్పి .. కాంట్రాక్టర్లకు బకాయిలు పెట్టారు. 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చారు.. ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా? ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు సేవకులం . ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన ఉద్యోగ సంఘాల నాయకులు సమరం అని అంటుండ్రు. ఎవరిపై సమరం ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాల నాయకులపై లేదా? ఉద్యోగ సంఘాల నాయకులకు నేను విజ్ఞప్తి చేస్తున్నా ఏదైనా సమస్య ఉంటే చర్చించుకుందాం.మనం సమరం చేయడానికి ఇక్కడ లేము.. ప్రజలకు సేవచేయడానికే ఇక్కడ ఉన్నాం. ప్రజలపై యుద్ధం చేసిన వాళ్లు బాగుపడినవారు ఎవరూ లేరు.ప్రభుత్వాన్ని అస్థిరపరిచాలనే రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. బాధ్యతగా వ్యవహరించాల్సిన మీరు బాధ్యత మరిచి వ్యవహరిస్తే తెలంగాణ సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు.. కానీ ఎక్కడా అప్పు పుట్టడంలేదు, స్వీయ నియంత్రణనే దీనికి పరిష్కారం. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా.. రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబ పరువును బజారున పడేయొద్దు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది.. నన్ను కోసినా వచ్చిన ఆదాయానికి మించి నేను ఏం చేయలేను.. ఆర్థిక విధ్వంసం చేసిన వ్యక్తి ఇపుడు ఫామ్ హౌస్ లో హాయిగా పడుకున్నారు.. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా ఇప్పుడు కావాల్సింది సమరం కాదు సమయస్ఫూర్తి, సంయమనం.. మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా తెలంగాణను మళ్లీ కోతుల గుంపుకు అప్పగించొద్దు.నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళదామని సీఎం రేవంత్ ఉద్యోగ సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు.





మేడమ్.. మీకిదే మా వీడ్కోలు.. సోమవారం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో హైకోర్టు న్యాయమూర్తి గిరిజా ప్రియదర్శిని భౌతికకాయానికి నివాళులు అర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## మే 15న పోచంపల్లిని సందర్శించనున్న మిస్ వరల్డ్ 2025 పోటీదారులు.

### –తెలంగాణ చేనేత ఆభరణం ప్రపంచ వేదికపై మెరుస్తుంది.

హైదరాబాద్, మే 5, 2025: ఒక ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలో భాగస్వాములు అవుతున్న మిస్ వరల్డ్ - 2025 గ్రూప్ -2 పోటీదారులు మే 15న ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామం పోచంపల్లిని సందర్శించనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలలో ఒకటైన పోచంపల్లి ఇక్కత్ పై ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది.తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి, దాని సంక్లిష్టమైన ఇక్కత్ నేత పద్ధతులకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంది. పోచంపల్లిని యునెస్కో "ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామం"గా గుర్తించింది, ఇది చేతిపనులు, సంస్కృతి మరియు వారసత్వానికి సజీవ మ్యూజియం.

మిస్ వరల్డ్ పోటీదారులు ఇక్కత్ సాంప్రదాయ టై-అండ్-డై ప్రక్రియను అనుభవిస్తారు, నిష్ణాతులైన నేత కార్మికులతో సంభాషిస్తారు మరియు హైదరాబాద్ నిజాంలు ఒకప్పుడు అభిమానించిన డబుల్ ఇకాట్ కళాఖండం అయిన ఐకానిక్ టెలియా రుమల్ తయారీని చూస్తారు. ఆచార్య వినోబా భావే నేతృత్వంలోని భూదాన్ ఉద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ గ్రామం వస్త్ర కళాత్మకత మరియు సామాజిక-సాంస్కృతిక వారసత్వం యొక్క అరుదైన మిశ్రమాన్ని అందిస్తుంది. మిస్ వరల్డ్ వేదిక అపూర్వమైన అంతర్జాతీయ దృశ్యమానతను అందిస్తున్నందున, ఈ ప్రతిష్టాత్మక సందర్శన తెలంగాణ యొక్క గొప్ప చేనేత వారసత్వాన్ని ప్రపంచ పటంలో ఉంచుతుంది. పోచంపల్లి యొక్క శక్తివంతమైన నేత, గ్రామీణ హస్తకళ మరియు సాంస్కృతిక లోతును ప్రదర్శించడం ద్వారా, ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేనేత అభిమానులకు భారతదేశ జీవన సంప్రదాయాల యొక్క శక్తివంతమైన వేడుకగా మారుతుంది.

# జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు

- రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధుల మంజూరుకు కృషి
- కేంద్ర రహదారుల రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి




హైదరాబాద్ :
జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధి బాటలు వేయడం జరుగుతుందని, రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని కేంద్ర రహదారుల రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ ఎక్స్ రోడ్డు వద్ద మంచిర్యాల నుండి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు వరకు 3 వేల 900 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 4 వరుసల జాతీయ రహదారిని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఆదిలాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గొడం నగేష్, గడ్డం వంశీకృష్ణ, ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్, ఆదిలాబాద్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల శాసనసభ్యులు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, పాయల శంకర్, వెడ్మ బొజ్జు, రామారావు పటేల్, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జాతీయ రహదారుల శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల శాఖ మంత్రి మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు పడతాయని, రహదారుల అనుసంధానానికి మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆర్థికంగా, సామాజికంగా కొంత వెనుకబడి ఉందని, ఈ ప్రాంతంలో జాతీయ రహదారుల ఏర్పాటుతో పరిశ్రమలు రావడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. జాతీయ రహదారుల అనుసంధానం ద్వారా పారిశ్రామిక అభివృద్ధి, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణ సమయం ఆదా, వాహనాల క్షేమం, తక్కువ సమయంలో సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలోని 32 జిల్లాల కేంద్రాల నుండి రాష్ట్ర రాజధానికి జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తున్నామని, వచ్చే 3 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. సమృద్ధిగా నీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా సదుపాయం, సరైన సమాచార వ్యవస్థ ఉన్నట్లయితే ఆ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారం ద్వారా ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, జాతీయ రహదారుల నిర్మాణంలో అవసరమైన మట్టిని చెరువులు, సాగునీటి ప్రాజెక్టుల నుండి ఉచితంగా తీసుకోవడం ద్వారా ఆయా ప్రాంతాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. 4 వరుసల రహదారిని 6 వరుసల రహదారిగా విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మంచిర్యాల– తెలంగాణ/మహారాష్ట్ర సరిహద్దు వరకు జాతీయ రహదారి 363 లో 94.6 కిలోమీటర్ల పొడవుతో 3 వేల 526 కోట్ల రూపాయల వ్యయంతో 4 వరుసల రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని, నిర్మల్– ఖానాపూర్ సెక్షన్ లో జాతీయ రహదారి 61 లో 17.79 కిలోమీటర్ల పొడవుతో 127 కోట్ల రూపాయల వ్యయంతో 2 వరుసల పేవ్డ్ షోల్డర్ తో రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. నాగపూర్ - హైదరాబాద్ సెక్షన్ లో జాతీయ రహదారి 44 లో 1 కిలోమీటర్ పొడవుతో 29 కోట్ల రూపాయల వ్యయంతో అండర్ పాస్ నిర్మాణం, 2 కిలోమీటర్ల పొడవుతో 18 కోట్ల రూపాయల వ్యయంతో సర్వీసు రోడ్లు, జంక్షన్లు అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు, రైల్వే, ఎరువుల కర్మాగారం, కాజీపేటలో రైల్వే కోచ్ల తయారీ, పసుపు బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి నితిన్ గట్కరి సహకారంతో రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయడం జరిగిందని, పెండింగ్ లో ఉన్న అటవీ శాఖ అనుమతులు పొందిన తర్వాత రహదారుల విస్తరణకు మరిన్ని చర్యలు తీసుకుంటామని, ఆ దిశగా కేంద్రమంత్రి దృష్టి సారించి త్వరగా అనుమతులు లభించే విధంగా సహకరించాలని కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ–శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కొంత వెనుకబడి ఉందని, జిల్లాలో ఎక్కువగా అటవీ ప్రాంతాలలో నివసిస్తున్నారని తెలిపారు. ఈ గ్రామాలలో అటవీశాఖ అనుమతులు లేకపోవడంతో రహదారుల నిర్మాణం పనులు పెండింగ్ లో ఉన్నాయని, అనుమతుల ప్రక్రియ త్వరగా పూర్తిచేసి రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాలను కలుపుతూ రహదారుల నిర్మాణం చేపట్టడం ద్వారా గ్రామాల అభివృద్ధికి బాటలు పడతాయని అన్నారు.ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ఆదిలాబాద్ నుండి ఉట్నూర్, ఆసిఫాబాద్ మీదుగా గచ్చిరోలి జిల్లా అల్లాపెల్లి వరకు జాతీయ రహదారి నిర్మాణం చేసి అనుసంధానం చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

సిర్పూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ మంచిర్యాల నుండి వాంకిడి మండలం సరిహద్దు వరకు జాతీయ రహదారి నిర్మించడం ద్వారా నగర్ నుండి మంచిర్యాల, జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు చాలా సౌకర్యంగా ఉంటుందని, ప్రయాణంలో సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మించాలని, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం పనులలో కొంత పని మిగిలి ఉందని, గ్రామాల సర్వీస్ రోడ్లను త్వరగా పూర్తిచేయాలని కోరారు. ఆసిఫాబాద్ నుండి ఉట్నూర్ వరకు గల రోడ్డును జాతీయ రహదారిగా ప్రకటించాలని కోరారు. అంతకుముందు హెలికాప్టర్ ద్వారా హెలిపాడ్ కు చేరుకున్న కేంద్రమంత్రికి రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, ఆసిఫాబాద్ ఎ.ఎస్.పి. చిత్తరంజన్, కాగజ్ నగర్ డివిజన్ అటవీ అధికారి సుశాంత్ బొగాడే, జాతీయ రహదారుల సంస్థ అధికారులు శివశంకర్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

ప్రభుత్వ ఆర్టీసీలను పరి రక్షించాలి

ఎం వి. యాక్ట్ లో సవరణ చేయాలి

కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్ ల విధానం లో సవరణ చేయాలి.

2025 మే 20న జరిగే దేశ వ్యాపిత సమ్మె లో పాల్గొంటాం

–ఆర్టీసీ స్టాఫ్ వర్కర్స్ యూనియన్, స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ సమ్మె నోటీసు ల జారీ.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలు మార్చుకోవాలని, రాజ్యాంగ ఇచ్చిన ప్రాథమిక హక్కులను రక్షించుకోవాలని తదితర 17 డిమాండ్స్ పరిష్కారం కోసం 11 జాతీయ కార్మిక సంఘాలు, రంగాల స్వతంత్ర ఫెడరేషన్ లు, అసోసియేషన్ లు 2025 మే 20 వ తేదీన దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె కు పిలుపును ఇచ్చాయి.ఆ దేశ వ్యాపిత సమ్మెలో టీజీఎస్ ఆర్టీసీ కార్మికులు కూడా పాల్గొనడం ద్వారానే ఆర్టీసీ కార్మికుల హక్కులు, చట్టాలు పరిరక్షించ బడతాయి. అందుకని ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వాలని ఆర్టీసీ స్టాఫ్ వర్కర్స్ యూనియన్, స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయి.ఆ మేరకు మే 5 వ తేదీన టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యానికి, లేబర్ కమీషనర్ కు సమ్మె నోటిస్ లు ఇచ్చారు. ఎస్డబ్ల్యూయూ వైస్ చైర్మన్ జి.అబ్రహం, ప్రధాన కార్యదర్శి కె. రాజిరెడ్డి, ఎస్డబ్ల్యూఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వీస్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాల వలన భారతదేశంలోని ఆర్టీసిలు తీవ్రమైన ప్రమాదంలో పడ్తున్నాయి. 125వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టీసిలకు కల్పించిన ప్రత్యేక హక్కుల రక్షణను నిర్వీర్యం చేస్తూ ఎం.వి.యాక్ట్ 2019 ని అమలు చేస్తున్నారు. ఇప్పటికే టిజిఎస్ ఆర్టీసిలో భారత చట్టాలు అమలు జరగడంలేదు. 2019 డిశంబర్ నుండి ఆర్టీసి కార్మికోద్యమంపై ఆంక్షలు అమలు చేస్తున్నారు. యూనియన్లు, యాజమాన్యం మధ్య ద్వైపాక్షిక సంబంధాలు లేవు. సామాజిక భద్రతా పథకాలైన పిఎఫ్, ఎస్ఆర్బిఎస్, ఎస్బిటి ట్రస్టును ట్రస్టీలు లేకుండానే నిర్వహిస్తూ నిధులను తమ ఇష్టారాజ్యంగా వాడుకొంటున్నారు. మెజార్టీ కార్మిక సంఘాన్ని నిర్ణయించేందుకు 8 సం?లుగా సంస్థలో ఎన్నికలే జరపలేదు. 8 గంటల పని కాస్తా 10, 12 గంటలపై మాటగానే మారింది. మోటారు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యాక్ట్ 1961 ను అసలు పట్టించుకోవడంలేదు. భారత కార్మిక వర్గం సాధించుకున్న 29 చట్టాలు అమలులో వున్నప్పుడే పరిస్థితి ఇంత దారుణంగా వుంది. ఇక ఆ 29 చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్లు అమలు చేస్తే కార్మికులు కట్టుబానిసలుగా మారతారు. ఇప్పుడు చట్టాలు వున్నందున అవి అమలు చేయడం లేదని డిమాండు చేయగలుగుతున్నాము. కానీ కోడ్ లు అమలులోకి వస్తే సంఘం పెట్టుకొనే హక్కు, సమ్మె హక్కు, ఉమ్మడి బేరసారాల హక్కు వంటివి వుండవు. ఇప్పుడు 14 రోజుల ముందు నోటీసు ఇచ్చి సమ్మెకు వెళ్ళవచ్చు. కోడ్ లు అమలు లోకి వస్తే 60 రోజుల ముందు సమ్మె నోటీసు ఇవ్వాల్సి వుంటుంది. సమ్మె చట్ట విరుద్ధం అని ప్రకటన చేస్తే, ఆ సమ్మెకు మద్దతు ఇచ్చిన వారందరిని ఆర్గనైజ్డ్ క్రైమ్ క్రింద బిఎన్ఎస్ సెక్షన్ 111 ప్రకారం నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడమే కాక 2 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు ఫైన్ కట్టాల్సి వుంటుంది.

# సంపాదకీయం

## పారిశ్రామిక తిరోగతి!


గత నాలుగేళ్ళలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది పారిశ్రామిక ఉత్పత్తిలో తగ్గుదల నమోదు కావటం భారత ఆర్థిక వ్యవస్థకు ఒక ప్రమాద ఘంటిక. సామాన్య ప్రజల కొనుగోలు శక్తి నానాటికీ తగ్గుతున్న దాని పర్యవసానమే ఈ పరిస్థితి! భారత ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా పురోగమిస్తున్నదని గత కొంతకాలంగా ఢంకా భజాయిస్తున్న మోడీ సర్కారు పనితీరుకు ఇది అక్షరాలా ప్రతికూల నివేదిక. ప్రజల ఆర్థిక స్థితి రోజురోజుకూ దిగజారుతున్నదని, గత్యంతరం లేని పరిస్థితుల్లో– ప్రజలు తమ రోజువారీ జీవన వ్యయాన్ని కూడా తగ్గించుకుంటున్నారని కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన పారిశ్రామిక ఉత్పత్తి సూచి (ఐఐపి) తేటతెల్లం చేస్తోంది. గడిచిన ఆర్థిక సంవత్సరం ప్రధాన పారిశ్రామిక రంగాలన్నీ ఉత్పత్తిలో గణనీయంగా తగ్గుదలను నమోదు చేశాయి. కోవిడ్ ఉత్పాతం తరువాత ఇంత తక్కువ వృద్ధి రేటు నమోదు కావడం ఇదే మొదటిసారి. 2021 –22లో 11.4 శాతంగా నమోదైన వృద్ధి రేటు ఈ ఏడాది 4 శాతానికే పరిమితం అయింది. 2023 24 ఆర్థిక సంవత్సరంతో పోల్చి చూసినా ఇది 1.9 శాతం తక్కువగా ఉంది. మేకిన్ ఇండియా పేరిట కేంద్ర ప్రభుత్వం హడావిడి చేస్తున్నప్పటికీ– అంకెల్లో వ్యక్తమవుతున్న వాస్తవ దృశ్యం ఇదీ! ప్రజల ఆదాయాన్ని పెంచే చర్యలు చేపట్టకుండా పాలకులు ఎన్ని ప్రగల్భాలు పలికినా ఫలితం ఉండదు అనటానికి ఐఐపి నివేదిక నిదర్శనం. మోడీ ప్రభుత్వం కార్పొరేటు అనుకూల విధానాలను నెత్తిన వేసుకొని, ప్రైవేటీకరణను పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది. అంబానీ, అదానీ తదితరులకు లాభాలను దోచిపెట్టేలా పనిగట్టుకొని ప్రభుత్వరంగ సంస్థలను దెబ్బ తీస్తోంది. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని దేశ యువతకు ఆశ కల్పించి, గద్దెనెక్కాక ఆ మాటనే పూర్తిగా మర్చిపోయింది. ప్రజలు దానిని గుర్తు చేస్తుంటే– జీవన ప్రమాణాల మెరుగుదలకు ఏవిధంగానూ దోహదపడని ఉన్మాదం, ఉద్రేకాల వైపు యువతీ యువకులను మళ్లిస్తోంది. ఉదార ఆర్థిక విధానాల్లో భాగంగా శాశ్వత నియామకాలకు స్వస్తి చెప్పి, అన్నింటా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగు పద్ధతుల్లోనే ఉద్యోగులను నియమిస్తోంది. ఆఖరికి దేశభద్రతకు అత్యంత కీలకమైన రక్షణరంగంలోనూ లక్షలాది పోస్టులూ ఖాళీగా ఉన్నా– అగ్నివీర్ పేరిట తాత్కాలిక నియామకాలతోనే కాలయాపన చేస్తోంది. గ్రామీణ ప్రజలకు కాస్త ఆదాయాన్ని గ్యారంటీ చేసే ఉపాధి హామీ చట్టాన్ని ఏటేటా నిధులు తగ్గించటం ద్వారా నిర్వీర్యం చేస్తూ వస్తోంది. గ్రామీణ భారతానికి వెన్నెముకలా ఉన్న వ్యవసాయరంగం రాయితీల తగ్గింపు, అరకొర మద్దతు ధరతో నానాటికీ కుదేలవుతోంది. సాఫ్ట్‌వేర్ మొదలుకొని ప్రతి ప్రైవేటు, కార్పొరేటు రంగంలోనూ ఉద్యోగులపై పనిభారం పెంచటం, నిజవేతనాలు తగ్గించటం కొన్నేళ్లుగా సాగుతోంది. వీటన్నింటి పర్యవసానంగా ప్రజల ఆదాయాలు తగ్గి, కొనుగోలు శక్తి క్షీణించిపోతోంది. ఆహారం, బట్టలు తదితర రోజువారీ వినియోగ వస్తువులపై ప్రజల ఖర్చు గతేడాదితో పోలిస్తే 4.7 శాతం తగ్గినట్టు కన్జ్యూమర్ నాన్ డ్యూరబుల్ పద్దు స్పష్టం చేస్తోంది. రోజువారీ అవసరాలను తీర్చుకోలేని స్థితిలో ప్రజలున్నారని చెప్పటానికి ఇది సూచిక. వాహనాలు, గృహోపకరణాలు వంటి వినిమయ వస్తువుల ఉత్పత్తి కూడా మందగించింది. నెలవారీ చెల్లింపుల (ఇఎంఐ) పద్ధతిని కంపెనీలు ప్రోత్సహిస్తున్నాయి కాబట్టే– ఈ రంగంలో ఈపాటి కొనుగోళ్ళు అయినా జరుగుతున్నాయి. ఆర్థికమాంద్యం ఆవరిస్తున్న పరిస్థితుల్లో రానున్న కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి మరింత క్షీణించే ప్రమాదముందని ఆర్థికవేత్తల హెచ్చరిక. అమెరికా విధిస్తున్న పన్నుల భారం కూడా మన ఎగుమతులపై తీవ్రంగా ఉంటుంది. ఆక్వా తదితర రంగాలపై ఆ ప్రభావం ఇప్పటికే పడింది. ఈ నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి గురించి కబుర్లతోనే కాలక్షేపం చేయకుండా– క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు అనుగుణంగా వ్యవహరించాలి. ప్రజల నిజ వేతనాలను పెంచే ముమ్మర చర్యలు చేపట్టాలి. పైకి ఆడంబరంగా కనిపించే ఉదార ఆర్థిక విధానాలు కార్పొరేట్లకు లాభాలు కురిపించి, సామాన్యులకు అంతకుమించిన కష్టనష్టాలను చవిచూపిస్తాయన్న వాస్తవం ఇప్పటికే ఆచరణలో తేలిపోయింది. వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వరంగాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రజల కొనుగోలుశక్తిని పెంచాలి. తద్వారా పారిశ్రామిక, ఆర్థిక రంగాలను మెరుగుపరచాలి.

# జంతువుల హక్కులను పరిరక్షించాలి



మానవులకు పెంపుడు జంతువులు ఎన్నో ప్రయోజనాలు చేకూరుస్తున్నాయి. కొద్దిపాటి ప్రేమాభిమానాలకు, సంరక్షణకే పెంపుడు జంతువులు ప్రేమను, విశ్వాసాన్నీ కలిగి ఉంటాయి. పెంచే వారినే సర్వస్వంగా భావిస్తాయి. అవి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలుగజేస్తు, కుటుంబంలో సభ్యులుగా మారి చేదోడువాదోడుగా నిలుస్తున్నాయి. ఒక రకంగా వ్యాయామాన్ని, ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తున్నాయి. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. జంతువులపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. కుక్క, పిల్లి, చేపలు, పక్షులు – ఏవైనా మనం పెంచే మూగజీవాలను ప్రేమగా చూసుకోవాలి. వాటికి అధికంగా స్వేచ్ఛ కల్పించాలి. విశాలమయిన తిరుగాడే సౌకర్యాన్ని కలిగించాలి. పెంపకంలో జాగ్రత్తలు తీసుకుని, వాటిని సంతోషంగా ఉంచుతూ మచ్చిక చేసుకోవాలి. పెంపుడు జంతువుల నివాస, తిరుగాడే స్థలాలను, ఉపయోగించే వస్తువులను శుభ్రపరచాలి. వాటిని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జంతువులకు ముందు జాగ్రత్తగా టీకామందులు వేయించడం, నిర్లక్ష్యం వహించక, క్రమం తప్పకుండా వాటిని పశు వైద్యుడి దగ్గరికి తీసుకెళ్ళడం విధిగా చేయాలి. జంతువుల పట్ల ప్రేమ, ముద్దు మురిపాలు పరిమితులు దాటరాదు. కానీ వాటితో మూతులు, ముక్కులు నాకించుకోవడం, అస్తమానం అంటిపెట్టుకుని ఉండడం మంచిది కాదు. కొన్నిచోట్ల పెంపుడు జంతువుల పట్ల ఎలా మసలు కోవాలనే అంశంపై ప్రత్యేకంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే...మాంసం కోసం, వినోదం కోసం కొందరు అనేక రకాలుగా జంతువులకు కష్ట నష్టాలు కలిగిస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతు వులను ఉపయోగించు కుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం, అలాగే కొన్నింటిని పోటీల్లో గెలుపు కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిసారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్ళు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ 100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షా స్మృతి సెక్షను 428 మరియు 429 కింద జంతువులను భయపెట్టడం గాయ పరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన పలు ప్రాయోజితాలైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, మానవీయ కోణంలో చూడడం, తగిన స్వేచ్ఛ కల్పించడం అందరి బాధ్యత. జంతువులపట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం, ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియ జేయడం అవసరం, అనివార్యం.

# సరస్వతీ ప్రియ పుత్రుడు



పింగళి నాగేంద్రరావు ... తెలుగు సినిమా రంగంతో విడదీయరాని బంధం, సంబంధం అనుబంధం ఉన్న గొప్ప రచయిత. తెలుగు సినిమా రచయిత మాత్రమే కాదు. పాత్రికేయుడు, నాటక రచయిత కూడా. కృష్ణా పత్రిక, శారద పత్రికల్లో ఆయన ఉపసంపాదకుడుగా పనిచేసారు. వింధ్య రాణి, నా రాజు, జేబున్నీసా, మేవాడు రాజ్య పతనం, క్షాత్ర హిందు, నా కుటుంబం, గమ్మత్తు చావు తదితర నాటకాలు ఆయన రాసినవే. అయన ఒక రచయితగా తెలుగు సినీ రంగానికి చేసిన సేవ మరిచి పోలేనిది. సినిమా సంభాషణలలో కొత్త హాస్య పదాలు సినిమాలలో కొత్త పాత్రలు సృష్టించి మరెన్నో ప్రయోగాలు చేసి సినీ సాహిత్య స్వరూపాన్ని మార్చివేసిన సినీ సరస్వతీ పుత్రుడు. జానపదమైనా, పౌరాణికమైనా, సాంఘికమైనా జానపదులు సైతం మెచ్చే సరళ భాషను ఉపయోగించిన సినీ ఆదికవి. "సాహసం శాయరా డింభకా", "చూపులు కలిసిన శుభవేళ", "లాహిరి లాహిరి లాహిరిలో", "అహ నా పెళ్ళంట" వంటి సినిమాల పేర్లు పింగళి పాటల్లోనుంచి తీసుకున్నవే. 1939లో తీసిన గుణ సుందరి సినిమాలో పింగళి రాసిన 'శ్రీతులసి ప్రియతులసి జయమునీయవే' పాట నేటికీ మంగళ హారతి గా పాడుకోవడం వింటూనే ఉన్నాం. పింగళి నాగేంద్రరావు 29 డిసెంబరు 1901న శ్రీకాకుళం జిల్లా రాజాం పట్టణంలో జన్మించారు. నాగేంద్రరావు తండ్రి గోపాలకృష్ణయ్య, తల్లి మహాలక్ష్మమ్మ. పింగళి బాల్యం, విద్యాభ్యాసం మచిలీపట్నంలోనే జరిగింది. పింగళి చిన్నతనంలోనే సాహిత్యంతోబాటు వృత్తి విద్యలను కూడా అధ్యయనం చేశారు. పింగళి లోని సాహిత్య పిపాసను గమనించిన భోగరాజు పట్టాభి సీతారామయ్య, మట్నూరి కృష్ణారావు పింగళిని ప్రోత్సహించారు. 1917లో పింగళి మెకానికల్ ఇంజనీరింగ్ లో డిప్లొమా తీసుకున్నారు. తరవాత మచిలీపట్నంలోనే కొంతకాలం ఉపాధ్యాయునిగా పనిచేశారు. 1918లో ఖరగ్పూర్ రైల్వే వర్క్ షాపులో అప్రంటీసుగా చేరారు. ప్రముఖ యోగా గురువు బులుసు రామజోగారావు ఉపన్యాసాలకు ప్రభావితుడై 1920లో రైల్వే ఉద్యోగానికి రాజీనామా చేసి పింగళి జాతీయోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆయన దివ్యజ్ఞాన సమాజం (థియోసాఫికల్ సొసైటీ) సభ్యుడిగా నమోదై ఉత్తర భారత దేశ మంతా పర్యటించి సబర్మతీ ఆశ్రమంలోచేరి బ్రహ్మచర్యం పాటించాలని నిర్ణయించుకుని జీవితాంతం బ్రహ్మచారిగా వుండిపోయారు. కొంతకాలం కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించారు. అప్పుడే 'జన్మభూమి' అనే దేశభక్తి పద్యకావ్యాన్ని రచించారు. ఫలితంగా బ్రిటీష్ ప్రభుత్వాధికారులకు ఆగ్రహానికి గురై, పింగళి జైలు పాలు కావాల్సి వచ్చింది. విడుదలయ్యాక పట్టాభి సీతారామయ్య సలహా మేరకు 1923లో 'శారద' అనే పత్రికకు సహసంపాదకుడుగా చేరి తన సాహిత్య రచనా వ్యాసంగం మీద దృష్టి సారించారు. అదే సమయంలో బెంగాలి నాటకకర్త డి.ఎల్.రాయ్ రచించిన 'మేవార్ పతన్', 'పాషాణి' నాటకాలను తెలుగులోకి అనువదించారు. అనువాద నాటకాలు కృష్ణాపత్రికలో ధారావాహికలుగా వెలువడ్డాయి. అదే స్ఫూర్తితో 'జేబున్నీసా', 'వింధ్యరాణి', 'నారాజు', 'క్షాత్రహిందూ', 'ఒకే కుటుంబం' వంటి నాటకాలను రాసి నాటక రచయితగా మంచి పేరు సంపాదించారు. వాటిలో 'ఒకే కుటుంబం' నాటక రచనకు 1939లో నవ్యసాహితి సమితి సంస్థ ఉత్తమ నాటక రచనా బహుమతిని ప్రదానం చేసింది. విజయా సంస్థకు ఇరవై సంవత్సరాల సుదీర్ఘకాలం ఆస్థాన కవిగా భాసిల్లిన సాహిత్య వేత్త పింగళి. 1955 లో మిస్సమ్మలో లీల పాడిన రావోయి చందమామ మా వింత గాథ వినుమా, ఏమిటో ఈ మాయ ఓ చల్లని రాజా వెన్నెల రాజా అనే పాటలు ఇప్పటికీ బహుళ వ్యాప్తంగా ఉన్నాయి.

మిస్సమ్మ పాత్రకోసం పింగళి ఆత్మాభిమానం, పెంకితనం, తలబిరుసుతనంతో కూడిన సంభాషణలు రచించారు. పాండవుల వేషాలకు తగిన వారు దొరక లేదని, పాండవుల ప్రస్తావన అడుగడునా వస్తూనేవున్నా వారు తెరమీద కనపడకుండా పింగళి చిత్రకథను రూపొందించి హిట్ చేసిన పౌరాణిక సినిమా 'మాయాబజార్'. భారతీయ సినీ స్వర్ణోత్సవం సందర్భంగా సి ఎన్ ఎన్, ఐ బి ఎన్ సంస్థ వంద ఆల్ టైం గ్రేట్ భారతీయ సినిమాల గుర్తింపుకోసం సర్వే నిర్వహిస్తే, మాయాబజార్ సినిమా ప్రథమ స్థానంలో నిలిచింది. ఘటోత్కచ రాక్షస గణం లోని గురువు పేరును చినమయ అని నామకరణం చేశాడు. పింగళి... "మాయ" తెలుగు పదానికి 'బజార్' అనే ఉర్దూ పదం చేర్చి పౌరాణిక చిత్రానికి మకుటంగా పెట్టడం, ఎక్కడా 'బజార్' అనే పదాన్ని చిత్రంలో రానీయకుండా జాగ్రత్తపడడం పింగళి రచనా సామర్థ్యానికి ఉదాహరణ. ఈ సినిమా అద్భుత విజయాలను నమోదు చేసిన విషయం అవగతమే. ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో యేకకాలంలో నిర్మించిన సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమాలో సత్యపీఠం, ప్రియదర్శిని, తస్మదీయులు, దుష్టచతుష్టయము, జియ్యా, వీరతాళ్ళు, రత్నగింబళి, గిల్పం, శాకంబరీ దేవి ప్రసాదం వంటి కొత్త పదాలను పింగళి ప్రవేశపెట్టారు. 'ఎవరూ కనిపెట్టకుండా మాటలెలా పుడతాయి' అంటుండే వారు. 'రసపట్టులో తర్కం కూడదు', 'భలే మామా భలే', 'ఇదే మన తక్షణ కర్తవ్యము' వంటి మాటల్ని కూడా ప్రయోగాత్మకంగా వాడగా, నేటికీ అవి వాడుకలో వుండటం విశేషం.. 1958లో పింగళి నాగేంద్రరావు జయంతి సంస్థ కె.వి.రెడ్డి దర్శకత్వంలో నిర్మించిన 'పెళ్లినాటి ప్రమాణాలు' చిత్రానికి, 1960 లో సారణీ వారి 'మహాకవి కాళిదాసు' సినిమాకి కథ, మాటలు, పాటలు సమకూర్చారు. 1959లో విజయావారి 'అప్పుచేసి పప్పుకూడు' సాంఘిక కామెడీ చిత్రానికి పాటలు మాత్రం రాశారు. 'మహాకవి కాళిదాసు' చిత్రం జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా రజత పతాకాన్ని పొందింది. తమిళంలోని 'జగదల్ ప్రతాపన్' చిత్రాన్ని స్ఫూర్తిగా తీసుకొని విజయా సంస్థ 1961లో 'జగదేకవీరుని కథ' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్రంలో పౌరాణిక అంశాలను మేళవిస్తూ పింగళి ఈ చిత్రానికి నవరస భరితంగా రచన చేశారు..1962లోనే బి.ఎస్. రంగా నిర్మించిన 'మహామంత్రి తిమ్మరుసు' చిత్రానికి కథ, మాటలు పాటలు పింగళి సమకూర్చారు. ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో రాష్ట్రపతి రజత పతకం దక్కింది. గుమ్మడి చలనచిత్ర జీవితంలో ఈ చిత్రం ఒక కలికి తురాయి.

1963లో కె.వి.రెడ్డి జయంతి పిక్చర్స్ బ్యానర్ మీద 'శ్రీకృష్ణార్జున యుద్ధం' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలు పింగళి సమకూర్చారు. అర్జునుడు వేసే వేషానికి సరదాగా 'అజిభీదఫపా స్వాములు' అని అర్జునుని వివిధ నామాలను గుర్తుచేస్తూ పేరు పెట్టారు పింగళి. 'సి.ఐ.డి' (1965), రాజకోట రహస్యం' (1971) చిత్రానికి, 'శ్రీకృష్ణసత్య' (1971) చిత్రానికి పింగళి మాటలు, పాటలు సమకూర్చారు. ఎన్ టి ఆర్ 1977లో నిర్మించిన 'చాణక్య చంద్రగుప్త' సినిమాకు చివరి సారిగా పింగళి కథ, మాటలు సమకూర్చాడు. పింగళి నాగేంద్రరావు 1971 మే 6న కన్నుమూశారు.

## దీర్ఘ కాలిక పార్లమెంటేరియన్ అజిత్ సింగ్



మాజీ ప్రధాన మంత్రి చరణ్ సింగ్ రాజకీయ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సీనియర్ రాజకీయ నాయకుడు చౌదరి అజిత్ సింగ్. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ భాగంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ అయిన రాష్ట్రీయ లోక్‌దళ్ వ్యవస్థాపకులు. పలువార్లు కేంద్రమంత్రి. అజింత్ ఉన్నత చదువులు చదువుకున్నారు. ఐఐటీ ఖరగ్‌పూర్, చికాగోలోని ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో విద్యను అభ్యసించారు. , జాట్ ఆధిపత్య పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లో ఆర్‌ఎల్‌డి సంబంధిత శక్తివంతమైన నేతగా ఎదిగారు. రాజకీయాల్లోకి వచ్చే ముందు అజిత్ సింగ్ అమెరికాలో కంప్యూటర్ పరిశ్రమలో 15 సంవత్సరాలు పనిచేశారు. ఆ తర్వాత తండ్రి అడుగు జాడల్లో రాజకీయాల్లోకి వచ్చారు. అజిత్ సింగ్ 1986 లో తన తండ్రి, మాజీ ప్రధాని చరణ్ సింగ్ అనారోగ్యానికి గురైన తరువాత తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఏడు సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1987 మరియు 88 లో ఆయన లోక్‌దళ్(ఏ) మరియు జనతా పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. అజిత్ సింగ్ భాగ్‌పట్ నియోజకవర్గం నుంచి ఆరు సార్లు పార్లమెంటు సభ్యుడిగా గెలుపొందారు. 1989 లో ఆయన తొలిసారిగా కేంద్ర కేబినెట్ మంత్రివర్గంలో చేరారు. దీంతోపాటు 1995, 2001 మరియు 2011 లోనూ ఆయన కేంద్ర మంత్రిగా సేవలందించారు. కాంగ్రెస్, బీజేపీలో పొత్తుపెట్టుకొని ఏదో విధంగా కేంద్రంలో పలు మార్లు కేంద్రమంత్రిగా అజిత్ సింగ్ పనిచేశారు. మొదట వీపీ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా సేవలందించారు. ఆ తర్వాత పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆహార శాఖ మంత్రిగా పనిచేశారు. 1996లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి.. ఆర్ఎల్డీ పార్టీని స్థాపించారు. అనంతరం ఎన్డీయేలో చేరారు. 2001లో వాజ్‌పేయీ ప్రభుత్వంలో వ్యవసాయ మంత్రిగా పనిచేశారు. 2003 మేలో ఎన్డీయే నుంచి బయటకు వచ్చి.. మళ్లీ కాంగ్రెస్‌తో జతకట్టారు. రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ అధినేత చౌధరి అజిత్ సింగ్ కరోనాతో మరణించారు. 82 ఏళ్ల అజిత్ సింగ్ ఏప్రిల్ 22న కరోనా బారినపడ్డారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండడంతో వైద్యుల సలహా మేరకు గురుగ్రామ్‌లోని మేదాంత ఆస్పత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతన్న క్రమంలో ఊపరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ పెరిగి పోయింది. పరిస్థితి విషమించడంతో అజిత్ సింగ్ 6 మే, 2021, గురువారం ఉదయం 8.20 గంటలకు కన్నుమూశారు. ఆయన కుమారుడు జయంత్ చౌదరి... తాత చరణ్ సింగ్, తండ్రి అజిత్ సింగ్ ల రాజకీయ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని , ఉత్తర ప్రదేశ్ లోని మధుర నుండి 15 వ లోక్ సభకు ఎన్నికైనారు. 2014లో ప్రముఖ నటి హేమామాలిని చేతిలో పరాజయం పాలయ్యారు. రాష్ట్రీయ లోక్‌దళ్ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. రైతు సమస్యలపై పోరాటాలు చేస్తూనే ఉన్నారు.

## అస్తమాను తగు జాగ్రత్తలతో జయించవచ్చు!

దీర్ఘకాలిక అసాంక్రమిక లేదా అంటువ్యాధి కాని (నాన్ కమ్యూనికబుల్ డిసీజ్) వ్యాధుల్లో అస్తమా లేదా ఉబ్బసం అతి ప్రధానమైనది. ప్రపంచ్యాప్తంగా సాలీనా 260 మిలియన్ల ప్రజలు ఈ వ్యాధితో బాధపడడం, అందులో 4.5 లక్షల వరకు మరణాలు కూడా సంభవిస్తున్నాయని అంచనా. పిల్లలు, యువతలో కూడా 15 శాతం వరకు నమోదు అవుతున్న అస్తమా వ్యాధి తగు జాగ్రత్తలతో ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అస్తమా దాడి లేదా అస్తమా అటాక్ జరగడం వల్ల రోగుల్లో నిరాశ, కుటుంబ సభ్యుల్లో ఆందోళనలు పెరగడం, ఆసుపత్రి పాలు కావడం, చివరకు ప్రాణాలు కూడా పోవడం జరగవచ్చు. అల్ప–మధ్య ఆదాయ దేశాల్లో వైద్య సదుపాయాలు కొరవడడం, కార్టికోస్టిరాయిడ్ ఇన్‌హేలర్ ఔషధాల ధరలు అధికంగా ఉండడంతో అస్తమా కారణ మరణాలు 96 శాతం వరకు నమోదు కావడం విచారకరం. భారత్‌లో అత్యధిక ఉబ్బస రోగులు ఉన్నట్లు, మరణాలు కూడా 3.4 కోట్ల వరకు నమోదు అవుతున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. 1998లో "గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ అస్తమా" చొరవతో మే మాసపు తొలి మంగళ వారం (అనగా 06 మే 2025) రోజున ప్రారంభమైన "ప్రపంచ అస్తమా దినం" ద్వారా ఉబ్బస వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రచారం చేయడం, అస్తమా రోగులకు ఆత్మవిశ్వాసం పెంచడం, కుటుంబాలకు ధైర్యాన్ని అందించడం, ఆధునిక పరిశోధనలతో ఉత్తమ చికిత్స విధానాలను రూపొందించడం లాంటి అంశాల ఎజెండాగా ప్రపంచ ఉబ్బస దినం వేదికలను వాడుకుంటున్నారు. 2025 ప్రపంచ అస్తమా దినం ఇతివృత్తంగా "మేక్ ఇన్‌హేలర్ ట్రీట్‌మెంట్స్ అక్సెసెబుల్ ఫర్ ఆల్" అనబడే అంశాన్ని తీసుకొని విస్తృత అవగాహన కలిపించడం కొనసాగుతున్నది. సరైన ఔషధాలను వాడుతూ ఉబ్బసాన్ని, ఉబ్బస దాడిని అదుపు చేసుకోవచ్చనే ధైర్యాన్ని కల్పించడం ప్రధాన ఉద్దేశంగా తోస్తున్నది. అస్తమాను తగు జాగ్రత్తలతో నిరోధించవచ్చు. కలుషిత గాలి, శీతల గాలులు, పూల సుగంధ పరిమళాలు, దుమ్ము ధూళి, సిగరెట్టు పొగలు, బాణాసంచా కాల్చడం, అగరు వత్తులు పొగలు, ఫేస్ పౌడర్ పీల్చడం, ఎలర్జీకి కారణమయ్యే వాటికి దూరంగా ఉండడం వల్ల ఉబ్బసం వ్యాధి నివారించబడుతుంది లేదా వ్యాధిగ్రస్థుల్లో ఉపశమనం కల్పించబడుతుంది. వీటితో పాటు రోగులకు దూరంగా ఉండడం, శీతల వాతావరణాలకు దూరంగా ఉండడం, ఇల్లు/ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, అందుబాటులో ఉన్న అన్ని వ్యాధుల కట్టడికి టీకాలను తీసుకోవడం, వైద్యుల సూచనలతో తగు ఔషధాలను విధిగా వాడడం తప్పనిసరిగా చేయడానికి ప్రయత్నించాలి. ప్రపంచవ్యాప్తంగా అస్తమాను తగు జాగ్రత్తలతో నిరోధించడంతో పాటు రోగులకు సరైన సూచనలు చేయడం, అన్ని ప్రాంతాల్లో ఉబ్బస వ్యాధి ఔషధాలను తక్కువ ధరలకే అందుబాటులో ఉంచడం, అస్తమా విద్యను విస్తరించడం, ఉబ్బస రోగులను/పౌర సమాజాన్ని శక్తివంతం చేయడం నేటి కనీస అవసరంగా పేర్కొనబడుతున్నది. అస్తమా మరణాలను తగ్గించడం, అస్తమా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రచారం చేయడం తక్షణ కర్తవ్యంగా ప్రభుత్వాలు, పౌర సమాజం భావించాలి. పేదరికం, అవగాహనలేమి, అపరిశుభ్ర వాతావరణం, పోషకాహారం కొరవడడం, ఔషధాలు తీసుకోకపోవడం, వైద్య సదుపాయాల కొరత లాంటివి అస్తమాను ప్రాణాంతక వ్యాధిగా మార్చుతున్నాయి.

మన ఊరు వాడల్లో అస్తమా రోగులు ఉన్నట్లయితే తగు జాగ్రత్త సూచించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యాన్ని వివరించడం మనందరి కనీస బాధ్యత.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి మే 05(వుదయం ప్రతినిధి) సమస్య పరిష్కారం కోరుతూ ప్రజావాణికి వచ్చిన ప్రజల దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజావాణిలో 52 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అట్టి సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని అధికారులు జాప్యం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి మే 05(వుదయం ప్రతినిధి)సరస్వతి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు కాళేశ్వరం లో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగు తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం కాళేశ్వరంలో విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, శాశ్వత మరియు తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం, టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్ల ఏర్పాటు పనులను అధికారులతో కలిసి ఆయన పనులను పరిశీలించారు. ఈ నెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరగనున్న సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పనకు చేపట్టిన పనులు ఈ నెల 10 వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి సరస్వతి తల్లి విగ్రహం ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. విఐపి ఘాట్ వద్ద తోరణ నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. సరస్వతీ ఘాట్, గోదావరి ఘాట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్లు ఏర్పాటు పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు. మంచినీరు, భక్తులు బట్టలు మార్చు గదులు, గోదావరి హారతి పనులు టైం లో పూర్తి చేయాలని ఆదేశించారు. తాత్కాలిక రహదారి నిర్మాణం జరుగుతుందని, నీళ్లు, బుల్డోజర్ ద్వారా చదును చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, దేవాదాయ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, డిపిఓ వీరభద్రయ్య, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆర్టీసీ డిఎం ఇందు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, దేవాలయ ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

## మండల విద్యాశాఖ అధికారి కే, లక్ష్మి,





దమ్మపేట, మే05(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో సమ్మర్ క్యాంపు లు ప్రారంభం అయ్యాయి అని మండల విద్యాశాఖ అధికారి కే లక్ష్మి తెలియజేశారు మే 5 సోమవారం నుండి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పట్వారి గూడెం ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దమ్మపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్కారం పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులను హెచ్ఎం ల ఆధ్వర్యంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ మరియు ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు సమక్షంలో మే నెల 5వ తేదీ నుండి 21వ తేదీ వరకు వేసవి శిక్షణ కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుంది, అని తెలియజేశారు దీనికి గాను 100,మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం ఇవ్వడం జరిగింది. ఈ క్యాంపు కి నలుగురు టీచర్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అల్పాహారం అందిచడం జరుగుతుంది. వేసవికాలంలో విద్యార్థులకు పలు అంశాల పైన శిక్షణ ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించి ఏ ఏ స్కూల్లో చదువుకుంటున్న విద్యార్థులు అయినా ఆరో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు వివిధ రంగాలలో శిక్షణ ఇచ్చి వారి నైపుణ్య అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని మండల విద్యాశాఖ అధికారి కీసరి లక్ష్మి తెలియజేశారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో వివిధ విభాగాలలో శిక్షణ ఇచ్చి వారిని ఆటపాటలతో కంప్యూటర్ విద్యతోపాటు వ్యాయామ విద్య ఆర్ట్ అండ్ క్రాఫ్ట్,యోగ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, గ్రామస్థులు. విద్యార్థులు పాఠశాల హెచ్ఎంలు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు జడ్జి ప్రియదర్శని మరణం చాలా బాధాకరం

## దమ్మపేట బార్ అసోసియేషన్



దమ్మపేట, మే05(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం దమ్మపేట మండలం దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌరవ జస్టిస్ ఎం, ప్రియదర్శిని ఆకస్మిక మరణం చాలా బాధాకరమని అని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ మరియు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సోమవారం రోజు 10:30 గంటలకు గౌరవ జూనియర్ సివిల్ జడ్జ్ బి భవాని మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్ బాబు, గొంది మురళీమోహన్, ముప్పిడి శ్యామ్ సుధాకర్, లక్కినేని నరేంద్రబాబు, తమ బాలరాజ్, నల్లపూ ఉదయ్, గొంది సంధ్యారాణి,తిరుణాతి సంజయ్, జెవి నరేంద్ర, మరియు కోర్టు సిబ్బంది మౌనం పాటించి సోమవారం కోర్టు విధులు బహిష్కరించడం జరిగింది

# ఊర్కొండపేట లో

## ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ఊర్కొండ మే05(వుదయం ప్రతినిధి): ఊర్కొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట జడ్పీహెచ్ఎస్ మైదానంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఊరుకొండ పేట మాజీ ఎంపిటిసి సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జర్పులవత్ రమేష్ నాయక్ గారు , నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉరుకొండ మాజీ సర్పంచ్ వ్యాకల శ్రీనివానులు గారు,ఊరుకొండ పేట మాజీ సర్పంచ్ మట్ట కృష్ణ గౌడ్ గారు, విచ్చేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. అంతకుముందు పహల్గామ్ ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల ఆత్మ శాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. అనంతరం ముఖ్య అతిథుల చేతులమీదుగా రాచలపల్లి, ముచర్ల పల్లి జట్లకు టాస్ వేసి మ్యాచ్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు ఆంజనేయులు, అశోక్ రెడ్డి, శ్రీశైలం, సిద్దు, ఇంతియాజ్, ఇరుజట్ల జట్ల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

## బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



నర్సంపేట మే05(వుదయం ప్రతినిధి): దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వారందరికీ లేబర్ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందజేయాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఐస్ క్రీమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షుడు కొమురయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గోనె యువరాజు మాట్లాడుతూ దేశంలో నాలుగున్నర కోట్ల మంది కార్మికులు రోజువారీగా పనులు చేసుకుంటూ కార్మిక చట్టాల అమలుకు దూరంగా ఉంటున్నారని వారందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే పార్లమెంటులో సమగ్ర బిల్లు పెట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా చట్ట సవరణలు చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్తంగా అసంఘటిత కార్మికులు సమ్మె చేయబోతున్నారని ఆ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చెరుపల్లి కొమరయ్య, కార్యదర్శిగా ఎండి అజీమ్, ఉపాధ్యక్షులుగా సలేంద్ర చేరాలు, కోశాధికారిగా గుండు స్వామి, కమిటీ సభ్యులుగా అన్నే బోయిన రాజు జి సారయ్య రాజు మహేందర్ నరసయ్య శ్రీను బద్రు పాషా తదితరులు పాల్గొన్నారు.

# రెజ్లింగ్ క్రీడాకారులను సన్మానించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ మే 05(వుదయం ప్రతినిధి) రెజ్లింగ్ క్రీడాకారులను నారాయణపేట జిల్లా కలెక్టర్ సోమవారం ఘనంగా సన్మానించారు. మే 1వ తేదీ నాడు హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల ఛాంపియన్ షిప్ లో బాలమణి 49 కేజీ ల కేటగిరీలో, శివరంజని 73 కేజీల కేటగిరిలో గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయస్థాయికి ఎంపిక అయ్యారు. క్రీడాకారుల ఎంపిక పట్ల జిల్లా కలెక్టర్ వారిని సన్మానించారు. అంతేకాక ఈనెల 25వ తేదీ నుండి చండీగఢ్ లో జరిగే జాతీయస్థాయి ఛాంపియన్షిప్ లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని కలెక్టర్ క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్, అసోసియేషన్ సెక్రెటరీ రవికుమార్, పీడీలు బాలరాజ్, వెంకటేష్, సాయినాథ్ ,బాలరాజ్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సిపిఐ సర్పంచ్-ఎంపీటీసీ-కౌన్సిలర్ స్థానాల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.

## మడుపల్లి సిపిఐ గ్రామ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

## మడుపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శిగా జల్లా బ్రహ్మం ఎన్నిక





మధిర మే 5 (వుదయం ప్రతినిధి): భారతదేశంలో మహోజ్వల పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం సీపీఐ శ్రేణులు కృషి చేయాలని ఆ పార్టీ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లి గ్రామంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు అధ్యక్షతన సీపీఐ గ్రామ శాఖ మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ హాజరై మాట్లాడుతూ,నిరంతరం కార్మిక,కర్షక ,పేద,బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సుకోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి, దోపిడీ లేని వర్గ రహిత సమాజ నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లుగా పనిచేస్తుందని అన్నారు. దేశ రాజకీయ వ్యవస్థలో ప్రజల కోసం పనిచేసే పార్టీగా సీపీఐ కీర్తించబడుతుందని,దేశం కోసం,దేశంలోని అన్ని వర్గాల ప్రజల కోసం నిరంతరం ఆలోచిస్తు, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ,మానవ హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ సీపీఐ అని కొనియాడారు. దేశంలో పాలకులు ఎందరు మారినా ఒక్క ప్రజల పక్షాన నిలిచే పార్టీగా సీపీఐ కి పేరుందని, అలాంటి పార్టీని బలోపేతం చేసుకోవడం కోసం శ్రేణులంతా పట్టుదలతో కృషి చేయాలన్నారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో సర్పంచులు,ఎంపీటీసీ స్థానాలతో పాటు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఎంపీపీ,స్థానాలు గెలుపొందడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని,అందుకు నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించి గత వైభవాన్ని పార్టీకి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు మడుపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా జల్లా బ్రహ్మం ఎన్నిక కాగా,సిపిఐ మడపల్లి గ్రామ శాఖ సహాయ కార్యదర్శిగా అన్నవరపు సత్యనారాయణ,రంగు నాగకృష్ణ ఎన్నికయ్యారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెదవాడ రవిబాబు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి,సింగ్ నరసింహారావు,సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,ఎం ఏ. రహీం,పంగా శేషగిరిరావు, తలారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ సంతకాలతో ఆస్తికాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## -ప్రజావాణిలో కలెక్టర్ కు బాధితురాలి ఫిర్యాదు



నాగర్ కర్నూల్ మే 05(వుదయం ప్రతినిధి)ఫోర్జరీ సంతకాలు చేసి నకిలీ వీలునామా పత్రాలు సృష్టించి తనకు రావాల్సిన ఆస్తిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నాడంటూ హైదరాబాద్ నివాసి అంకాల అనిత రాణి సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. తిమ్మాజీపేట మండలం మారేపల్లి గ్రామానికి చెందిన తన సొంత అన్న అయినటువంటి సుధీర్ రెడ్డి దొంగ వీలునామాలు ఫోర్జరీ సంతకాల పత్రాలు సృష్టించి తనకు రావలసిన ఆస్తిలో భాగాన్ని అక్రమంగా స్వాధీనపరచుకున్నట్లు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులో కలెక్టర్ బడావత్ సంతోష్ కు అనితారాణి ఫిర్యాదు చేయడం జరిగింది. తనకు జరిగిన ఈ అన్యాయంపై విచారణ జరిపి చట్టపరమైన న్యాయం చేయాలని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. అలాగే ఈ ఫోర్జరీకి సహకరించిన అధికారులపై పలువురి వ్యక్తులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది. ఇదే విషయంపై నాగర్ కర్నూల్ ఆర్డీవో కూడా ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాదురాలు అనితారాణి తెలిపింది.

# దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ బంగ్లాదేశ్ దేశీయులను బహిష్కరించాలి: బిజెపి



మధిర మే 5 (వుదయం ప్రతినిధి) దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ బంగ్లాదేశ్ జాతీయులను దేశం నుంచి బహిష్కరించాలని మధిర మండల,పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మధిర తహసిల్దార్ రాంబాబు, ట్రైనీ ఐపీఎస్ ఎస్హెచ్ఓ రిత్విక్ సాయి, మధిర సిఐ మధు మెమోరాండం అందజేశారు. పాకిస్తాన్ మద్దతుతొ ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు దేశంలో అల్లర్లు సృష్టిస్తూ అమాయక ప్రజలను బలికొంటున్న కారణంగా దేశంలో మిగిలి ఉన్న పాకిస్థానీ బంగ్లాదేశ్ జాతీయలను భారతదేశం నుంచి పూర్తిగా పంపించాలని రాష్ట్ర పార్టీ సూచనతో జిల్లా పార్టీ ఆదేశాల మేరకు జరిగింది. భారతదేశాన్ని అస్థిరపరిచే శక్తుల పట్ల ప్రజలంతా అప్రమత్తతో ఉండాలని అనుమానిత వ్యక్తుల పట్ల నిఘా ఏర్పాటు చేసి చట్టాన్ని కాపాడవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మధిర టౌన్ అధ్యక్షుడు, శివరాజ్ సుమంత్, మండల అధ్యక్షులు గుండా శేఖర్, గడ్డం శ్రీహరి చౌదరి బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరుసాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామ్ శెట్టి నాగేశ్వరరావు,జిల్లాకార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, కాజా మియా, నాగేంద్రబాబు రామకృష్ణ, కరుణ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు

బోథ్, మే05(వుదయం ప్రతినిధి): గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించారు.

సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పివో సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎపిఓ (పీవీటిజీ) మనోహర్, ఏఓ దామోదర స్వామి, తదితరులున్నారు.

# అర్జీలను స్వీకరించిన ఆదిలాబాద్ కలెక్టర్

ఆదిలాబాద్, మే05(వుదయం ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు.

సోమవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీలను పరిశీలించిన ఆయన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ఉన్నారు.

# ఖమ్మంపాడు లో రైతు ముంగిట శాస్త్రవేత్తలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధిర వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త:రుక్మిణి దేవి





మధిర మే 5 (వుదయం ప్రతినిధి)సోమవారం మధిర మండలం గల ఖమ్మంపాడు రైతు వేదికలో వ్యవసాయ శాఖ వ్యవసాయ పరిశోధన స్థానం, మధిర వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త అయినా రుక్మిణి దేవి మాట్లాడుతూ రైతులు యూరియా వాడకం తగ్గించుకోవడం వలన సాగు ఖర్చు తగ్గించుకోవచ్చు, రసాయనాలు తగ్గించుకోవడం వలన నేలతల్లి ఆరోగ్యం కాపాడుకోవచ్చు, పంట మార్పిడి చేయండి తద్వారా పంటలకి వచ్చే చీడపీడల తగ్గించుకోవచ్చు, రైతులు పంట మొదలు పెట్టిన దగ్గర నుంచి పంట కోసే వరకు ఉన్న రసీదులను భద్రపరుచుకోవాలి, అంతర్ పంటలకు వాడడం వలన కలిగే ఉపయోగాలు( పత్తిలో కంది, మిర్చిలో బంతి), వరి పంట అయిన తర్వాత వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదునుకోవడం వలన ఉపయోగాలు, మన వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి వరి, పెసర మరియు మినుము వంగడాలు గురించి వివరించారు. ఏ ఓ సాయి దీక్షిత్ మాట్లాడుతూ పచ్చిరొట్టలు వేసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు,వేసవిలో దుక్కి దున్నుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. అంతేకాకుండా వచ్చే వానాకాలంలో విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించడం, పత్తి విత్తనాలు మొదటి వర్షానికి కాకుండా నేల పూర్తిగా తడిచి మొలకెత్తి తేమ ఉన్నప్పుడు మాత్రమే పత్తి విత్తనాలు విత్తుకోండి మరియు కల్తీ విత్తనాలు రాకుండా ఉండడానికి లూజ్ గా అమ్మే విత్తనాలు కాకుండా ప్యాకెట్ సీడ్ మాత్రమే వాడండి అని చెప్పారు. అంతేకాకుండా నుంచి మండల పరిధిలోని అన్ని రైతు వేదికలో ఫార్మ్ రిజిస్ట్రీ (రైతు నమోదు కార్యక్రమం) మొదలుపెట్టడం జరిగింది కావున రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఈఓ సుష్మ, ఖమ్మంపాడు రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం సూచించారు.





మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా మే05(వుదయం ప్రతినిధి): భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం ధర్మారం గ్రామంలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. రైతులు అందించిన దరఖాస్తులను, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ధరణిలో పెండింగ్ ఉన్నవా, లేవా అని ముందుగా అడిగి తెలుసుకుని, ధరణిలో పెండింగ్ లో ఉంటే ధరణి లో ఉన్న నంబరు ఆ దరఖాస్తు పై వేసి ఆన్ లైన్ లోనే వాటిని పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను సమస్యల వారిగా విడివిడిగా బంచులుగా చేసుకొవాలన్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను కీసర మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం నర్సంపల్లిలో నిర్వహిస్తున్నరెవెన్యూ సదస్సును కూడా పరిశీలించి కలెక్టరు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సదస్సులలో లా ఆఫీసర్ చంద్రావతి, కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, ఎంఆర్ఓ అశోక్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా తాడూరు గ్రామ దేవత బొడ్రాయి దేవత అభిషేకం,ప్రత్యేక పూజలు...



నాగర్ కర్నూల్ మే 05 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని తాడూరు మండల కేంద్రంలో ఈ నెల 7న నిర్వహిస్తున్న శ్రీ రుద్ర సహిత శత చండి మహా యాగ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు తాడూరు గ్రామ బొడ్రాయి దేవతకు ప్రత్యేకంగా పంచామృత అభిషేకాలు నిర్వహించి పూజలు ప్రారంభించినట్లు నిర్వాహకులు వుచ్చా రమ్యకృష్ణ,అనురూవ్ శర్మ దంపతులు,సుధాంశ శర్మలు తెలిపారు.పాఠశాల ఆవరణలోని యాగశాలలో ప్రవేశ పూజలు,గణపతి పూజ పుణ్యా వాచనం,కంకణ ధారణ రుత్విక్ వరణం, లక్ష్మీ గణపతి అభిషేకం వేదమంత్ర చరణల మధ్య వేద బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఆఖండ దీపారాధన కార్యక్రమం నిర్వహించారు.శత చండి రుద్ర పారాయణం వేద రుత్వికులు నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు వేద ఆశీర్వచనం తో పాటు తీర్థ ప్రసాదం,అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.రేపు మంగళవారం నాడు ఉదయం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభిషేకము,ఆశ్లేష బలి, వివాహం,సంతానము కొరకు ప్రత్యేకంగా ఆశేష బలి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సందు మల్లయ్య,గోవర్ధన్ రెడ్డి ,కోళ్ల రమేష్ ,అనుపటి శ్రీనివాసులు,వేదార్చకులు చింతపల్లి మురళీధర్ శర్మ,వేద అర్చక బృందం,గ్రామ ప్రజలు,భక్తులు మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**జగ్ మోహన్ సింగ్**





నారాయణపేట టౌన్ మే 05(వుదయం ప్రతినిధి) 15 ఏళ్ల వయస్సులోనే దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని వీర మరణం పొందిన షహీద్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మక్తల్ చౌరస్తాలో సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ విగ్రహాన్ని భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ మాట్లాడారు. పిన్న వయస్సులోనే దేశ స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ పాల్గొని వీరోచిత పోరాటం చేశారని, ఆయన పోరాటాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. అంతకుముందు జగ్ మోహన్ ను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐఎంఎల్ నాయకులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ నాయకులు,బిస్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, గోపాల్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, నందుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ రామారావు జీవితం – ప్రజాకళా కారులకు స్ఫూర్తిదాయకం!



మహబూబాబాద్ జిల్లా మే 05(వుదయం ప్రతినిధి ):అరుణోదయ రామారావు అమరత్వ స్ఫూర్తితో ప్రజా కళాకారులు ముందుకు సాగాలని అరుణోదయ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాకశ్రీశైలం కళాకారులకు పిలుపునిచ్చారు. రామారావు 6వ స్మారక సభను గూడూరు మండలం జగన్నాయకుల గూడెంలో నిర్వహించారు.సభ ప్రారంభానికి ముందు రామారావు గారికి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ సభలో అరుణోదయ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ దంపాక శ్రీశైలం ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అనినిర్బంధాన్ని ఎదుర్కొని, ప్రలోభాలకు లొంగకుండా,బెదిరింపులకు భయపడకుండా ప్రజా సాంస్కృతిక రంగంలో పట్టుసాధించి, తను చివరి శ్వాస ఉన్నంతవరకు కృషి చేశారని వారు తెలిపారు.1972 డిసెంబర్ నెలలో ఘంటసాల కర్నూల్ పట్టణానికి ఒక స్కూల్ ఫంక్షన్ వచ్చి రామారావు గాత్రాన్ని విన్న తర్వాత మద్రాస్ తీసుకెళ్లారని, అక్కడ సంగీతాన్ని నేర్చుకున్నాడనీ,తిరిగి కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజల పక్షాన నీ గొంతు వినిపించాలని కోరగానే కర్నూలుకు వెళ్లాడని వారు తెలిపారు. 1973 మార్చ్ 23న ఓ పల్లెటూరి కూలీరైతా పాటతో రామారావు ప్రస్థానం ప్రారంభమై కానూరీవెంకటేశ్వర తో పరిచయం ఏర్పడిందనివారు తెలిపారు. అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగాబాధ్యతలను స్వీకరించి, ప్రజా కళాకారులను తీర్చిదిద్దడంలో కృషి చేశారని వారన్నారు.శ్రమ దోపిడీ లేని వ్యవస్థ కోసం ప్రశ్నించే గొంతులను తన పాటతో తీర్చిదిద్దారని వారన్నారు. ప్రజలలో ఉన్న కళారూపాలను, బుర్రకథ, ఒగ్గు కథ, జనగానం, జానపద పాటలు నృత్యాలను నేర్చుకుని నేర్పించి అనేక ప్రదర్శనలు ఇచ్చారని వారు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అరుణోదయ ఆట-పాట సభలను స్వచ్ఛందంగా నిర్వహించి, ప్రత్యేకతను నిలబెట్టుకుందని వారన్నారు. కేంద్రంలో ఉన్ననరేంద్ర మోడీ గారి సర్కార్శ్రామిక జన భావజాలాన్ని, సహించడం లేదని, ప్రజా కళాకారులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని, చంపేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక దేశంలో నియంతృత్వ పోకడలతో నరేంద్ర మోడీ ప్రభుత్వం వివాహరిస్తుందనివారన్నారు. పుట్టుక మరణం సహజమని, సాంస్కృతిక రంగంలో ప్రజల కోసం పనిచేయడం హిమాలయాల కన్నా ఉన్నతమని వారు తెలిపారు. కామ్రేడ్ అరుణోదయ రామారావు తన ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచి ఎంతోమందిని విప్లవ కళా రంగంలో అగ్రభాగాన నిలబెట్టిన చరిత్ర కామ్రేడ్ రామారావు కుందని వారు అన్నారు.కావున తన పోరాట స్ఫూర్తితోప్రజా కళాకారులు ప్రజల పక్షాన నిలబడి కృషి చేయడమే రామారావుకు మనము ఇచ్చే నిజమైన నివాళి అని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, గజ్జి లింగన్న, కొట్టెం అచ్చన్న, పుల్లన్న, తుడుం వీరభద్రం, పెనక భరత్, తిరుపతక్క,ఊకే పద్మ,ఒర్రె వెంకన్న, రామగిరి బిక్షం, గట్టి సురేందర్, యాదగిరి యుగంధర్, గజ్జి సోమన్న, బుర్కా బుచ్చి రాములు, యాకన్న, గుజ్జు దేవేందర్, ఎస్కె బాబు, నాగేశ్వరరావు, మాదంశెట్టి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై నేతల సమీక్ష పార్టీ బలోపేతానికి కార్యాచరణ..

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ కడియం కావ్య..**





రాయపర్తి మే 5 (వుదయం ప్రతినిధి)పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహిస్తున్న ఈ సందర్భంగా వరంగల్, జనగాం, మహబూబాబాద్ జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై సమీక్ష జరిపి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయాన్ని సాధించేందుకు మార్గదర్శకత్వం ఇవ్వడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించబడింది.ముఖ్య అతిథులు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జనగాం జిల్లా అధ్యక్షులు కొమ్మూరీ ప్రతాప్ రెడ్డి,మహబూబాబాద్ అధ్యక్షుడు, భరత్ చందర్ రెడ్డి,జిల్లాల అబ్జర్వర్లు: వరంగల్ జిల్లా: అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, జనగాం జిల్లా: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బైకినీ లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా: పొట్ల నాగేశ్వరరావు, శ్రీమతి కె. రవళి రెడ్డి హాజరయ్యారు.సభను ఉద్దేశించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి. అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయి. నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుంది. క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు మేమందరం కలిసికట్టుగా పని చేయాలి అని ఆకాంక్షించారు.పార్టీ పునర్ నిర్మాణం అంటే కేవలం పదవుల పంచకట్టే కాదు, ప్రతి గ్రామంలో నిఖార్సైన కార్యకర్తలు తయారవ్వాలి. నేడు సమయానికి తగ్గట్టు యువతను, మహిళలను ముందుకు తేవడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు.ఇతర ముఖ్యనేతలు కూడా కార్యకర్తల పాత్ర, ఓటర్లతో నేరుగా సంబంధం, సోషల్ మీడియా ఉపయోగం తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ, డీసీసీ బేరర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మహిళా విభాగం నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ. కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో సమ్మర్ క్యాంపు







రాయపర్తి మే 5 (వుదయం ప్రతినిధి ) :రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆదేశాల ను జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ ఆదేశానుసారంగా వరంగల్ జిల్లా రాయపర్తి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల యందు వేసవి ఉచిత శిక్షణ కార్యక్రమం తేదీ:5/5/2025 నుండి 19/5/2025 వరకు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి సోమవారం తెలిపారు. విద్యార్థులకు గేమ్స్ అండ్ స్పోర్ట్స్,స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్ మరియు క్రాఫ్ట్, కరాటే మరియు కంప్యూటర్ అంశాలు తెలుసుకోవడం కొరకు విద్యార్థులు ఎలాంటి నిర్బంధం లేకుండా ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా గడపడం కోసం ప్రభుత్వం తీసుకున్నటువంటి వినూత్నమైన ఈ కార్యక్రమం ప్రారంభించబడినది. గ్రామంలో గల గత సంవత్సరం విద్యను అభ్యసించినటువంటి పూర్వ విద్యార్థులైన ఈ సంవత్సరం ఆరవ తరగతిలో జాయిన్ కావలసినటువంటి విద్యార్థులతో పాటు 6 నుండి 9వ తరగతికి చదువుతున్న ప్రస్తుత విద్యార్థులు బడి ఈడు పిల్లలు ఎవరైనా ఈ యొక్క శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవచ్చని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీసీఇబీ సెక్రెటరీ వరంగల్ గారే కృష్ణమూర్తి కోరారు. విద్యార్థులకు పాఠశాల యందు స్పోకెన్ ఇంగ్లీష్ ,గేమ్స్ మరియు నైతిక విలువలకు సంబంధించిన అంశాల పైన విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభింపబడినవి కాబట్టి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు తెలియపరచి ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని పాఠశాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు పాఠశాలకు హాజరురావాలనిపేర్కొన్నారు.ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు జి సునీత , ఉపేందర్,సురేందర్,
కే శ్రీనివాస్,స్వామి,సంధ్య నరసింహులు,రాధా,సి ఆర్ పి , బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులకు అన్యాయం

**– అనర్హులకు అందలం!**

**– ఇందిరమ్మ కమిటీ మాయజాలం?**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి)డోర్నకల్: గూడులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గూడు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.ఇందుకోసం అధికారులు,కమిటీ సభ్యులు పారదర్శకత పాటిస్తూ అర్హులను గుర్తించాలని సూచించింది. డోర్నకల్ మండలం పకీర తండా పరిధి తేనె తండాలో రెక్కల కష్టం పై జీవిస్తున్న బానోతు భారతి తనకు ఉండటానికి ఇల్లు లేదని వాపోయింది.ఫైనల్ లిస్టులో తన పేరును ఇందిరమ్మ కమిటీ,అధికారులు తొలగించారని ఆరోపించారు.స్థానిక నాయకుడి కక్ష సాధింపు చర్యతో గూడుకు దూరమవుతున్నట్లు ఆరోపించారు.కనీసం తాగునీటి సరఫరా కూడా లేదని వాపోయారు.పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ను వేడుకుంటున్నారు.

## సారంగాపూర్ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన భాజపా నాయకులు

నిర్మల్, మే05(వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం సోమవారం సారంగాపూర్ మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ దేశాల నుండి భారతదేశంలోకి అక్రమంగా చొరబడిన రోహింగ్యాలను గుర్తించి వెంటనే వారిని వారి వారి దేశాలకు పంపించేయాలి అని డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాల్వ నరేష్, మండల నాయకులు సాహెబ్ రావు, గంగా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ సెంటర్ లో కుప్పలుగా పెరిన వడ్ల రాసులు

మానకొండూరు, మే05(వుదయం ప్రతినిధి):సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామంలో ఐకేపీ సెంటర్ లో కుప్పలుగా పెరిన వడ్ల రాసులు కొనుగోలులో జాప్యం సాయంత్రం కురిసిన వర్షనికి తడిసి ముద్దయిన ధాన్యం అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. హమలి కార్మికుల అలసత్వం నెలలు గడుస్తున్నా తూకం వేయడం లేదని రైతులు మొర పెట్టుకుంటున్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న (ఐకేపీ)పిఏ సీస్ సెంటర్ అధికారులు వెంటనే తూకం వేయాలని అన్నదాతలు వేడుకొంటున్నారు.

# మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి సహోద్యోగుల ఆర్థిక సాయం




హనుమకొండ, మే 05(వుదయం జిల్లా ప్రతినిధి) : ఆకస్మికంగా మరణించిన తమ తోటి కానిస్టేబుల్ కుటుంబానికి తమ వంతు బాధ్యతగా ఆర్థిక సాయాన్ని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ చేతుల మీదుగా అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏ. ఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న 2013 బ్యాచ్ కు చెందిన బండారి కిరణ్ కుమార్, గత ఏడాది నవంబర్ 16 తారీఖున ఆకస్మికంగా మరణించాడు. దీనితో మరణించిన తమ మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలనే ఆలోచన మరణించిన కానిస్టేబుల్ బ్యాచ్ కు చెందిన వరంగల్ కమిషనరేట్, ఆదిలాబాద్ జిల్లాకు,పోలీస్ కానిస్టేబుళ్ళతో పాటు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది సమకుర్చిన 2లక్షల87వేల రూపాయల్లో 2లక్షల50వేల రూపాయలను రికరింగ్ డిపాజిట్ పత్రాలతో, ఇంటి అవసరాల నిమిత్తం 37వేల రూపాయల నగదును వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మరణించి కానిస్టేబుల్ కుటుంబానికి సహోద్యోగులు తమవంతు కర్తవ్యవంగా ఆర్థిక సాయం అందించడం చాలా సంతోషకరమైన విషయమని, బాధల్లో వున్న వ్యక్తులకు సాయం అందించడం ఓ బాధ్యతగా భావించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఆర్. ఐ సింహాచలం శ్రీనివాస్ తో పాటు కానిస్టేబుళ్లు శివ, రాజు పాల్గొన్నారు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి

ఖమ్మం, మే05(వుదయం ప్రతినిధి):సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలో దళిత యువకుడిపై బజరంగ్ దళ్ సభ్యులు విచక్షణ రహితంగా దాడి చేయడం హేయమైన చర్య అని కేవీపీఎస్ మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకట్రావు అన్నారు. దళిత యువకుడిపై దాడిని నిరసిస్తూ ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. దళిత యువకుడిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

## షాట్ సర్క్యూట్ తో స్టూడియో, జిరాక్స్ షాప్ దగ్ధం

వైరా, మే05(వుదయం ప్రతినిధి): కారేపల్లి సెంటర్లో షాట్ సర్క్యూట్ తో ఫోటో స్టూడియో, జిరాక్స్ షాపు కాలిపోయింది. సూర్యతండా గ్రామానికి చెందిన ధరావత్ రాంచందర్ షాపులో అర్ధరాత్రి దాటిన తర్వాత షార్ట్ సర్క్యూట్ జరిగింది. రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు షాపు యజమానికి ఫోన్ చేసి సమాచారమిచ్చారు. వెంటనే ఫైరింజన్ కు సమాచారం ఇవ్వగా వారు వెంటనే అక్కడికి చేరుకుని మంటలను ఆర్పేశారు. కాని అప్పటికే షాపులో సామగ్రి కాలిపోయింది. సుమారు రూ. 10 లక్షల దాకా నష్టం వాటిల్లిందని షాపు యజమాని తెలిపారు.

# జయముఖి ఇంజినీరింగ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**150 తాటిచెట్ల ధ్వంసం. ఇంజినీరింగ్ కళాశాలపై ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు.**
**ఉపాధి కోల్పోయిన గీత కార్మికులు.**
**మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్.**
**చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదు.**
**మోకుదెబ్బ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్**
**చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం సభ్యులు ఆందోళన.**



నర్సంపేట మే05(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని మగ్దుంపురం గ్రామం శివారు జయముఖి ఇంజినీరింగ్ కాలేజ్ ఆవరణంలో వున్న తాటివనాన్ని అక్రమంగా కాల్చి ధ్వంసం చేసిన జయముఖి ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ముగ్దుపురం గౌడ పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షుడు సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గౌడ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ జయముఖీ కళాశాల ఆవరణలో ఉన్న వందలాది తాటివనంలోని తాటిచెట్లను ఎన్నో సంవత్సరాలుగా కల్లు గీసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. గౌడ సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి ఇష్టంవచ్చినట్లు దౌర్జన్యంగా సుమారు 150పైగా పెద్ద పెద్ద తాటిచెట్లను,బొత్తలను జెసిబిలు , కూలీల సహాయంతో నరికించి దగ్ధం చేయించారని దీంతో నిరుపేదలమైన మాకు జీవనోపాధి కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొన్నది అవేదన వ్యక్తం చేశారు. తాటిచెట్లను అక్రమంగా ధ్వంసం చేశారని కళాశాల యాజమాన్యాన్ని అడగగా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారని గౌడ సంఘం సభ్యులు ఆరోపించారు. కళాశాల యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎక్సైజ్ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఆర్థికంగా నష్టపోయి జీవనోపాధి కోల్పోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరారు.

ఉపాధి కోల్పోయిన గీత కార్మికులు.

గీత వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న గౌడ కులస్తుల సంబంధించిన తాటివనాన్ని అక్రమంగా నరికి వేయడం పట్ల వారు జీవనోపాధిని కోల్పోతున్నారని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట డివిజన్ పరిధిలోని పలు మండలాలలో కొందరు అక్రమ దారులు రియల్ ఎస్టేట్ పేరుతో, నిర్మాణాల పేరుతో తాటి వనాలను విచక్షణరహితంగా నరికివేస్తున్నారని ఆరోపించారు. ఎక్సైజ్ శాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గౌడ కులస్తులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రమేష్ గౌడ్ కోరారు. చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదు.

నర్సంపేట మండలంలోని ముగ్దుపురం గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఉన్న సుమారు 150 తాటిచెట్లను అక్రమంగా నరికి,కాల్చివేసి ధ్వంసం చేసిన ఆ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డివిజన్ పరిధిలోని గౌడ సంఘం సొసైటీల ఆధ్వర్యంలో ఉన్న తాటి వనాలలో కొందరు వ్యక్తులు అక్రమంగా తాటిచెట్లను నరికి వేస్తున్నారని తెలిపారు. జయముకి కళాశాలలో తాటివనాన్ని ధ్వంసం చేసిన యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే నర్సంపేట పట్టణంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అదిలాబాద్ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఉపాధి కోల్పోయిన గీత కార్మికులకు కళాశాల యాజమాన్యం నుండి నష్టపాడియాల వసూలు చేసి అందజేయాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు.

# అన్న ఆస్తికి తమ్ముళ్ల అడ్డంకులు



మహబూబాబాద్ జిల్లా సీరోల్/(వుదయం ప్రతినిధి)మండలం మన్నేగూడెం గ్రామంలో కొండపల్లి రమాదేవి, ఆవేదన వ్యక్తం చేసింది, రమాదేవి భర్త గోపాల్ రెడ్డి,2002 సంవత్సరంలో చనిపోయిన దగ్గర నుండి,తన మరుదులు కొండపల్లి సీతరామరెడ్డి, రామ్మోహన్ రెడ్డి,మా ఉమ్మడి ఆస్తులను రమాదేవికి ఇవ్వకుండా, ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.. గట్టిగా నిలదీస్తే నీకు దిక్కు ఉన్న చోట చెప్పుకో అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని రమాదేవి అవేదన వ్యక్తం చేసింది..ఈ సందర్భంగా మీడియా సమావేశంలో రమాదేవి మాట్లాడుతూ..నా భర్త చనిపోయిన దగ్గర నుండి, మన్నేగూడెం సొసైటీ చైర్మన్ సీతారామరెడ్డి, తన రాజకీయ బలంతో, నాకు రావాల్సిన భూమిని రికార్డులను, మార్పులు చేశారని తెలిపారు... వివాదాల్లో ఉన్న భూమిని వివిధ బ్యాంకుల ద్వారా సుమారు 40 లక్షల లోన్ తీసుకోవడమే కాకుండా.. మా భూమిలో చేసే కౌలు డబ్బులు కూడా సీతారామరెడ్డి, అక్రమంగా తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. దయచేసి వివాదాల్లో ఉన్న ఉమ్మడి భూమిని ఎవరు కూడా కొనకూడదని, కౌలు చేయకూడదని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.. భూమి రికార్డులను మార్చిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మాకు ఏమైనా ప్రాణహాని జరుగుతే కొండపల్లి సీతారామరెడ్డి, కారణమని తెలిపారు..

# ఘనంగా జన్మదిన వేడుకలు



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి)
డోర్నకల్ మండల కేంద్రంలో : డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్, రామచంద్ర నాయక్ గారి జన్మదిన మరియు , డాక్టర్, శ్రీమతి ప్రమీల గారి పెళ్లిరోజు శుభాకాంక్షలు కాంగ్రెస్ మండల నాయకులు తెలియజేశారు . డోర్నకల్ గాంధీ సెంటర్ వద్ద ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోటిలింగం, పట్టణ ఉపాధ్యక్షుడు హరికృష్ణ, మాజీ సర్పంచ్ మాదా శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కాలా సుశీల్ కుమార్ జైన్ , మల్లం అనిల్, రామకృష్ణ, తారా చందు, హరిలాల్, పచ్చిపాల గోపి, లాయర్ రవీందర్, ధరావత్ కృష్ణ, మహేష్, రామకోటేష్, ప్రవీణ్, మున్నా, కొత్త యాకయ్య, తదితరులు పాల్గొన్నారు

# అరుణోదయ రామారావు అమరత్వ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

## ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్



గద్వాల మే 5 (వుదయం ప్రతినిధి)అరుణోదయ రామారావు అమరత్వ స్ఫూర్తితో ప్రజా కళాకారులు ముందుకు సాగాలని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ కళాకారులకు పిలుపునిచ్చారు. రామారావు 06వ స్మారక సభ జోగులాంబ గద్వాల జిల్లా సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. రామారావు ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళకళ కోసం కాదు ప్రజల కోసం అని ప్రలోభాలకు లొంగకుండా,బెదిరింపులకు భయపడకుండా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సైన్యాధిపతిగా శ్వాస ఉన్నంతవరకు కృషి చేశారని ఆయన అన్నారు. 1972 డిసెంబర్ నెలలో ఘంటసాల కర్నూల్ పట్టణానికి ఒక స్కూల్ ఫంక్షన్ వచ్చి సత్యం గాత్రాన్ని విన్న తర్వాత మద్రాస్ తీసుకెళ్లారని, అక్కడ సంగీతాన్ని నేర్చుకున్నాడనీ,తిరిగి ప్రజా ఉద్యమ కారుల కోరిక మేరకు ప్రజల పక్షాన నీ గొంతు వినిపించాలని కోరగానే కర్నూలుకు వెళ్లాడని వారు తెలిపారు. 1973 మార్చ్ 23న ఓ పల్లెటూరి కూలీరైతా పాటతో రామారావు ప్రస్థానం ప్రారంభమైందని, సందర్భంగా కానూరీవెంకటేశ్వర తో పరిచయం ఏర్పడిందని వారు తెలిపారు.శ్రమ దోపిడీ లేని సమ సమాజం కోసం తన స్వరాన్ని ఆట పాటను ఆయుధంగా మలిచాడని ఆయన తెలిపారు. ప్రశ్నించే గొంతులను తన పాటతో సృష్టించారని ఆయన అన్నారు. ప్రజాకళారూపాలను, బుర్రకథ, ఒగ్గు కథ, జనగానం, జానపద పాటలు నృత్యాలను నేర్చుకుని నేర్పించి అనేక ప్రదర్శనలు ఇచ్చారని తెలిపారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం భిన్నాభిప్రాయాలను సహించడం లేదని,శ్రామిక జన భావజాలాన్ని, నిర్మూలన కోసం కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. ప్రజాకళాకారులను బెదిరిస్తూ, చంపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక దేశంలో ఆశిస్తూ విధానాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తుందని ఆయన అన్నారు.రామారావు ప్రజా కళారూపాలను ప్రజల కోసమే అంకితమని భావించారని, రామారావు అమరత్వ స్ఫూర్తితో ప్రజా కళారూపాలకు జీవం పోద్దామని ఆయన కళాకారులకు పిలుపునిచ్చారు. ప్రజా కళాకారుల గొంతులు ప్రజల పక్షణ నిలబడి వినిపించడమే రామన్నకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో హలీం పాషా, బీరెల్లి దానయ్య, గంజిపేట కోళ్ల అంజి, జమ్మిచేడు రామకృష్ణ, లక్ష్మన్న, రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో ఎం జరుగుతుంది

**అర్హులకు ఇండ్లు రావడం లేదని ఆవేదన**
**అనర్హులకు కేటాయించారని ఆరోపణలు**
**ఇందిరమ్మ కమిటీల సభ్యులకు అర్హతలెంటని ప్రశ్న**
**తమ అనుచరులకే కేటాస్తున్నారని ఆరోపణలు**



లక్షెట్టిపేట, మే 05 (వుదయం ప్రతినిధి): ఎన్నో ఏళ్లుగా ఇళ్ళు లేని నిరుపేదలు కాంగ్రెస్ పాలనలోనైనా ఇండ్లు వస్తాయని ఎదురు చూపులకు ఫలితం లేకుండా పోతుంది. పట్టణంతో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లో అనర్హులకు కట్టబెడుతున్నారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బాలరావు పేట గ్రామానికి చెందిన వేల్పుల బూమక్క సోమవారం ఎంపివో కు నాకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని వినతిపత్రం ఇచ్చిందంటే గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. ఇందిరమ్మ కమిటీ సభ్యులు తమ వాళ్ళకే కేటాయించడంతో నిజమైన అర్హులు నష్ట పోవాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మాకు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించండి సారూ..
వేల్పుల భూమక్క,
గ్రామం బాలరావుపేట,
లక్షెట్టిపేట మండలం,
మంచిర్యాల జిల్లా

నాపేరు వేల్పుల భూమక్క, గత 30 ఏళ్ల సంధి గడ్డి గుడిసెలనే ఉంటున్న. కొడుకు, బిడ్డను సాదుకున్న. ఇన్నాళ్ళకైనా నాకు ఇందిరమ్మ ఇల్లు వస్తుదేమోనని ఎదురు చుసిన. ఎన్నోసార్లు అధికారులకు కలిసిన. ఇండ్లత్తే మేమే వచ్చి చెప్తామన్నారు. కానీ వేరే వాళ్లకు, ఇండ్లు ఉన్నోళ్లకు ఇత్తున్నారని తెలిసి బాధనిపిస్తుంది. మాకు కూడ ఇల్లు కేటాయించి న్యాయం చేయాలనీ కోరుతున్నాం.

అనర్హులను గుర్తించి ఏరివేస్తాం
శ్రీనివాస్, ఎంపివో, లక్షెట్టిపేట
అనర్హులకు ఇండ్లు వచ్చినట్లు మా దృష్టికి రాలేదు. ఒకవేళ ఎక్కడైనా అనర్హులకు వచ్చినట్లు కంప్లైంట్ వస్తే చర్యలు తీసుకుంటాం. బాలరావు పేటలోని వేల్పుల బుమక్కకు న్యాయం చేస్తాం.

# పసుల వసంతను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల మే 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అంబేద్కర్ నగర్ కు చెందిన పసుల రాంరెడ్డి వసంత దంపతులు మావోయిస్టు పార్టీ కార్యకలాపాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు వివరాల్లోకి వెళ్తే కోరుట్ల పట్టణ అంబేద్కర్ నగర్ కు చెందిన పసుల రాంరెడ్డి 1975 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరగా పార్టీ కార్యకలాపాలపై బయటకు రావడంతో పోలీసులు విషయం తెలుసుకుని అతని అరెస్టు చేసి జైలుకు తరలించారు బెయిల్ పై బయటికి వచ్చిన రాంరెడ్డి రెండు సంవత్సరాలు కుటుంబ సభ్యులతో గడపగా అనంతరం మళ్లీ నిర్బంధం ఎక్కువ కావడంతో 1978లో మళ్లీ తిరిగి పార్టీలో చేరారు పోలీసుల తరచూ వచ్చి వసంతను భర్త ఆచూకీ కోసం తెలుపమని చాలాసార్లు కోరారు నిరాకరించిన ఆమె కూడా 1985లో వసంత కూడా మావోయిస్టు పార్టీలో చేరారు 2000 సంవత్సరంలో భర్త రామ్ రెడ్డి సిరిసిల్ల ఏరియాలో జరిగిన పోలీస్ ఎదురుకాల్పుల్లో మరణించారు తెలంగాణలో రోజురోజుకు నిర్బంధం ఎక్కువ కావడంతో పార్టీ కార్యకలాపాలు పక్క రాష్ట్రాలకు వ్యాపించాయి కేంద్ర కమిటీ సూచన మేరకు మధ్యప్రదేశ్ ఛత్తీస్గడ్ ఏరియాలో ఏరియా కమాండర్ గా విధులు నిర్వహిస్తున్న తరుణంలో అక్కడి ప్రభుత్వం మావోయిస్టులు లొంగిపోవాలని లొంగిపోయిన వారికి ఎలాంటి ప్రాణహాని తలుపెట్టమని చెప్పడంతో పసుల వసంత అక్కడి ఎస్పీ ముందు లొంగిపోయారు ఆమెపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఎనిమిది లక్షల రివార్డును కూడా ప్రకటించింది ఆమెకు ఎలాంటి గుర్తింపు కార్డు లేకపోవడంతో ప్రభుత్వం ద్వారా అందాల్సిన రివార్డు అందలేకపోయింది సోమవారం వసంతను కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పరామర్శించి ఆమెకు ప్రభుత్వం ద్వారా రావాల్సిన ఎనిమిది లక్షల రివార్డును అందేలా కృషి చేస్తామన్నారు ఆమెకు త్వరలోనే గుర్తింపు కార్డు తెలంగాణ ప్రభుత్వం ద్వారా అందజేసేలా కలెక్టర్ ఎస్పీ లతో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు సుమారు 40 సంవత్సరాల అజ్ఞాత జీవితం గడిపి ఇటీవల లొంగిపోయి ఇంటికి తిరిగి వచ్చిన ఆమెను చూసి కాలనీవాసులు కుటుంబ సభ్యులు ఆశ్చర్యపోయారు అసలు ఆమె ఉందో లేదో తెలియని కుటుంబ సభ్యులకు ఆమె లొంగిపోయిన విషయాన్ని తెలవగానే వారి ఆనందానికి అవధులు లేవన్నారు అనంతరం ఆమెకు ఉండడానికి కూడా చోటు లేదు ఉన్న ఇల్లు కూడా వర్షాలకు ధ్వంసం అయింది ప్రభుత్వం ద్వారా ఆమెకు రావలసిన రివార్డును గృహ నిర్మాణాన్ని కూడా చేపట్టే విధంగా చర్యలు చేపడతామన్నారు అనంతరం ఆమెను జువ్వాడి నర్సింగరావు శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నాయకులు అన్నం అనిల్ జిందం లక్ష్మీనారాయణ ఎంబేరి నాగభూషణం మోర్తాడ్ లక్ష్మీనారాయణ పసుల కృష్ణ ప్రసాద్ చిట్యాల లక్ష్మీనారాయణ జెట్టి లక్ష్మణ్ నరేష్ రాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పసుల వసంత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# తోర్లపాడు ఇరిగేషన్ లిఫ్ట్ రిపేర్లకు నో పం డ్స్

**లింక్ రోడ్లను మరమ్మతులు చేసి తారు రోడ్లు గా నిర్మించాలి**
**జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి...**
**సీపీఎం డివిజన్ నాయకులు,రైతు సంఘం మండల అధ్యక్షుడు పాపినేని రామ నరసయ్య**



మధిర, మే 5 (వుదయం ప్రతినిధి) తొర్లపాడు, సాయిపురం గ్రామలలో సిపిఎం పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలను మరియు రైతాంగాన్ని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు రైతు సంఘం మండల అధ్యక్షులు రామ నరసయ్య మాట్లాడుతూ ఉపాధి కూలీల హాజరులో అవకతవకలు జరుగుతున్నాయని పని ప్రదేశంలో ఉన్న ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారని వారానికి ఆరు రోజులు పని చేసిన మూడు రోజులే హాజరు వేస్తూన్నారని ఇదెక్కడి న్యాయమని ఆవేదన చెందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని పేదలకు 12000 రూపాయలు ఇచ్చే పథకాన్ని నీరుగర్చడం కోసం హాజరు శాతాన్ని తగ్గిస్తున్నారని దీనివల్ల మేము పనిచేసిన పని కూడా మాకు కూలి చెలించట లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.కొత్తగా జాబ్ కార్డు అడిగిన మంజూరు చేయట్లేదని అన్నారు.పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని పనిముట్లు ఇవ్వాలన్నారు. తోర్లపాడు రెవెన్యూ కట్లేరు పక్కన కోట్లలది రూపాయలతో నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతలు శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారింది.

ఈ లిఫ్ట్ మరమ్మత్తులు చేసి వాడుకులోకొస్తే తొర్లపాడు నుంచి దెందుకూరు వరకు ఈ నీరు అందుతుందని రెండువేల ఎకరాకు సాగునీరు అందుతుందని మరమ్మతుల చేయక నిరుపయోగ ంగా మారిందని దీని పట్టించుకునే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ స్పందించి ఈ లిఫ్ట్ ని మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. తోర్లపాడు గ్రామం ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి కట్లేరు వరకుతొర్లపాడు ట్రాన్సారం వద్ద నుంచి బొమ్మలగడ్డ వరకు లింక్ రోడ్లను మరమ్మతులు చేసి తారు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాత ప్రజలు నిత్యం ఈ రోడ్ల మీదగా వ్యవసాయ భూములకు పంటలు పండించుటకు ఎరువుకట్లు పొలాల్లో పనికి రైతులు, కూలీలు, పశుగ్రాసం కోసం పశువులు ఈ రోడ్ల పై నిత్యం ప్రయాణించాల్సిన అవసరం ఉంది కానీ చిన్న చినుకు పడితే బురదతో ఇత్తడిగా మారుతుందని రోడ్లు సక్రమంగా లేక కంప చెట్లు అల్లకపోయి పక్కనున్న గ్రామాలకు రవాణా సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కావున ప్రభుత్వం ఉన్నత అధికారులు వెంటనే స్పందించికంపొదలను తొలగించి, ఈ లింక్ రోడ్లను మరమ్మత్తులు చేసి, తారు రోడ్లుగా నిర్మించాల్సన్నారు. గ్రామం చుట్టూ ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని పట్టించుకునే నాధుడే లేరని గ్రామ ప్రజల ఆవేదన చెందుతున్నారని వెంటనే ప్రభుత్వం,సంబంధిత అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజలను ఐక్యం చేసి భవిష్యత్ లో ఆందోళన పోరాటాలు రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ కమిటీ సభ్యులు మద్దాల ప్రభాకర్ వుట్లా శంకర్రావు,శాఖ కార్యదర్శి మద్దాల యెబు శిరం శ్రీను, మహేందర్, సుధా, కొండయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## ఆసరా పింఛన్లను ఇంటింటికి వెళ్లి అందజేయాలి

నల్లగొండ, మే05(వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఆసరా పింఛన్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా కౌన్సిల్ మెంబర్ అనిల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులు, వృద్ధులు ఆసరా పింఛన్ల కోసం పోస్ట్ ఆఫీస్ దగ్గరికి వెళ్లలేక, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు ఘనంగా సన్మానం

జనగామ, మే05(వుదయం ప్రతినిధి): చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు సోమవారం ఘన స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. ఇటీవల కాలంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన మండల వ్యవసాయ అధికారి భోగేశ్వరరావు, కడవెరుగు వ్యవసాయ విస్తరణ అధికారి రేఖకు పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గీత హాస్పిటల్ లో మహిళ గర్భం నుండి 4 కిలోల కణతి తొలగింపు

నారాయణపేట టౌన్ మే 05(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలానికి చెందిన ఓ మహిళ కడుపులో నాలుగు కిలోల కణతి తొలగించినట్లు గీతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు తెలిపారు. ఉషనమ్మ అనే మహిళ గత కొన్ని నెలలు గా కడుపు నొప్పితో బాధపడుతూ తమ ఆసుపత్రికి వచ్చినట్లు డాక్టర్లు తెలిపారు. కాగా పరీక్షలు నిర్వహించగా కడుపులో కణతి ఉన్నట్లు గుర్తించిన డాక్టర్లు వెంటనే ఆపరేషన్ చేయాలని ఆమెకు సూచించారు. ఇందుకు స్పందించిన ఉషనమ్మ తనకు ఆపరేషన్ చేయించి కడుపులో ఉన్న కణతి తొలగించాలని డాక్టర్లను కోరారు. మహబూబ్ నగర్ కు చెందిన ప్రఖ్యాత క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు రాజ్ కుమార్ , శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విశ్వనాధ్ ,స్త్రీ వైద్య నిపుణురాలు గీత ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్స తో ఆ మహిళా గర్భంలో గల 4కి లోల క్యాన్సర్ కణితిని తొలగించారు. ఈసందర్భంగా పట్టణ ప్రముఖులతో పాటు ఉషనమ్మ కుటుంబికులు బంధువులు పలువురు ఆపరేషన్ చేసి కణితిని తొలగించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి,

**జిల్లాలో భూ భారతి చట్టం అమలులో పైలట్ ప్రాజెక్టుగా పెంట్లవెల్లి మండలాన్ని ఎంపిక, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ మే 05 (వుదయం ప్రతినిధి) భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియాజకవర్గం పెంట్లవెల్లి మండలం,మహేశ్వరం గ్రామంలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం, పెంట్లవెల్లి మండలం,మహేశ్వరం గ్రామంలో నిర్వహించిన భూ భారతి చట్టం అమలులో భాగంగా ప్రజలనుండి భూ సమస్యలపై,దరఖాస్తులను స్వీకరించి ,రసీదును అందించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సూచించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....... భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండల కేంద్రాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెంట్లవెల్లి మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా వల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను పెంట్లవెల్లి మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ మండలంలోని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. ఈ సదస్సులలో ఆర్డీఓ బన్సీలాల్ ,తహశీల్దార్ విజయ్ కుమార్,రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంచి నీటి సమస్య తలెత్తకుండా చూడాలి.

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి మే 05 (వుదయం విలేఖరి) వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చూడాలని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు ఇబ్రహీం పట్నం మండలం డబ్బా గ్రామంలోని మిషన్ భగీరథ పంపును సోమవారం ఆయన పరిశీలించారు అనంతరం ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రస్తుతం వేసవి కాలం దృష్ట్యా తాగునీటికి ఏలాంటి ఇబ్బందులు రానివద్దని అందుకు తగిన చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను కోరారు ఎక్కడైనా లీకేజీ సమస్య ఉన్నచో వెంటనే సరి చేయాలన్నారు 100శాతం పైప్ లైన్ జరగాలని నియోజకవర్గంలో ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచి నీటిని అందించాలని తెలిపారు ఏమైనా ఇబ్బంది ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని తెలిపారు ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు మిషన్ భగీరథలో పని చేస్తున్న పంప్ ఆపరేటర్స్ కి గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఏజిఎం సందీప్ తో మాట్లాడి వెంటనే జీతాలు అందించాలని కోరారు ఈ సమావేశంలో మిషన్ భగీరథ అధికారులు సంబంధిత విభాగాల ఇంజినీర్లు ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్**



నాగర్ కర్నూల్ మే 05 (వుదయం ప్రతినిధి) మున్సిపాలిటీలో పెండింగ్ వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచితే పెంచిన వేతనాలకు సంబంధించి సకాలంలో ఇవ్వక పెండింగ్లో పెట్టారని ఇట్టి ఏరియాకి సంబంధించి దశలవారి పోరాటాల ఫలితంగా గత మూడు నెలల క్రితం సగం డబ్బులు మాత్రమే వేసి అధికారులు చేతులు దులుపుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మిగతా పెండింగ్ ఏరియాకి సంబంధించి ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేనందున ఈరోజు చెల్లించాలని సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది ఈ నెల ఎనిమిదో తారీకు వరకు పెండింగ్ ఏరియర్స్ చెల్లించకపోతే ఈనెల 9న నిర్వాదిక సమ్మెలోకి వెళ్తామని ఆయన అధికారం హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు భీముడు బాలరాజ్ కుర్మయ్య మహేష్ పాషా దశరథం తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు,

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ మే 05 (వుదయం ప్రతినిధి) వివిధ సమస్యలపై ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,%෴%.. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (50) ఫిర్యాదులు అందాయన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వచ్చి అర్జీలు అందజేస్తారని, వీటిని ఆయా విభాగాల అధికారులు వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని సూచించారు. . వివిధ శాఖలకు చెందిన సమస్యలపై వచ్చిన ఫిర్యాదు ఆయా శాఖలకు పంపించి పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కారానికి ఆయా శాఖలో ఉన్నతాధికారి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



జయశంకర్ భూపాలపల్లి మే 05(వుదయం ప్రతినిధి) ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో బాగంగా ఎస్పీ వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 16 పిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని పరిష్కరించాలన్నారు. డ్రగ్స్,మత్తు పదార్థాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బాధితుల సమస్యలు సత్వరంగా పరిష్కరించాలని సంబధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

# పీసీసీ నేతలకు ఘన సన్మానం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్**



వెల్దండ మే 5 (వు దయం ప్రతినిధి) డిసిసి అధ్యక్షులు,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. మోతీలాల్ నాయక్ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి పరిశీలకులు,గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్,పిసిసి ప్రధాన కార్యదర్శి ధర్పలి రాజశేఖర్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**మండల బి ఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్**



వెల్దండ మే 5 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన ఎనుముల లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మండల టిఆర్ఎస్ యువనేత తగుళ్ల కొండల్ యాదవ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి. కుటుంబ సభ్యులకు రూ.3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశరు. మల్లమ్మ మృతి ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు చిన్న జంగయ్య, మార్కండేయుడు, చిన్న సైదయ్య, శ్రీను, బాలు, శివ, శ్రీకాంత్, అంజి, గోపాల్లి తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం.

**జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శిని, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనం. బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్.**



నర్సంపేట మే 5 (వుదయం ప్రతినిది) మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తు ప్రధాన మంత్రి నరేంద్ర వోదీ చిత్రవటానికి అమరవీరుల స్థూపం దగ్గర నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి పాలభిషేకం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. జనగణన మరియు కులగణన సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమని 1972 లో ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి కొనసాగించారని చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు. ఈ వివరాలు సేకరించడం ద్వారా వెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం రిజర్వేషన్ల విధానం వనరుల పంపిణీ విద్యాఉద్యోగం మరియు ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కులాల వాస్తవ జనాభా ఆర్థిక పరిస్థితి వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అలాగే కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు. మనందరం ఇందులో భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చి న్న), జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు చేను నరేష్, సామల ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి, దుగ్యాల సమ్మయ్య, ఠాకూర్ శివాంజన్ సింగ్, నూనె రంజిత్, రూరల్ నాయకులు బట్టు మదన్, తాళ్లపల్లి రాము, బూసాని సుదర్శన్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, కార్యదర్శి చిలువేరు అన్వేష్, నర్సంపేట యువ మోర్చా అధ్యక్షులు తప్పెట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల అర్హుల తుది జాబితా సిద్ధం చేయాలి.

**అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయవద్దు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.**




నాగర్ కర్నూల్ మే 05 (వుదయం ప్రతినిధి) సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఆర్ డి వో కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి నాగర్ కర్నూల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని తాడూరు, తెలకపల్లి, నాగర్ కర్నూల్,బిజినపల్లి, తిమ్మాజీపేట, మండలాలు, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అర్హుల జాబితా పై మండలాల ఎం పి డి ఓ లు, మున్సిపల్ కమిషనర్ లను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు,ఎన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు,మార్కింగ్ అయినవి ఎన్ని,నిర్మాణ పనులు ప్రారంభించినవి ఎన్ని అని అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ%෴%. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిరుపేదలకు సొంత ఇళ్లను అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఏరోజుకు ఆరోజు సర్వే చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ లో పక్కాగా నమోదు చేయాలని ఎంపిడిఓలకు సూచించారు. పెండింగ్ లో ఉన్న మిగిలిన వాటి పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలని పరిశీలన అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా అనర్హులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని, అర్హులను మాత్రమే గుర్తించాలని మండల ప్రత్యేక అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్, గృహ నిర్మాణ అధికారి సంగప్ప, గృహ నిర్మాణ ఏ ఈ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులు.

**భారతదేశంలో తక్షణమే బహిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి... తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించిన బిజెపి నేతలు**



కోరుట్ల మే 05 (వుదయం ప్రతినిధి) భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను భారతదేశం నుండి బహిష్కరించెందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో కథలాపూర్ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు బద్రి సత్యం బండ అంజయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ నరెడ్ల రవి మహేష్ మల్యాల శ్రీనివాస్ దండిక లింగం కాసోజి ప్రతాప్ తెడ్డు మహేష్ మల్యాల శ్రీకర్ ప్రమోద్ రాజేష్ శివ సంతారం కంటే రాజం శ్రీకాంత్ వెంకటేష్ వినయ్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి రెవిన్యూ చట్టం సధస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

**ధరణి అంటేనే ధగాకోరు ప్రజాపాలన ప్రతి రాష్ట్ర పౌరుని స్వేచ్ఛయుత పథకం.**



వర్ధన్నపేట మే 5 (వుదయం ప్రతినిధి ):మండలం బండౌతపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ చట్టంలో వరంగల్ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా నియోజకవర్గాన్ని ఎన్నిక చేయించుకుని మొట్టమొదటి సారిగా బండౌతపురం గ్రామంలో నిర్వహించిన సధస్సులో జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి,ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, బి ఆర్ యస్ పదేళ్ళ పాలనలో రాష్ట్రం కుదేలై పోయిందాన్నారు. వారు ఇచ్చిన హామీలు ఏది కూడా సక్రమంగా అమలు చేయలేక పోయారాన్నారు. వారు నెరవేర్చకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ధరణి ధోరణితో అష్టకష్టాలు పడ్డ రైతులు s ́ ల ్ర s ́ ం ట ్ల పాలనలోకుదేలైపోయితీవ్రఇబ్బందులుఎదుర్కొన్నారన్నారు., అటువంటి సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం ద్వారా రైతుల ప్రతి సమస్యలు పరిష్కరించుకునే సధవకాశం కల్పించిందని, ఈ సద్వినియోగాని ప్రతి రైతు ఉపయోగించుకోవాలని, రెవిన్యూ అధికారులు సత్వర న్యాయం చేసే దిశగా చర్యలు చేపడుతారని సభా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్,ఏ ఎమ్ సి చైర్మన్ నరకుడు వెంకటయ్య,మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ -సాయికుమార్, గ్రామపార్టీ అధ్యక్షులు దశరథం,రెవిన్యూ అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీ వై జె ఎఫ్ నుంచి జహీరాబాద్ ప్రెసిడెంట్ ఖలీల్ తొలగింపు

హైదరాబాద్ మే5( వుదయం ప్రతినిధి ) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జహీరాబాద్ అధ్యక్షుడు ఎండి ఖలీల్ ను తొలగిస్తున్నట్లు టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఇక నుండి ఖలీల్ కు టి వై జె ఎఫ్ యూని యన్ కార్యక లాపాలకు, యూనియన్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు. యూనియన్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో నూతన కమిటీ ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు.



# మౌలిక వసతులను త్వరితగతిన పూర్తిచేయాలి...

**: ఎమ్మెల్యే కెపి. వివేకానంద్.**



కుత్బుల్లాపూర్, మే 5,(వుదయం ప్రతినిధి), పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో నెలకొని ఉన్న మౌలిక వసతుల సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అధికారులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చాలనే ఆలోచనతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సకల సదుపాయాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేశారు. ఇల్లు పొందిన లబ్ధిదారులు అక్కడ ఉండేందుకు అవసరమైన కనీస అవసరాలను అందించడంలో ప్రభుత్వం అలసత్వం వహించడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మౌలిక వసతుల కల్పనలో భాగంగా మంచినీటి సరఫరా, పారిశుద్ధ నిర్వహణ, విద్యుత్ సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, రవాణా సౌకర్యం, ప్రార్థన మందిరాల నిర్మాణానికి స్థలాల కేటాయింపు వంటి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు సొంతింటి ధీమాను కల్పించడంలో భాగంగా ఇంటి నెంబర్ల కేటాయించాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ బోర్డు, వాటర్ వర్క్స్, విద్యుత్, మున్సిపాలిటీ, ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులు, నిజాంపేట్ , బాచుపల్లి, కైసర్ నగర్, దుండిగల్, డి.పోచంపల్లి, బహదూర్ పల్లి ప్రాంతాలకు చెందిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నేత్రాల నడుమ మధిర పట్టణం



మధిర, మే 5 (వుదయం ప్రతినిధి)నిఘా నేత్రాల నడుమ మధిర పట్టణం. ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ ప్రత్యేక చొరవతో మున్సిపాలిటీ నిధులు 4 లక్షల 30 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన కొత్త టెక్నాలజీ కలిగిన ANPR కెమెరాలు ఏర్పాటు. ఈ సందర్భంగా ఐపీఎస్ కొట్టే రిత్విక్ సాయి మాట్లాడుతూ మధిర పట్టణ నలుమూలల నాలుగు లక్షల 50 వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని పట్నం ప్రజలకు తెలియజేశారు. దొంగతనాలు,డ్రైవింగ్, యాక్సిడెంట్ కేసుల్లో కీలకంగా సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రత్యేక చొరవతో పట్టణంలో నిఘా నేత్రాలు ఏర్పాటు పట్టణంలోని బస్టాండ్ దగ్గర, ఆర్వి కాంప్లెక్స్, ట్యాంక్ బండ్, శాంతి థియేటర్, వైయస్సార్ సర్కిల్, రెడ్డి గార్డెన్, అంబేద్కర్ సెంటర్, రాయపట్నం సెంటర్, లడక్ బజార్, ఆతుకూరు క్రాస్ రోడ్, నందిగామ క్రాస్ రోడ్, శివాలయం రోడ్డు వద్ద కొత్తగా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

# మరికల్ ల సీసీ కెమెరా మరమ్మతులు



మరికల్ మండలమే05వుదయం ప్రతినిధి): కేంద్రంలోని సోమవారం సీసీ కెమెరా మారుమతులు మరికల్ ఎస్సై రాము తెలిపారు గాలి జోలికి సీసీ కెమెరాలు అన్ని పనిచేయకపోవడంతో పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు రిపేరు చేయించి ఇప్పటినుండి ప్రతి ఒక్క సీసీ కెమెరా పనిచేస్తున్నావని ఆయన అన్నారు మెయిన్ రోడ్డు పైన బస్టాండ్లో మరియు పెట్రోల్ బంక్ దగ్గర అన్ని సీసీ కెమెరా పనిచేస్తారని ఆయన తెలిపారు

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

నకిరేకల్, మే05వుదయం ప్రతినిధి): దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. సోమవారం ఖానాపూర్ లో శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రావు, నరసింహారెడ్డి, విజేందర్ రెడ్డి, మైనోద్దీన్, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మే 20న జాతీయ సమ్మెను విజయవంతం చేయండి



నారాయణపేట టౌన్ మే 05(వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వ ము అనుసరిస్తున్న కార్మిక ,కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న చేయనున్న జాతీయ సమ్మె ను విజయవంతం చేయాలని క్షేత్ర సహాయకుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని, సమ్మె నోటీసును నారాయణపేట మండల ఎంపీడీవో సుదర్శన్ కి అందజేశారు.

ఈ సందర్భంగా క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నాయకులు బి. కాశీనాథ్,సిఐటియు జిల్లా కార్యదర్శి బి బలరాం మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని దేశ సంపదను బడా బాబులకు అప్పజెప్పే నేషనల్ మోనిటైజేషన్ పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయికులకు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు సేవలు చేస్తూ దేశములో మత విద్వేషాలను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ మతోన్మాద విధానాలకు నిరసనగా జరుగు దేశవ్యాప్త సమ్మెను నారాయణపేట జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. సమ్మె నోటీసులు అందజేసిన వారిలో క్షేత్ర సహాయకుల సంఘం నాయకులు ప్రసాద్, రఘుపతి,వెంకటేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేట టౌన్ మే 05(వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి32 ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు ఇతర శాఖలకు సంబంధించినవి 32 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో రామచందర్ వివిధ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం...

**వారం రోజులకో మొక్క నాటుటకు ప్రతిజ్ఞ మూడు సంవత్సరాల పాటు కొనసాగింపు...**
**27 సంవత్సరాల తర్వాత ఒక్క చోటికి చేరిన 10వ తరగతి విద్యార్థులు...**



కోరుట్ల మే 05 (వుదయం ప్రతినిధి) బాల్యం ప్రతి ఒక్కరికి ఎన్నో జ్ఞాపకాలను ఇస్తుంది చిన్ననాటి ఆ మధురానుభూతులు ఎప్పుడు నెమరేసుకున్న మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది అలాంటి బాల్య మిత్రులు 27 సంవత్సరాల తర్వాత కలిస్తే ఆ ఆనందమే వేరు కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో 1998-99 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులు అత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు అప్పటి 10వ తరగతి విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు పైడిమడుగు గ్రామంలోని భక్తులమర్రి వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఉపాధ్యాయులు శ్రీనివాస్ కు సన్మానం చేశారు అలాగే ఉదయం నుండి సాయంత్రం వరకు తారతమ్యం లేకుండా ఆటలాడుతూ పాటల పాడుతూ ఎంతో ఉత్సాహంగా గడిపారు ఈ సందర్భంగా వారు ఓ ప్రతిజ్ఞ చేశారు సుమారు ఏభైమంది ఎక్కడున్న వారం కోసారి ఓ మొక్క నాటాలని తీర్మానించుకున్నారు మొక్కనాటి వారివారి బాల్య మిత్రుల గ్రూపులో సమాచారం ఇవ్వాలని ప్రతిజ్ఞ చేశారు పర్యావరణ పరిరక్షణ కోసం తమ వంతు బాధ్యతగా వారం మొక్క నాటి వాటి సంరక్షించే బాధ్యత కూడా తీసుకోనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మెట్ పల్లి ప్రింట్ మీడియా నూతన అధ్యక్ష కార్యవర్గానికి సన్మానం...

**కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు**



మెట్ పల్లి మే 05 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలోనీ జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో సోమవారం మెట్పల్లి ప్రింట్ మీడియా టియుడబ్ల్యూజే (ఐజేయు) నూతనంగా ఎన్నికైనటువంటి అధ్యక్ష కార్యవర్గ సభ్యులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శాలువాలతో సన్మానించారు ఈసందర్భంగా ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్ మాట్లాడుతూ విలేకరులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల కష్టాలను సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ న్యాయం జరిగేలా ఆ సమస్యలను తీర్చే విధంగా వార్తలు రాయడం జరుగుతుందన్నారు ఈ క్రమంలో కొన్ని వార్తలు కవర్ చేసే సమయంలో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయని అయినా భయపడకుండా నిర్భయంగా వార్తలు రాసి ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకురావడం వలనే ఎన్నో వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని దీని దృష్టిలో పెట్టుకొని మా విలేఖర్లలో చాలామంది నిరుపేదలు ఉన్నారు వారికి ప్రభుత్వం తరఫున ఇంటి స్థలాలు ఆరోగ్య పాలసీలు తీసుకువచ్చి మా విలేకరులను ఆదుకోవాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వడి నర్సింగరావు దృష్టికి తీసుకురావడం జరుగుతుందన్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కచ్చితంగా కోరుట్ల నియోజకవర్గంలో స్థల సేకరణ చేసి అర్హులైన విలేకరులందరికీ కచ్చితంగా ఇంటి స్థలాలు ఇప్పించే విధంగా ప్రభుత్వ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి విలేకరుల సమస్యలను తీర్చే విధంగా కృషి చేస్తా అని హామీ ఇవ్వడం జరిగినది అలాగే కొందరు యూట్యూబర్లు తప్పుడు వార్తలను ప్రచారం చేసి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రయత్నిస్తున్న వారిని హెచ్చరిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి ఉపయోగపడే వార్తలు ప్రచారం చెయ్యాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకుపోయి ప్రజలకు న్యాయం జరిగేలా ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా రేషన్ కార్డులు ఇవ్వకుండా పేర్లు చేర్పించడం చేయకుండా గత ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెట్టడం జరిగినది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇస్తూ కొత్తగా పేర్లు చేర్పించడం జరిగింది భారతదేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి రేషన్ కార్డు ఉన్న నిరుపేదలందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రభుత్వం ఇవ్వడం జరుగుతున్నది అలాగే నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి పొందే విధంగా గొప్ప కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది ఇలా ఎన్నో అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టడం జరిగింది ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకుపోయే విధంగా ప్రతి ఒక్క పాత్రికేయుడు సహకరించాలని జువ్వడి నర్సింగరావు కోరారు అనంతరం మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా నూతన కార్యవర్గానికి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మెట్పల్ల ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ గౌరవాధ్యక్షులు ఆగ సురేష్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా

కోశాధికారి ఎస్ కె మక్సుద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి సమియోద్దీన్ కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్ మహమ్మద్ అఫ్రోజ్ పోనుగాని మహేందర్ ఆదిల్ పాషా ఎండి సోహెల్ ఎండి హైమద్ ముత్యాల రమేష్ సిద్ధికి హుస్సేన్ సిరికొండ విజయసాగర్ లను సన్మానించారు ఈకార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మెట్పల్లి సహకార సంఘం చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి మెట్పల్లి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ జగిత్యాల జిల్లా సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి భూమేష్ బుర్ర మహేందర్ గౌడ్ బత్తుల భరత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణికి 53 ఫిర్యాదులు

**జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



గద్వాల మే 5 (వుదయం ప్రతినిధి) కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (53) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉన్న పాకిస్తాన్ బంగ్లాదేశ్ వలసవాదులను వెంటనే వెనక్కి పంపించాలి.

**బిజెపి ఆధ్వర్యంలో డిప్యూటీ తాహసిల్దార్ కు వినతిపత్రం.**
**బిజెపి మండల అధ్యక్షుడు రాధారపు అశోక్.**



ఖానాపురం 5 వుదయం ప్రతినిధి.తెలంగాణ రాష్ట్రంలోని అక్రమంగా ఉంటున్న పాకిస్తాన్ బంగ్లాదేశ్ రోహింగ్యా వలసదారులను వెంటనే వెనక్కి పంపించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను బిజెపి నాయకులతో కలిసి తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ రాజారేణుకకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా రథసారథి గంట రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణ ప్రతాప్ రెడ్డి సలహా సూచన తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు తెలుపుతూ, తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలుపుతూ, ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్ బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివాసం ఉంటూ పౌరసత్వం లేని పరిస్థితుల్లో అబద్ధ పత్రాలతో ప్రభుత్వ సేవలను పొందుతున్నారని మాకు సమాచారం తెలిసిందని తెలుపుతూ, ఇది రాష్ట్ర భద్రతకే ముప్పు వాటిలె ప్రమాదం ఉందని భావిస్తున్నట్టు తెలుపుతూ, వెంటనే పాకిస్తాన్ బంగ్లాదేశ్ రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులను గుర్తించి వెనక్కి పంపించాలని అధికారులను బిజెపి పార్టీ తరఫున కోరుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్, అనబత్తుల విజయ్, నాయకులు గొంది కిరణ్, ఎస్.కె ఖాలీల్, బానోత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా 5లక్షల రూపాయలు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల మే 5 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని రాయంపురం గ్రామానికి చెందిన రైతు అనారోగ్యంతో కురవ మల్లమ్మ మరణించారు వారి కుటుంబ సభ్యులైన భర్త జమ్మన్న కు ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతు బీమా ద్వారా నిరుపేద కుటుంబానికి 5 లక్షలు రూపాయల చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు కురుమన్న, గోవిందు,సంతోష్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.

**నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి.**




ఖానాపురం మే05వుదయం ప్రతినిధి): మండలంలోని అయోధ్యనగర్ గ్రామానికి చెందిన జిల్లోజు నాగేంద్రాచారి అనారోగ్యం బారిన పడి కోలుకోగా నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 19వేల రూపాయల చెక్కును అనారోగ్యం బారినపడ్డ వ్యక్తి కుటుంబానికి అందజేసినట్లు సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యద్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోతు జగన్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె.ముస్తఫా, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్రాక్టర్లు పట్టివేత



బెల్లంపల్లి, మే05 (వుదయం ప్రతినిధి) వేమనపల్లి మండలంలోని ములకలపెట్ మత్తడి వాగు నుండి ఎలార్గి అనుమతి లేకుండా అక్రమంగా ఇటుక తయారీ గురించి ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు నిల్వాయి ఎస్ ఐ శ్యాం పటేల్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు కేతనపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానులు గురుండ్ల సంతోష్, చెన్నూరు సాలయ్య డ్రైవర్ టకిరే పున్నం లు ట్రాక్టర్ల తో అక్రమ ఇసుక రవాణా చేయగా వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసినట్లయితే చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బిజినెస్



## 14 బిలియన్ డాలర్ల ఫోన్‌ల దిగుమతికి
# ఆపిల్ కీలక ప్రణాళిక!




జూన్ త్రైమాసికంలో ఆపిల్ తన ఐఫోన్లలో ఎక్కువ భాగాన్ని భారతీయ ఫ్యాక్టరీల నుండి అమెరికా మార్కెట్‌కు దిగుమతి చేసుకోవాలనే లక్ష్యంగా పెట్టుకున్నందున, భారతదేశంలోని ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీలు $12, $14 బిలియన్ల మధ్య విలువైన డిమాండ్‌ను తీర్చడానికి బాగా సన్నద్ధమయ్యాయని విశ్లేషకులు భావిస్తున్నారు. భారతదేశంలో ఐఫోన్ ఉత్పత్తి విలువ పరంగా ఆపిల్ 2026 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి $40 బిలియన్లకు చేరుకుంటుంది. దీని వలన కంపెనీ అమెరికాలో దాని డిమాండ్‌లో 80 శాతం తీర్చనుంది. అలాగే పెరుగుతున్న దేశీయ డిమాండ్‌లో 100 శాతం తీర్చగలదని భావిస్తున్నారు. అయితే జూన్ 2025 త్రైమాసికంలో (ఏప్రిల్ నుండి జూన్ 2025) అమెరికాలో విక్రయించే ఐఫోన్‌లలో ఎక్కువ భాగం భారతదేశంలోనే తయారు అవుతాయని ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ మే 2న ప్రకటించారు. కంపెనీ రెండవ త్రైమాసిక ఆదాయాల సమావేశంలో కుక్ మాట్లాడుతూ.. అమెరికా వెలుపల విక్రయించే చాలా ఆపిల్ ఉత్పత్తులకు చైనా ప్రాథమిక తయారీ స్థావరంగా ఉంటుందని పేర్కొన్నారు. 2026 నుండి అమెరికా మార్కెట్ కోసం ఆపిల్ తన ఐఫోన్ ఉత్పత్తి మొత్తాన్ని భారతదేశానికి మార్చాలని యోచిస్తోందని 'ఫైనాన్షియల్ టైమ్స్' నివేదిక పేర్కొన్న తర్వాత కుక్ వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. చైనా, వియత్నాం ఉత్పత్తులతో పోలిస్తే భారతదేశంలో తయారైన ఉత్పత్తులపై తక్కువ పరస్పర సుంకాలు ఉండటం వల్ల ఈ చర్యకు దారితీసిందని తెలుస్తోంది. అయితే, తన వ్యాఖ్యలు ప్రస్తుత త్రైమాసికానికే పరిమితం అని, భవిష్యత్ త్రైమాసికాలకు మార్గదర్శకత్వం అందించవని కుక్ నొక్కి చెప్పారు. ఈరోజు ఆపిల్‌కు వర్తించే ప్రస్తుత సుంకాలు ఉత్పత్తి మూల దేశంపై ఆధారపడి ఉంటాయి. జూన్ త్రైమాసికానికి USలో విక్రయించే చాలా ఐఫోన్‌లు భారతదేశాన్ని వాటి మూల దేశంగా కలిగి ఉంటాయని, USలో విక్రయించే దాదాపు అన్ని iPad, Mac, Apple Watch, AirPods ఉత్పత్తులకు వియత్నాం మూల దేశంగా ఉంటుందని భావిస్తున్నామని కుక్ అన్నారు. ప్రస్తుతం ప్రపంచ ఫోన్ ఉత్పత్తిలో చైనా ఆధిపత్యం చెలాయిస్తోంది. మొత్తం సరఫరాలో 76.6% వాటాను కలిగి ఉంది. వియత్నాం 9.9%, భారతదేశం 8.4%, దక్షిణ కొరియా 1.2 శాతం వాటాను అందిస్తున్నాయి. S&P గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ప్రకారం.. డిసెంబర్ 2024, ఫిబ్రవరి 2025 మధ్య భారతదేశం నుండి ఎగుమతి చేయబడిన ఐఫోన్లలో 81.9% US కి రవాణా అయ్యాయి. మార్చి 2025లో ఎగుమతుల్లో 219% పెరుగుదల తర్వాత ఆ సంఖ్య 97.6%కి పెరిగింది. బహుశా ఆపిల్ అంచనా వేసిన యూఎస్ టారిఫ్‌ల కంటే ముందుగానే ఎగుమతులను వేగవంతం చేయడం వల్ల కావచ్చు. గత సంవత్సరం గురించి మాట్లాడుకుంటే, ఆపిల్ భారతదేశంలో $22 బిలియన్ల విలువైన ఐఫోన్‌లను అసెంబుల్ చేసింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 60 శాతం కంటే ఎక్కువ. దీని కారణంగా ఈ దశ చైనాను తయారీ కేంద్రంగా వదిలివేయాలనే ప్లాన్‌లో ఉంది. కానీ ఫెంటానిల్ సమస్యపై చైనాపై ఒత్తిడి తెచ్చేందుకు ట్రంప్ స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్‌ల వంటి ఉత్పత్తులకు ప్రత్యేక 20 శాతం సుంకం నుండి తాత్కాలిక మినహాయింపు ఇచ్చారు. కానీ ఇప్పుడు ఈ మినహాయింపు ముగిసింది. భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో ఆపిల్ వాటా 8 శాతం. మీడియా నివేదికల ప్రకారం, 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తుల అమ్మకాలు, ఎక్కువగా ఐఫోన్లు, దాదాపు $8 బిలియన్లకు చేరుకున్నాయి.

# భారీగా తగ్గుతున్న బంగారం రేట్లు..!



ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు ప్రస్తుతం బంగారం అనేది రిస్క్ లేని పెట్టుబడి ఎంపికగా మారింది. పెరుగుతున్న అనిశ్చితితో పాటు ద్రవ్యోల్బణం భయాల నేపథ్యంలో బంగారంపై పెట్టుబడి పెట్టే వారి సంఖ్య బాగా పెరిగింది. ఒకానొక సమయంలో 10 గ్రాముల బంగారం ధర రూ.లక్షకు చేరువైనా క్రమేపి తగ్గుతూ వస్తుంది. నిపుణులు బంగారం ధరలు భవిష్యత్‌లో కూడా తగ్గుతాయని వివరిస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. ప్రపంచ మార్కెట్లో గత 10 రోజుల్లో బంగారం ఔన్సుకు 300 డాలర్ల వరకు తగ్గింది. అంటే ఔన్సుకు 3500 డాలర్ల నుంచి నుండి 3200 డాలర్లకు పడిపోయింది. బంగారం ధర తగ్గడానికి అమెరికా, చైనా ప్రధాన కారణాలుగా ఉన్నాయి.


కార్మిక దినోత్సవం కారణంగా చైనాలో మే 5 వరకు సెలవులు ఉన్నాయి. దీని కారణంగా డిమాండ్ పడిపోయింది. దీంతో పాటు, అమెరికాలో సంతృప్తికరమైన ఉపాధి గణాంకాలు, అమెరికా-చైనా సుంకాల యుద్ధంలో సడలింపు సంకేతాలు, త్వరలో కొత్త ఒప్పందం కుదుర్చుకుంటుందనే ఆశల నేపథ్యంలో బంగారం ధరలను తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. అయితే భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి సంకేతాలు కనిపిస్తున్నాయని, అందువల్ల పెద్ద క్షీణతకు అవకాశం లేదని మరికొంత మంది చెబుతున్నారు. బంగారం ధరలు తగ్గడానికి అనేక ప్రధాన కారణాలు ఉన్నాయి. ప్రపంచ వాణిజ్య చర్చలపై మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడటంతో ఈ వారం బంగారం ధరలు తగ్గాయి. భారతదేశం,
జపాన్, దక్షిణ కొరియా, చైనాలతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తారు. చైనాకు సంబంధించిన సోషల్ మీడియా పోస్టులు అమెరికా సుంకాలపై చర్చలను తిరిగి ప్రారంభించిందని పేర్కొన్నాయి. ఇది కాకుండా చైనాలో సెలవుల వల్ల కూడా బంగారం ధరలు తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. చైనాలో కార్మిక దినోత్సవ సెలవుల కారణంగా మే 1 నుంచి 5 వరకు మార్కెట్ మూసిశారు. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం వినియోగించే దేశం చైనా కాబట్టి ఈ కాలంలో డిమాండ్ తగ్గింది. అమెరికాలో ఉపాధి నివేదిక కూడా బంగారం ధరలపై ప్రభావం చూపింది. ఏప్రిల్‌లో అమెరికాలో 1.77 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించారని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ వారం బంగారం క్షీణత వార్తల్లో నిలిచినప్పటికీ బంగారానికి దీర్ఘకాలిక మద్దతు బాగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దానిని బలపరిచే అనేక అంశాలు ఉన్నాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నేపథ్యంలో బంగారం ధరలు ఇంక తగ్గవని కొంత మంది నిపుణులు చెబుతున్నారు.

# 3,300కుపైగా కంపెనీల పేర్లు తొలగింపు!




కంపెనీల చట్టం కింద నమోదైన కంపెనీల సంఖ్య తగ్గనుంది. ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు లేనందున తమ పేర్లు తొలగించాలని 3,300కు పైగా కంపెనీలు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రి త్వ శాఖకు దరఖాస్తు చేశాయి. దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని వివిధ రాష్ట్రాల రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్‌ఓసీ) పత్రికల్లో నోటిఫికేషన్లు జారీ చేశాయి. కంపెనీల చట్టంలోని సెక్షన్ 248 (2) ప్రకారం ఏదైనా కంపెనీ నమోదైన ఏడాదిలోగా వ్యాపారం ప్రారంభించకపోయినా లేదా ఒక ఆర్థిక సంవత్సరం తర్వాత వరుసగా రెండేళ్ల పాటు ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు చేయకపోయినా ఆ కంపెనీ తమ పేరును రికార్డుల నుంచి తొలగించమని కోరవచ్చు. అయితే అందుకు వాటాదారుల్లో 75 శాతం మంది ఆమోదం కావాలి.
మహారాష్ట్ర నుంచే ఎక్కువ: తమ పేర్లను రికార్డుల నుంచి తొలగించమని మహారాష్ట్ర నుంచే ఎక్కువ కంపెనీలు కోరాయి. ఆ రాష్ట్రం నుంచి దీనికి సంబంధించి 700కు పైగా కంపెనీల నుంచి విజ్ఞప్తులు అందాయి. ఢిల్లీ (500ం) కర్ణాటక (350ం) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. గుజరాత్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ నుంచి కూడా రెండేసి వందల కంపెనీలు ఇందుకోసం విజ్ఞప్తి చేశాయి. ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి దేశంలో 28,52,449 కంపెనీలు నమోదై ఉండగా అందులో 18,50,932 కంపెనీలు మాత్రమే చురుగ్గా పని చేస్తున్నాయి.

# క్రెడిట్ కార్డులు ఎక్కువగా ఎవరు వాడుతున్నారో తెలుసా?




ఒకవైపు క్రెడిట్ కార్డులు ఉపయోగించే యువత సంఖ్య పెరిగింది. మరోవైపు క్రెడిట్ కార్డుల ద్వారా గృహ రుణాలు తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. నేటి యువ తరం ఆర్థిక స్వేచ్ఛ మార్గంలో వేగంగా కదులుతోంది. అలాగే వారి కలలను త్వరగా నెరవేర్చుకుంటున్నారు. ఇందులో యువత తమ ఆదాయం కంటే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారు. దీనికోసం క్రెడిట్ కార్డులను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. 25 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత క్రెడిట్ కార్డులు, గృహ రుణాలు వంటి క్రెడిట్ ఉత్పత్తులను ఉపయోగించడంలో ఆసక్తి చూపుతున్నారని పైసాబజార్ ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఈ మార్పు వారి ఆర్థిక ఆలోచనలను ప్రతిబింబించడమే కాకుండా, రుణం సులభంగా లభిస్తుందని కూడా హైలైట్ చేస్తుంది. ఈ ధోరణి వెనుక గల కారణాలను, దాని ప్రభావాలను తెలుసుకుందాం. పైసాబజార్ అధ్యయనం ప్రకారం.. దీనిలో కోటి కంటే ఎక్కువ మంది కస్టమర్ల క్రెడిట్ నమూనాలను విశ్లేషించారు. 1990లలో జన్మించిన యువకులు 25 నుండి 28 సంవత్సరాల వయస్సులో క్రెడిట్ కార్డులు తీసుకోవడం ప్రారంభిస్తారు. 1960లో జన్మించిన వారిలాగే మునుపటి దశాబ్దాలలో వారు సగటున 47 సంవత్సరాల వయస్సులో వారి మొదటి క్రెడిట్ ఉత్పత్తిని కొనుగోలు చేశారు. నేటి యువత ఆన్‌లైన్ షాపింగ్, ప్రయాణం, భోజనం వంటి ఖర్చుల కోసం క్రెడిట్ కార్డులను ఇష్టపడతారు.

ఈ కార్డులు సౌకర్యాన్ని అందించడమే కాకుండా క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్లు, ప్రయాణ ప్రయోజనాలు వంటి ఆకర్షణీయమైన ఆఫర్‌లను కూడా అందిస్తాయి. ఉదాహరణకు, HDFC, SBI వంటి బ్యాంకులు యువతను ఆకర్షించడానికి తక్కువ వార్షిక రుసుములతో కార్డులను అందిస్తున్నాయి.

# లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ట్రేడవుతున్నాయి. గడిచిన సెషన్‌తో పోలిస్తే సోమవారం లాభాల బాటపట్టాయి. అంతర్జాతీయ మార్కెట్ సానుకూలంగా ఉండటంతో లాభాలు ఊపందుకున్నాయి. ఈ రోజు ఉదయం 10 గంటల సమయానికి నిఫ్టీ 132 పాయింట్లు పెరిగి 24,478 కు చేరింది. సెన్సెక్స్ 391 పాయింట్లు బలంతో 80,891 వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో సానుకూల ధోరణులు, అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం మార్కెట్ సెంటిమెంట్‌కు దోహదపడుతుంది. ఇండియా-పాక్ ఉద్రిక్తతలను మార్కెట్ వర్గాలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. దీంతోపాటు అమెరికా-చైనా ట్రేడ్‌వార్‌ను మార్కెట్లు గమనిస్తున్నాయి. తగ్గిన చమురు ధరలు ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించి, ఆర్థిక వఅద్ధికి తోడ్పడుతున్నాయి. నిఫ్టీ సూచీలో అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్స్, టైటాన్ కంపెనీ, శ్రీరామ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. కొటక్ మహీంద్రా, ఓఎన్‌జీసీ, ఎస్‌బీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, లార్సెన్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. ఎలాంటి వార్తలూ లేకపోవడంతో ప్రామాణిక సూచీలు ఈ వారం స్థిరీకరణ దశలోకి వెళ్లవచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు ఏ స్థాయి వరకూ వెళతాయన్న దానిపై స్పష్టత లేకపోవడంతో.. మార్కెట్లు ఒక శ్రేణికి పరిమితం కావొచ్చని వెల్లడించారు. మే 6-7 తేదీల్లో జరిగే అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశాలపై మదుపర్లు దృష్టిపెట్టారు. అమెరికా డాలర్ ఇండెక్స్ 99.67 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 59.06 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.3 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో గతంతో పోలిస్తే లాభాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 1.47 శాతం లాభపడింది. నాస్‌డాక్ 1.51 శాతం ఎగబాకింది.

# ఏపిలోని గోదావరి ఒడ్డున 'క్లబ్ మహీంద్రా' రిసార్ట్

ఏపిలోని గోదావరి నది ఒడ్డున పచ్చని కొబ్బరితోటలు, సుందరమైన బ్యాక్ వాటర్‌లతో చుట్టుకున్న 'క్లబ్ మహీంద్రా' రిసార్ట్ ప్రారంభమయ్యింది. ఈ రిసార్ట్‌లో 100 గదులు ఉన్నాయి. మొదటి దశలో 50 గదులు ప్రారంభమవుతాయి. మిగిలిన 50 గదులు ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం నాటికి ప్రారంభమవుతాయని సమాచారం. మహీంద్రా హాలిడేస్ అండ్ రిసార్ట్స్ ఇండియా లిమిటెడ్ లో ప్రధాన బ్రాండ్ అయిన 'క్లబ్ మహీంద్రా' దాని పోర్ట్‌ఫోలియోలో మూడు కొత్త రిసార్ట్‌లను జోడించినట్లు ప్రకటించింది. బ్రాండ్ విస్తరణలో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లోకి కూడా ప్రవేశించింది. అంతే కాకుండా.. బ్రాండ్ వియత్నాంలోని సైగాన్ ప్రాంతం.. అబుదాబిలో కూడా తన ఉనికిని బలోపేతం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరిలోని దిండి ఆర్వీఆర్.. అద్భుతమైన నదీతీర రిట్రీట్ గంభీరమైన గోదావరి నది వెంబడి ఉంది. పచ్చని కొబ్బరి తోటలు, సుందరమైన బ్యాక్ వాటర్‌లతో చుట్టుముట్టబడిన ఈ రిసార్ట్, కుటుంబం, స్నేహితులతో కాలం గడపడానికి అనువైన ప్రదేశంగా ఉంది.

# జాతీయం – అంతర్జాతీయం

## బెంగాల్‌లో కేంద్రం జోక్యం చేసుకోవాలి



న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ చట్టం నేపథ్యంలో ముర్షీదాబాద్‌లో అల్లర్లను సాకుగా తీసుకుని పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని ఆ రాష్ట్ర గవర్నర్ సివి ఆనందబోస్ కేంద్రానికి నివేదిక పంపించారు. ప్రముఖ ఆంగ్ల పత్రిక 'ది హిందూ'కు లభించిన వివరాల ప్రకారం గవర్నర్ మూడు సిఫారసులు చేశారు. వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి వచ్చిన అనంతరం ముర్షిదాబాద్‌లోని ధులియన్, సంసెర్‌గంజ్ ప్రాంతాల్లో ఏప్రిల్ 11, 12 తేదీల్లో జరిగిన అల్లర్లలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది నిరాశ్రయులయ్యారు. ఈ పరిస్థితిని అదుపు చేయడానికే కాకుండా, చట్టపాలనపై ప్రజలకు విశ్వాసం కలిగించడానికి రాజ్యాంగపరమైన ఎంపికలను పరిగణనలోకి తీసుకోవాలని గవర్నర్ సూచించారు. రాష్ట్ర యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేయడంలో విఫలమైనప్పుడు శాంతిభద్రతలను కాపాడుకోవడానికి కేంద్రప్రభుత్వానికి అధికారం ఇచ్చేలా ఒక సమగ్ర చట్టాన్ని రూపొందించాలని కూడా ఆయన సిఫారసు చేశారు. భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలను నివారించడానికి చర్యలను సూచించడానికి 1952 కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ చట్టం కింద విచారణ కమిషన్‌ను నియమించాలని నివేదికలో పేర్కొన్నారు. అల్లర్ల ప్రభావిత ప్రాంతాల్లో సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్) అవుట్‌పోస్టులను ఏర్పాటు చేయాలని తెలిపారు.

అంతేకాకుండా తన నివేదిక చివరిలో సిఫార్సుగా పేర్కొనకుండా, ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని సూచించే ఆర్టికల్ 356 గురించి గవర్నర్ ప్రస్తావించారు. 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద ఉన్న నిబంధనలు కూడా అలాగే ఉన్నాయి' అని పేర్కొన్నారు.

రాష్ట్ర రాజకీయాలు మతం ఆధారంగా మారాయని, అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పెరుగుతున్న రాజకీయ శత్రుత్వం రెండు ప్రధాన పార్టీలు తమ ఓటింగ్‌ను ఏకీకృతం చేసుకోవడానికి మతపరమైన గుర్తింపును పెంచుకోవడానికి దారితీస్తోందని ఆ నివేదికలో వివరించారు.

ఈ సమస్యలు మతపరమైన ఉద్రిక్తతలను కారణమవుతున్నాయని, రాష్ట్రంలో ద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టడంలో, శాంతిభద్రతలను నిష్పాక్షికంగా అమలు చేయడంలో విఫలమవడంతో ఈ పరిస్థితులు తీవ్రతరమవుతాయని గవర్నర్ పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, సంఘ్ పరివార్ ఒక పథకం ప్రకారం రాష్ట్రంలో అల్లర్లను ప్రేరేపిస్తుండగా, రాష్ట్రపతి పాలన విధించాలని గవర్నర్ నివేదిక పంపించడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## లేబర్ పార్టీ విజయం

### రెండోసారి ప్రధాని పదవి చేపట్టనున్న అల్బనీస్



కాన్‌బెర్రా : ఆస్ట్రేలియా సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌కి చెందిన పాలక మధ్యే వామపక్ష లేబర్ పార్టీ విజయం సాధించింది. దీంతో ప్రధాని ఆంథోని అల్బనీస్ వరుసగా రెండోసారి ప్రధాని పదవి చేపట్టనున్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో సిడ్నీలో మద్దతుదారులను ఉద్దేశించి అల్బనీస్ శనివారంయ విజయోత్సవ ప్రసంగం చేశారు. ఆస్ట్రేలియన్లు మెజారిటీ లేబర్ ప్రభుత్వాన్ని ఎంపిక చేసుకున్నారని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా తీవ్ర అనిశ్చితులు నెలకొన్న వేళ.. ఆస్ట్రేలియన్లు ఆశావాదంతో ప్రవర్తించారని అన్నారు. ప్రతిపక్ష నేత పీటర్ డట్టన్ తన ఓటమిని అంగీకరించారు.

ఈ ఎన్నికల ప్రచారంలో తమ పార్టీ తగిన రీతిలో పని చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇందుకు తాను పూర్తి బాధ్యత స్వీకరిస్తున్నానన్నారు. ప్రధాని అల్బనీస్‌కు అభినందనలు తెలిపారు. 150సీట్లు కలిగిన ప్రతినిధుల సభలో పాలక సెంటర్ లెఫ్ట్ లేబర్ పార్టీకి 82సీట్లు వస్తాయని ఆస్ట్రేలియా ఎన్నికల కమిషన్ అంచనా వేసింది. ఇప్పటివరకు 85.5శాతం ఓట్లు లెక్కింపు పూర్తయింది. ప్రతిపక్ష కన్జర్వేటివ్ సంకీర్ణానికి 37సీట్లు వస్తాయని పేర్కొంది. మైనర్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్ధులకు కలిపి 13సీట్లు గెలుచుకునే అవకాశం వున్నట్లు కనిపిస్తోందని కమిషన్ పేర్కొంది. లేబర్ పార్టీ 76సీట్లు గెలుస్తుందని, ప్రతిపక్ష సంకీర్ణం 36సీట్లు గెలుపొందుతుందని మైనర్ పార్టీలు, స్వతంత్రులు కలిసి 13సీట్లను గెలుచుకుంటారని, తదుపరి పార్లమెంట్‌లో లేబర్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఎన్నికల విశ్లేషకుడు ఆంథోనీ గ్రీన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే పార్లమెంట్‌లో దిగువ సభ అయిన ప్రతినిధుల సభలో పార్టీలకు మెజారిటీ అవసరం. గత ఎన్నికల్లో ఏ పార్టీకి మెజారిటీ రాలేదు. ఎన్నికలు ముగిసిన 17రోజుల తర్వాత కీలకమైన స్వతంత్ర ఎంపీలు లేబర్ పార్టీకి మద్దతునిస్తామని ప్రకటించారు.

## ఇజ్రాయిల్ విమానాశ్రయంపై హౌతీ తిరుగుబాటుదారుల క్షిపణి దాడి

టెల్ అవీవ్ : ఇజ్రాయిల్‌లోని ప్రధాన విమానాశ్రయం టెల్ అవీవ్‌లోని బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఆదివారం ఉదయం క్షిపణి దాడి జరిగింది. యెమెన్‌లో హౌతీ తిరుగుబాటుదారులు ప్రయోగించిన ఈ క్షిపణి విమానాశ్రయం మూడవ టెర్మినల్‌కు కేవలం 75 మీటర్ల దూరంలో పడింది. విమానాశ్రయం యాక్సెస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న తోటలో ఈ క్షిపణి పడింది. దీంతో అక్కడ 25 మీటర్ల లోతైన గొయ్యి ఏర్పడింది. ఈ దాడిలో ఎనిమిది మంది గాయపడ్డారు. విమానాశ్రయంలో కార్యకలాపాలకు దాదాపు గంటసేపు ఆటకం కలిగింది. ప్రయాణికులు భయంతో పరుగులు తీశారు. నాలుగు అంచెల ఇజ్రాయిల్ వాయు రక్షణను దాటుకుని, దేశంలోని అత్యంత సున్నితమైన విమానాశ్రయం పరిసరాల్లో క్షిపణి పడటం ఇజ్రాయిల్ అధికారుల్లో ఆందోళన కలిగిస్తుంది. క్షిపణిని అడ్డుకునేందుకు తాము చేసిన అనేక ప్రయత్నాలు విఫలమయ్యాయని, విమానాశ్రయంలో పడిన తరువాత దట్టమైన పొగలు అలముకున్నాయని ఇజ్రాయిల్ రక్షణ దళాలు (ఐడిఎఫ్) తెలిపాయి. గాజా స్ట్రిప్‌పై సైనిక కార్యకలాపాలను మరింత తీవ్రతరం చేయాలా.. వద్దా.. అనే విషయంపై నిర్ణయం తీసుకోవడానికి ఇజ్రాయిల్ క్యాబినేట్ మంత్రులు ఆదివారం సాయంత్రం సమావేశం కానుండగా ఈ క్షిపణి దాడి జరగడం గమనార్హం. ఈ దాడిపై హౌతీ సైనిక ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ యాహ్యా సారీ ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. ఇజ్రాయిల్ విమానాశ్రయంపై తమ బృందం హైపర్‌సోనిక్ బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిందని తెలిపారు.



## వెంటనే జనగణన షెడ్యూలు ప్రకటించాలి

న్యూఢిల్లీ : పహల్గాంలో 26 మంది అమాయకుల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రదాడిని సిపిఐ (ఎం) పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. ఈ దాడికి భద్రతా వైఫల్యమే కారణమని విమర్శించింది. హంతకులను శిక్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. పాక్‌పై సైనిక చర్య విషయంలో ఆచితూచి వ్యవహరించాలని కోరింది. జనగణన షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేసింది. వక్ఫ్ చట్టం వచ్చిన తర్వాత మైనారిటీలపై దాడులు పెరిగాయని, ముస్లింల ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. గవర్నర్ల అధికారాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ఆలోచనను తప్పుపట్టింది. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేసింది. అమెరికా విధించిన సుంకాల విషయంలో భారత ప్రభుత్వం అనుసరి స్తున్న లొంగుబాటు వైఖరిని ఎండగట్టింది. వాణిజ్య చర్చల సందర్భంగా అమెరికా విధించే షరతులకు తలొగ్గవద్దని హితవు పలికింది. బీహార్ శాసనసభ ఎన్నికలకు సన్నాహకంగా మహాగట్‌బంధన్ భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరుపుతున్నామని తెలిపింది. సిపిఐ (ఎం) పొలిట్‌బ్యూరో శనివారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఆ వివరాలతో ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేసింది. 26 మంది పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న పహల్గాం ఉగ్రదాడిని పొలిట్‌బ్యూరో ఖండించింది. మృతుల కుటుంబాలకు సంతాప సూచకంగా నిమిషం పాటు మౌనం పాటించింది.

## భారత నౌకలను నిషేధించిన పాకిస్థాన్

పహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. పాకిస్థాన్‌పై భారత్ తాజాగా విధించిన కఠిన ఆంక్షలకు ప్రతిగా ఇస్లామాబాద్ కూడా కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఓడరేవుల్లోకి భారత జెండా కలిగిన నౌకల (ఇండియన్ ఫ్లాగ్ క్యారియర్స్) ప్రవేశాన్ని నిషేధిస్తున్నట్లు పాకిస్థాన్ తాజాగా ప్రకటించింది. పహల్గామ్ దాడిలో పర్యాటకులు సహా 26 మంది మరణించిన ఘటన నేపథ్యంలో ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీనికి అనుగుణంగా జాతీయ భద్రత, ప్రజా విధానాలను దృష్టిలో ఉంచుకొని పాకిస్థాన్ నుంచి ప్రత్యక్షంగా గానీ, ఇతర దేశాల ద్వారా గానీ వచ్చే అన్ని రకాల వస్తువుల దిగుమతిని తక్షణమే నిషేధిస్తున్నట్లు భారత్ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. 2019 పుల్వామా దాడి తర్వాత పాక్ వస్తువులపై 200 శాతం దిగుమతి సుంకం విధించినప్పటికీ, తాజా నిర్ణయంతో పూర్తి నిషేధం అమల్లోకి వచ్చింది. దీంతో పాటు, పాకిస్థాన్ నౌకలు భారత ఓడరేవుల్లోకి ప్రవేశించడాన్ని నిషేధించిన భారత్.. తమ నౌకలు పాక్ ఓడరేవులకు వెళ్లడాన్ని కూడా నిషేధించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) తెలిపింది. ఇరు దేశాల మధ్య వాయు, భూ మార్గాల ద్వారా జరిగే మెయిల్, పార్సిళ్ల మార్పిడిని కూడా భారత్ నిలిపివేసింది. భారత్ ఈ చర్యలు ప్రకటించిన కొన్ని గంటల్లోనే పాకిస్థాన్ స్పందించింది. తమ సముద్ర సార్వభౌమాధికారం, ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ భద్రతను కాపాడుకునేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నామని పాకిస్థాన్ మారిటైమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పోర్ట్స్ అండ్ షిప్పింగ్ వింగ్ జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు పాకిస్థాన్ వార్తాపత్రిక 'డాన్' నివేదించింది. "భారత జెండా కలిగిన నౌకలు పాకిస్థానీ ఓడరేవులకు రావడాన్ని నిషేధిస్తున్నాం.

అలాగే పాకిస్థాన్ జెండా కలిగిన నౌకలు భారత ఓడరేవులకు వెళ్లవు. ఏదైనా మినహాయింపు అవసరమైతే, కేసును బట్టి పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం" అని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసినట్లు డాన్ తెలిపింది.

## రష్యాకు వెళ్లనున్న చైనా అధినేత జిన్‌పింగ్



బీజింగ్ : అంతర్జాతీయ స్థాయిలో అత్యంత కీలక పరిణామం చోటుచేసుకొంటోంది. చైనా అగ్రనేత జి జింపింగ్ ఈ నెల 7 వ తేదీ నుంచి 10 వ తేదీవరకూ రష్యాలో పర్యటిస్తారు. రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్‌తో పలు కీలక విషయాలపై చర్చిస్తారని రెండు దేశాల అధికారులు వేర్వేరుగా ఆదివారం తెలిపారు. మాస్కోలో జరిగే రష్యా విక్టరీ డే పరేడ్ లో చైనా అధినేత ముఖ్య అతిధిగా పాల్గొంటారు. అంతర్జాతీయ ,ప్రాంతీయ విషయాలు , ప్రత్యేకించి ఉక్రెయిన్ రష్యా యుద్ధం, అమెరికా టారిఫ్ బెదిరింపుల మధ్యలో ప్రపంచ అగ్రనేతల భేటీ జరుగుతుంది. గతంలో చైనా అధినేత జి బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు 2024 అక్టోబర్‌లో రష్యా వెళ్లారు. తరువాత ఆయన రష్యాకు వెళ్లడం ఇదే మొదటిసారి. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష పీఠంపైకి వచ్చిన తరువాత చైనా నేత రష్యాలో పర్యటించేందుకు వెళ్లడం ఇదే తొలిసారి. పుతిన్‌తోచైనా అధినేత అత్యంత వ్యూహాత్మక సంప్రదింపులు జరుపుతారని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి తెలిపారు. రష్యా విజయోత్సవ సభకు ప్రపంచ నేతలు పలువురు హాజరు కానున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి కూడా ఆహ్వానం అందింది. అయితే ప్రధానికి బదులు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విక్టరీ డేకు వెళ్లుతారు. అయితే కవాతు ఉత్సవానికి ఆయన హాజరు కాబోరు. ఆయన బదులుగా రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ భారతదేశం తరపున కార్యక్రమానికి హాజరవుతారని అధికారులు తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీపై అప్పటి సోవియట్ యూనియన్ విజయం సాధించిన సందర్భాన్ని విక్టరీ డేగా నిర్వహిస్తారు. అంతర్జాతీయ స్థాయిలో పలు దేశాలపై , ప్రత్యేకించి చైనాపై ట్రంప్ సుంకాల కత్తి వేలాడుతోంది. ఇరు దేశాల మధ్య పరస్పరం విపరీత స్థాయిలో టారిఫ్‌లు విధింపు జరుగుతూ పోతోంది. దీనితో దిగజారుతున్న అంతర్జాతీయ వాణిజ్య వ్యాపార రంగ పరిణామాల మధ్య రష్యా చైనా మధ్య చర్చలు కీలక మైలురాయి అవుతాయని విశ్లేషిస్తున్నారు.

## భారత్ అలర్ట్‌తో కొలంబో ఎయిర్‌పోర్టులో విస్తృత తనిఖీలు

కొలంబో : చెన్నై నుండి ఇక్కడకు వచ్చిన విమానానికి సంబంధించి శనివారం కొలంబో ఎయిర్‌పోర్టులో విస్తృతమైన భద్రతా తనిఖీలు జరిగాయి. పహల్గాం దాడితో సంబంధమున్న అనుమానితుడు చెన్నై నుండి కొలంబో వెళ్లే విమానం ఎక్కి వుండొచ్చునని అనుమానిస్తున్నట్లు భారత అధికారుల నుండి సమాచారం అందడంతో ఈ సోదాలు నిర్వహించినట్లు శ్రీలంక పోలీసులు తెలిపారు. మొత్తంగా ప్రయాణికులందరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు చెప్పారు. భారత అధికారులు ఇచ్చిన గుర్తింపుతో సరిపోలే వారు ఎవరూ కనిపించలేదని శ్రీలంక ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. చెన్నై నుండి ఉదయం 11.59 గంటలకు కొలంబో చేరుకున్న యుఎల్ 122 విమానంలో సమగ్ర భద్రతా సోదాలు జరిగాయని శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది.

చెన్నై ఏరియా కంట్రోల్ సెంటర్ తమను అలర్ట్ చేయడంతో స్థానిక అధికారులతో కలిసి తనిఖీలు చేపట్టామని తెలిపింది. అనుమానించదగ్గ వ్యక్తులెవరూ లేకపోవడంతో తదుపరి కార్యకలాపాలకు అనుమతి ఇచ్చినట్లు పేర్కొంది.



## ఉన్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల కొరత

న్యూఢిల్లీ : దేశ ప్రజల హక్కులను పరిరక్షించాల్సిన న్యాయవ్యవస్థ కొలువుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కేసులను పరిష్కరించేందుకు తగినంత మంది న్యాయమూర్తులు లేకపోవడంతో పెండింగ్ కేసులు ఎక్కడికక్కడే పేరుకుపోతున్నాయి. ప్రత్యేకించి ఉన్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల కొరత మరింత తీవ్రంగా ఉంది. న్యాయ శాఖ తాజా డేటా ప్రకారం, దేశంలో మొత్తం 25 హైకోర్టులు ఉండగా..వీటిలో 1,114 న్యాయమూర్తులు నియమించాల్సివుండగా ప్రస్తుతం 769 మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. ఇంకా 345 పోస్టులు అంటే 30 శాతం కంటే ఎక్కువ ఖాళీగా ఉన్నాయి. ఖాళీల కారణంగా దేశవ్యాప్తంగా అన్ని హైకోర్టుల్లో కలిపి 62,96,798 కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. దేశ రాజధాని నగరమైన న్యూఢిల్లీ వంటి అత్యంత కీలకమైన చోట కూడా అక్కడి హైకోర్టులో న్యాయమూర్తుల కొరత తీవ్రస్థాయిలో ఉంది. గత వారం ఢిల్లీ హైకోర్టు తన రోజువారీ కేసు జాబితాలో అన్ని కేసులను న్యాయమూర్తుల కొరత కారణంగా విచారణ చేపట్టలేకపోయింది. ఇది న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న వ్యవస్థాగత సవాళ్లను గుర్తు చేస్తోంది. విదేశాలకు వెళ్లడానికి అనుమతి కోరుతూ మోసం, ఫోర్జరీ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తి చేసిన సాధారణ దరఖాస్తు విచారణ సందర్భంగా ఈ పరిశీలన వచ్చింది. ఢిల్లీ హైకోర్టుకు 60 జడ్జి పోస్టులు మంజూరైతే, 36 మంది న్యాయమూర్తులతో మాత్రమే పనిచేస్తుంది. దాదాపు 40 శాతం న్యాయ మూర్తి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఢిల్లీ ఉన్నత న్యాయస్థానంలోనే ఏకంగా 1,34,090 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అత్యధిక సంఖ్యలో ఖాళీలతో అలహాబాద్ హైకోర్టు నిలిచింది. ఇక్కడ 160 పోస్టులు ఉండగా 81 ఖాళీగా ఉన్నాయి. ఈ కోర్టులో 11,76,229 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పంజాబ్, హర్యానా హైకోర్టులో 85 పోస్టులకు 32 ఖాళీలున్నాయి. సిక్కిం, మేఘాలయ హైకోర్టులు మాత్రమే ఖాళీలను నివేదించాయి. పార్లమెంటులో న్యాయమంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ వెల్లడించిన వివరాల ప్రకారం.. 150 మంది హైకోర్టు న్యాయమూర్తుల నియామక ప్రతిపాదనలు ప్రస్తుతం ప్రభుత్వం, సుప్రీంకోర్టు కొలీజియం మధ్య వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. మరో 205 ఖాళీల కోసం, సంబంధిత హైకోర్టు కొలీజియంల నుంచి ప్రతిపాదనలు అందాల్సివుంది. 'ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025' నివేదిక ప్రకారం.. 2020 , 2024 మధ్య భారత కోర్టులలో పెండింగ్ కేసులు దాదాపు 20 శాతం పెరిగాయి. 'జనాభా ఆధారంగా భారతదేశం సగటున 18.7 లక్షల మందికి ఒక హైకోర్టు న్యాయమూర్తి' ఉన్నట్లు నివేదికలో విశ్లేషించారు. 2024 చివరి నాటికి, సిక్కిం, త్రిపుర , మేఘాలయ మినహా చాలా హైకోర్టులలో న్యాయమూర్తులు ఒక్కొక్కటి వెయ్యి కేసులను విచారణ చేపట్టాయి.

## భారత్ పై అణ్వాయుధాలతో విరుచుకుపడతాం



పహల్గామ్ ఉగ్రవాద దాడి అనంతరం భారత ప్రభుత్వం వరుస సమావేశాలు నిర్వహించి బాధ్యులకు తగిన బుద్ధి చెప్పాలని నిర్ణయించింది. ఈ దాడిలో పాక్ హస్తం ఉందని.. దాయాది దేశంతో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకుంది. ఈ విషయంలో మోడీ సర్కార్.. భారత ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. దీంతో ఏ క్షణమైనా భారత్ దాడి చేసే అవకాశం ఉందని.. ఇప్పటికే సరిహద్దు ప్రాంతాలకు భారీగా సైన్యాన్ని, యుద్ధ విమానాలను దింపింది. అయితే, దాడి జరిగినప్పటి నుంచి భారత్ నిశబ్దంగా ఉండటంతో.. ఏదో జరుగుతుందని పాక్ ఆందోళనలో ఉంది. ఈ క్రమంలో పాకిస్తాన్.. బెదిరింపులు, కవ్వింపు చర్యలకు దిగుతోంది. ఇప్పటికే, సింధు జలాలను మళ్లించేందుకు భారత్ చేపట్టే ఏ నిర్మాణమైనా ధ్వంసం చేస్తామని పాక్ మంత్రి బెదిరింపు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా పాకిస్తాన్ రాయబారి ముహమ్మద్ ఖలీద్ జమాలీ కూడా.. భారత్ పై అణ్వాయుధాలతో విరుచుకుపడతామని బెదిరించే ప్రయత్నం చేశారు. రష్యాలో ఓ ఇంటర్వ్యూ సందర్భంగా ఖలీద్ మాట్లాడుతూ.. భారత్, తమ దేశంపై సైనిక చర్య ప్రారంభిస్తే.. పాక్ అణ్వాయుధాలను దాడి చేస్తుందని చెప్పాడు. "భారత ఉన్మాద మీడియా, ఆ వైపు నుండి వస్తున్న బాధ్యతారహిత ప్రకటనలు మమ్మల్ని తప్పనిసరిగా స్పందించేలా చేస్తున్నాయి. ఇటీవల లీకైన పత్రాల్లో భారత్, పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలపై దాడి చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. తమ దేశంపై దాడి జరగబోతోందని.. ఒకవేళ భారత్, యుద్ధానికి వస్తే.. పాక్ అణ్వాయుధాలతో సహా పూర్తి శక్తిని ప్రయోగిస్తుంది" అని ఖలీద్ బెదిరించే ప్రయత్నం చేశాడు.

## సిబిఎస్ఇ ఫలితాల తేదీ ఇంకా ఖరారు చేయలేదు

న్యూఢిల్లీ : సిబిఎస్ఇ 10, 12వ తరగతి ఫలితాల కోసం దేశ వ్యాప్తంగా దాదాపు 42లక్షల మందికి పైగా విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. అయితే ఈ నెల 6న ఉదయం 11గంటలకు సిబిఎస్ఇ 10, 12వ తరగతి ఫలితాలు విడుదల చేస్తున్నట్లు బోర్డు పేరిట ఒక సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుంది. దీనిన్ని సిబిఎస్ఇ ఖండించింది. ఆ లేఖ నకిలీదని, దాన్ని తాము విడుదల చేయలేదని సిబిఎస్ఇ స్పష్టం చేసింది. బోర్డు ఫలితాల విడుదలకు సంబంధించి అధికారిక ప్రకటన ఏదీ తాము విడుదల చేయలేదని బోర్డు తేల్చి చెప్పింది. ధ్రువీకరణ కాని వార్తల్ని షేర్ చేయవద్దని, సరైన సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థులను కోరింది. మన దేశంలో 7,842 కేంద్రాలు, మరో 26 దేశాల్లో నిర్వహించిన సిబిఎస్ఇ 10, 12వ తరగతి పరీక్షలకు దాదాపు 42లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 24.12 లక్షల మంది పదో తరగతి పరీక్షలు, 17.88లక్షల మంది 12వ తరగతి పరీక్షలు రాశారు. ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 4 మధ్య సీబీఎస్ఈ 10, 12వ తరగతి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## ఉక్రెయిన్‌పై అణుబాంబుల అవసరం లేదు

ఉక్రెయిన్‌పై రష్యా అణ్వాయుధాల ప్రయోగానికి దిగుతుందనే వార్తలను రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ తోసిపుచ్చారు . జాతిని ఉద్దేశించి ఆదివారం ఆయన ప్రసార సాధనాల ద్వారా ప్రసంగించారు. ఉక్రెయిన్‌తో ఇప్పటి ఘర్షణల దశలో ఆ దేశంపై అణ్వాయుధాలతో విరుచుకుపడే ప్రశ్నే ఉత్పన్నం కాదని, ఇప్పటివరకూ ఈ విషయం ప్రస్తావనకు రాలేదు. ఇక ముందు కూడా రాదనే భావిస్తున్నట్లు వివరించారు. మరీ అతి అసాధారణ బలప్రయోగానికి దిగకుండానే ఉక్రెయిన్‌ను రష్యా దారికి తీసుకురాగలదు. అణ్వాయుధాల వరకూ తాము వెళ్లాల్సిన అవసరం ఉండదని, , అనవసరం అయిన చోట అతి వ్యవహారం అనుచితం అవుతుందన్నారు. గత నవంబర్‌లో రష్యా అధ్యక్షులు పుతిన్ దేశానికి సంబంధించిన అణ్వాయుధ వాడక కట్టుబాట్లకు తగు సవరణలు చేశారు. దేశాధ్యక్షులదే వీటిపై సర్వం సహాధికారం ఉండేలా నిర్ధిష్టమైన నిబంధనలు అమలులోకి తెచ్చారు. ఈ క్రమంలో పుతిన్ క్షణంలో అయినా ఉక్రెయిన్‌పై అణ్వాయుధాల దాడికి పురమాయిస్తారనే విమర్శలు తలెత్తాయి.

# చక్కని ఆరోగ్యం



## ప్రతిరోజూ ఎండుద్రాక్ష తింటున్నారా..?

ద్రాక్షలో రెండు రకాలు ఉంటాయి. ఎండబెట్టిన ద్రాక్ష, పచ్చి ద్రాక్ష.. ఈ రెండు ఆరోగ్యానికి చాలా మంచివని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కానీ ఎండుద్రాక్షలో పోషకాలు కాస్త ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే వీటిని ప్రస్తుతం చాలా మంది రాత్రిపూట నీళ్లలో నానబెట్టి ఉదయమే పరగడుపున తీసుకుంటూ ఉన్నారు. దీనివల్ల చర్మానికి, జుట్టుకు చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఎండుద్రాక్షలో పొటాషియం, భాస్వరం, కాల్షియం, ఫైబర్ అధికంగా ఉంటుంది. విటమిన్ ఎ, బీటా కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. విటమిన్ బి కాంప్లెక్స్ రక్త పరిమాణాన్ని పెంచుతుంది, ఎండుద్రాక్షలో ఉండే ఫైబర్ కడుపులో గ్యాస్, ఆమ్లత్వం తగ్గిస్తుంది. ఎండుద్రాక్షలోని పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. దీనిలోని విటమిన్ ఎ కంటి చూపును మెరుగుపరుస్తుంది. శారీరకంగా బలహీనంగా ఉన్నవారు ఎండుద్రాక్ష తినాలి. ఎండుద్రాక్ష పోషక విలువల పరంగా చాలా గొప్పది. ఎండుద్రాక్షలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని రోజూ నానబెట్టి తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు మరింతగా పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. రక్తహీనతను నివారించడం ఎండుద్రాక్షలో పెద్ద మొత్తంలో ఐరన్ లభిస్తుంది. దీని వినియోగం హిమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. శరీరంలో రక్త లోపం ఉండదు. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే ఎండు ద్రాక్షను తీసుకోవాలి. అంతేకాదు..ఎండుద్రాక్ష గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎండుద్రాక్షలో పొటాషియం పుష్కలంగా లభిస్తుంది. ఇది రక్తపోటును మెయింటెన్ చేయడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. తద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

# నెలరోజుల పాటు ఉదయాన్నే

## ఖాళీ కడుపుతో ఈ ఆకులు తింటే..!



పుదీనా ఆకులలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో నాలుగైదు పుదీనా ఆకులు నమిలితే లెక్కలేన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. పుదీనా ఆకులలో యాంటీఆక్సిడెంట్లు, ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉంటాయి. వాటిలో విటమిన్ ఎ, విటమిన్ సి మరియు బి-కాంప్లెక్స్, భాస్వరం, కాల్షియం, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. పుదీనా ఇనుము, పొటాషియం, మాంగనీస్ గొప్ప వనరులలో ఒకటి. వీటన్నింటితో పాటు ఈ ఆకులలో తక్కువ కేలరీలు, తక్కువ మొత్తంలో ప్రోటీన్, కొవ్వు ఉంటాయి. పుదీనా జీర్ణ సంబంధిత సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అజీర్ణం, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పుదీనా ఆకులతో చేసే వైద్యం ఉపశమనం కలిగిస్తుంది. పుదీనాలో ఉండే మెంథాల్ అనే సమ్మేళనం కడుపులోని కండరాలను సడలించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే, భోజనం తర్వాత ఒక కప్పు పుదీనా టీ తాగితే ఆహారం తేలికగా జీర్ణమవుతుంది. కడుపులో అసౌకర్యం తగ్గుతుంది. వికారం, వాంతులు వంటి సమస్యలను కూడా పుదీనా తగ్గిస్తుంది. బస్సు, కార్లు వంటి ప్రయాణాల్లో వికారంగా అనిపించేవారు పుదీనా ఆకులను నమలడం లేదా పుదీనా టీ తాగడం మంచిది. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి శ్వాసకోశ సమస్యలకు పుదీనా ఒక సహజ ఔషధంలా పనిచేస్తుంది. పుదీనాలో ఉండే మెంథాల్ ముక్కు దిబ్బడను తగ్గిస్తుంది, శ్వాసనాళాలను తెరిచి, శ్వాస తీసుకోవడాన్ని సులభతరం చేస్తుంది. ఆస్తమాతో బాధపడేవారికి కూడా పుదీనా ఉపశమనం కలిగిస్తుంది. పుదీనా ఆకుల ఆవిరి పీల్చడం లేదా పుదీనా నూనెను ఛాతీకి, వీపుకు రాయడం వల్ల శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. పుదీనా సువాసన మనస్సుకు ప్రశాంతతను కలిగిస్తుంది. పుదీనా వాసన పీల్చడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి, మానసిక స్థితి మెరుగుపడుతుంది. ఒత్తిడితో కూడిన రోజు తర్వాత పుదీనా టీ తాగితే లేదా పుదీనా నూనెతో మర్దన చేసుకుంటే మీరు రిలాక్స్ అవుతారు. పుదీనా నూనెను అరోమాథెరపీలో ఉపయోగిస్తారు. పుదీనా జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. ఇది కొవ్వును కరిగించడంలో, బరువు తగ్గడంలో ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారు తమ రోజు ఆహారంలో పుదీనాను తప్పక చేర్చుకోవాలని చెబుతున్నారు. నోటి దుర్వాసనతో బాధపడేవారు పుదీనా ఆకులు తింటే మంచి ఫలితం ఉంటుంది. అంతేకాదు. పుదీనా ఆకులు తినడం వల్ల నోటి పూత వచ్చే అవకాశాలు తగ్గుతాయి. చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి.. ప్రకాశవంతంగా మారుతుంది. పుదీనాలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మపు చికాకును తగ్గిస్తాయి. మొటిమలు, మంట, దురద వంటి చర్మ సమస్యలకు పుదీనా ఉపశమనం కలిగిస్తుంది. పుదీనాను ఫేస్ ప్యాక్‌లలో, టోనర్‌లలో ఉపయోగిస్తారు.



## ఈ పండును తినడం అస్సలు మిస్సవ్వకండి..

పియర్స్ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా కలిగి ఉంటుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది, గుండె ఆరోగ్యంగా ఉంటుంది. వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచేందుకు ఇది అద్భుతంగా పనిచేస్తుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఎంపిక. పియర్స్ పండు ఇది పోషకాలు అధికంగా కలిగిన పండు. శరీరానికి అవసరమైన అనేక విటమిన్లు, ఖనిజాలు పియర్స్‌లో సులభంగా లభిస్తాయి. ఫైబర్, విటమిన్ సి, విటమిన్ కె, పొటాషియం, కాపర్ వంటి ముఖ్యమైన పోషకాలు ఇందులో పుష్కలంగా ఉంటాయి. పియర్స్‌ను తరచూ ఆహారంలో చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఈ పండులో ఉండే విటమిన్ సి శరీర కణాలకు రక్షణను అందిస్తుంది. వాతావరణ మార్పులు వల్ల వచ్చే జలుబు, జ్వరం వంటి సమస్యలను ఎదుర్కొనగల శక్తి పెరుగుతుంది. వైరల్ అటాక్‌లను నిరోధించడంలో సహాయపడుతుంది. పియర్స్‌లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణక్రియను నియంత్రణలో ఉంచుతుంది. పేగుల లోపల పదార్థాలు సాఫీగా కదిలేందుకు తోడ్పడుతుంది. మలబద్ధకం, పొట్టలో ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థకు బలం చేకూరుతుంది. ఈ పండులో ఫ్లేవనాయిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల శరీరంలోని మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక ఇన్ఫ్లమేషన్ ఉన్నవారికి ఇది సహజ చికిత్సగా పని చేస్తుంది. గుండెకు సంబంధించిన రుగ్మతలు, అధిక రక్తపోటు వంటి సమస్యలకు పియర్స్ మంచి నివారణ. రోజూ తినే అలవాటు వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.వేసవిలో శరీరానికి తేమ తగ్గిపోవడం సహజం. ఇలాంటి సమయంలో పియర్స్ లాంటి నీటి శాతం అధికంగా ఉన్న పండ్లు ఉపశమనంగా మారతాయి. ఇది శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. చర్మానికి నలుపు తగ్గి ప్రకాశవంతంగా మారుతుంది. నీటి లోపం వల్ల వచ్చే అలసట, మానసిక అలజడి కూడా తగ్గుతుంది. పియర్స్‌లోని ఫైబర్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.

పేగులలో ఉన్న బైల్ యాసిడ్స్‌ను శోషించి వాటిని మలంతో కలిసి శరీరంలో నుంచి బయటకు పంపిస్తుంది. ఫలితంగా కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె సంబంధిత సమస్యలకు ఈ పండు సహజంగా రక్షణగా మారుతుంది.

# నిద్ర మంచిగా పట్టాలంటే..

## రాత్రిపూట ఇవి రెండు తిని పడుకోండి..!

రాత్రిపూట భోజనం తర్వాత యాలకులు తినడం ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు గ్యాస్, ఉబ్బరం, గుండెల్లో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. నోటికి రుచి కోసం మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతత, మంచి నిద్ర కోసం కూడా ఇది ఉపయోగపడుతుంది. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం ఒక మంచి అలవాటు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. ఇది కేవలం రుచికే కాదు.. ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. యాలకులు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. భోజనం తిన్న తర్వాత గ్యాస్, ఉబ్బరం లేదా గుండెల్లో మంట వస్తే యాలకులు వాటిని తగ్గించడంలో సహాయపడతాయి. యాలకులు రాత్రిపూట తిన్నప్పుడు మన శరీరానికి హాయిగా ఉంటుంది. ఇది మానసిక ప్రశాంతతనిచ్చేలా సహాయపడుతుంది. జీర్ణక్రియ సజావుగా



జరిగితే శరీరానికి అలసట తగ్గుతుంది. దీని వల్ల మంచి నిద్ర కూడా వస్తుంది.

తాజా యాలకుల గింజలు నమిలితే శ్వాస సులభంగా మారుతుంది. దీనిలో ఉండే సహజ యాంటీ బాక్టీరియల్ లక్షణాలు నోటిలో ఉన్న దుర్వాసన కలిగించే క్రిములను తగ్గించడంలో సహాయపడతాయి. అందుకే చాలా మంది భోజనం తర్వాత యాలకులు తినటం ఇష్టపడతారు. యాలకులు శ్వాస సంబంధిత సమస్యలకు కూడా మేలు చేస్తాయి. దీనిని నమిలినప్పుడు శ్లేష్మం బయటకు రావడానికి అవకాశం కలుగుతుంది. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యలు తక్కువ అవుతాయి. శ్వాస సౌకర్యంగా ఉండేలా చేస్తుంది. యాలకులు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది శరీరానికి అవసరమైన సమతౌల్యాన్ని ఇచ్చేలా పనిచేస్తుంది. దీని వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగవుతుంది. దీంతో శరీరంలోని విషాలు సులభంగా బయటపడతాయి. యాలకుల వాసన చాలా మందిని రిలాక్స్ చేస్తుంది. అరోమాథెరపీలో ఇది విరామాన్ని కలిగించేందుకు ఉపయోగపడుతుంది. దీనివల్ల మానసిక శాంతి లభిస్తుంది. రోజంతా పని చేసిన తర్వాత మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ఇది సహాయపడుతుంది. ప్రతి రోజు రాత్రి భోజనం తర్వాత రెండు యాలకుల గింజలు నమిలితే చాలు. ఇది శరీరానికి తేలికగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పెద్దలు, పిల్లలు అందరూ ఈ అలవాటును చేసుకోవచ్చు. ఇలా రోజూ రాత్రిపూట యాలకులు తినడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ పండు తింటే..!

కొన్ని సాధారణ అలవాట్లు మన ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయి. వాటిలో ముఖ్యమైనది ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయిని తీసుకోవడం. రాత్రంతా శరీరం జీవక్రియల ద్వారా ఏర్పడిన మలినాలను తొలగించడానికి సిద్ధంగా ఉంటుంది. ఈ సమయంలో బొప్పాయి తినడం ఒక అద్భుతమైన అలవాటు. బొప్పాయిలో అధికంగా ఉండే నీటి శాతం శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. అంతేకాకుండా ఇందులో ఉండే పపైన్ అనే ప్రత్యేకమైన ఎంజైమ్ జీర్ణక్రియను ఉత్తేజపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సాఫీగా పనిచేస్తుంది. పపైన్ ఎంజైమ్ ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. తద్వారా ప్రేగు కదలికలు మెరుగుపడి వ్యర్థాలు తేలికగా బయటకు వెళ్ళిపోతాయి. ఇది శరీరం సహజమైన శుద్ధి ప్రక్రియకు తోడ్పడుతుంది. రోజంతా శక్తివంతంగా ఉండటానికి సహాయపడుతుంది. భోజనం చేసిన తర్వాత కడుపు ఉబ్బరంగా అనిపించడం లేదా బరువుగా ఉండటం వంటి సమస్యలతో మీరు ఇబ్బంది పడుతుంటే, బొప్పాయిని తీసుకోవడం వల్ల మంచి ఉపశమనం లభిస్తుంది. బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ మనం తీసుకున్న ఆహారంలోని ప్రోటీన్‌లను సులభంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. దీని ఫలితంగా ఆహారం తేలికగా జీర్ణమవుతుంది. కడుపులో అసౌకర్యం తగ్గుతుంది. అంతేకాకుండా రోజును బొప్పాయితో ప్రారంభించడం వల్ల మలబద్ధకం, అసిడిటీ వంటి సమస్యలను



తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో బొప్పాయిని తీసుకోవడం జీర్ణవ్యవస్థను శుభ్రపరచడానికి, ఆరోగ్యంగా ఉంచడానికి తోడ్పడుతుంది. బొప్పాయి చర్మానికి కావలసిన అనేక పోషకాలను కలిగి ఉంది. విటమిన్ సి, బీటా కెరోటిన్, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు బొప్పాయిలో పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మెరుగు పరచడంలో సహాయపడతాయి. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. దీర్ఘకాలంలో చర్మం మెరిసేలా తయారవుతుంది. బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఒక్కసారి తినడం వల్ల రోజుకు అవసరమైన విటమిన్ సి మోతాదుకు మించిన శాతం లభిస్తుంది. ఇది శరీరాన్ని వ్యాధుల నుంచి కాపాడుతుంది. అనారోగ్యాలు ఎక్కువగా ఉన్నా కూడా మీరు ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతుంది. బొప్పాయి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఫోలేట్, పొటాషియం, ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలు ఇందులో ఉండటం వల్ల రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా బొప్పాయిలో ఉండే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని మంటను తగ్గించడమే కాకుండా కాలేయానికి కూడా శక్తినిస్తాయి. ఒకవేళ మీకు తరచుగా అలసటగా అనిపిస్తే బొప్పాయిని తీసుకోవడం ఒక సహజమైన, ప్రభావవంతమైన పరిష్కారంగా పనిచేస్తుంది. తక్షణ శక్తిని అందించి మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచుతుంది. బొప్పాయి తీపిగా ఉన్నా గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచదు. దీని వల్ల ఎక్కువసేపు తిన్నట్లే అనిపిస్తుంది. మధ్యాహ్నం ఆకలి ఎక్కువగా ఉన్నప్పుడు బొప్పాయిని తినడం వల్ల తక్షణమే ఆకలి తగ్గి తినాలనే కోరిక తగ్గుతుంది. ప్రతి పండును ఖాళీ కడుపుతో తినడం మంచిది కాదు.

బొప్పాయి మృదువుగా ఉండడం వల్ల ఇది సులభంగా జీర్ణమవుతుంది.

# జబ్బులన్నీ పారిపోవాలంటే.. ఈ టీ తాగాల్సిందే..!


లవంగంతో చేసిన టీ ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు శరీరాన్ని లోపల నుంచి బలంగా మారుస్తుంది. జలుబు, దగ్గు వంటి సమస్యల నుండి ఉపశమనం ఇస్తుంది. నోటి దుర్వాసన, శ్వాస సమస్యలు తగ్గుతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. లవంగం అనేది ప్రతి ఇంట్లో నిత్యం కనిపించే ఒక సాధారణ మసాలా ద్రవ్యమే అయినా.. దీని వల్ల కలిగే ఆరోగ్య లాభాలు విశేషమైనవే. చిన్నదైన ఈ లవంగం శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తూ లోపల నుంచి శక్తివంతంగా మార్చే శక్తి కలిగి ఉంటుంది. లవంగంలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తుడిచిపెట్టే శక్తిని కలిగి ఉంటాయి. ఫలితంగా కణజాలం మెరుగవుతుంది, శరీరం బలపడుతుంది. నిత్యం జబ్బులు రాకుండా ఉండేందుకు సహాయపడుతుంది. జీర్ణ సమస్యలు తరచూ వస్తే ఉదయాన్నే ఖాళీ కడుపుతో లేదా భోజనానంతరం లవంగంతో తయారు చేసిన టీ త్రాగడం మంచిది. ఈ టీ జీర్ణ ప్రక్రియను చక్కబెట్టే పనిలో కీలక పాత్ర పోషిస్తుంది. జీర్ణఎంజైముల ఉత్పత్తిని పెంచడంతో పాటు ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. కడుపులో అసౌకర్యం, నొప్పులు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోజనం తర్వాత తిమ్మిరి, గ్యాస్ వంటి ఇబ్బందులు కలిగే వారికి లవంగం టీ బాగా ఉపయోగపడుతుంది. ఇది సహజంగా జీర్ణాశయాన్ని శుభ్రపరచడంతో పాటు శరీరానికి తేలికపరచే పని చేస్తుంది. అందువల్ల అలసట తగ్గిపోతుంది, శక్తి పెరుగుతుంది. శీతాకాలంలో, వాతావరణ మార్పుల సమయంలో జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అప్పుడు రోగనిరోధక శక్తిని పెంచాల్సిన అవసరం ఉంటుంది. లవంగంలో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు శరీరాన్ని రక్షించే పనిలో కీలకంగా పనిచేస్తాయి. వైరస్‌లను అడ్డుకుంటాయి,

ఇన్ఫెక్షన్ల ప్రభావాన్ని తగ్గిస్తాయి. గొంతులో నొప్పి ఉన్నప్పుడు లేదా శ్లేష్మం వల్ల శ్వాస సరిగా జరగకపోతే వేడి వేడి లవంగం టీ త్రాగితే వెంటనే ఉపశమనం కలుగుతుంది. ఇది శ్వాస మార్గాలను స్వేచ్ఛగా మారుస్తుంది. గొంతు నొప్పి తగ్గిపోతుంది, శ్వాస సులభతరం అవుతుంది. నోటి ఆరోగ్యానికి కూడా ఇది బాగా ఉపయోగపడుతుంది. నోటి దుర్వాసన, చిగుళ్ల సమస్యలు లాంటివి చాలా మందికి తరచూ కలుగుతూ ఉంటాయి.

# సినిమా

## ఎట్టకేలకి నితిన్ తమ్ముడు రిలీజ్‌పై క్లారిటీ వచ్చేసింది

నితిన్ ఒకప్పుడు వరుస సినిమాలతో ప్రేక్షకులని ఎంతగా అలరించే వారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన సినిమాలు కూడా మంచి హిట్స్ అయ్యేవి. కాని ఈ మధ్య ఆయన చేసిన ప్రయోగాలు ఫలించడం లేదు. నితిన్ కెరీర్ లో ఫ్లాప్స్ కొత్తేమి కాదు. ఒక దశలో కెరీర్ ముగిసింది అనుకున్న టైమ్ లో ఒక్కసారిగా బౌన్స్ బ్యాక్ అయి మంచి హిట్స్ దక్కించుకున్నాడు. ఇటీవల విడుదలైన 'రాబిన్ హుడ్' చిత్రం మంచి హిట్ దక్కించుకుంటుంది అని అందరు అనుకున్నారు. కాని అది కూడా నిరాశపరిచింది.. ఇప్పుడు ఆయన చేస్తున్న 'తమ్ముడు' సినిమా అంచనాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. తమ్ముడు చిత్రాన్ని స్టార్ నిర్మాత దిల్ రాజు భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులని తప్పక ఆకట్టుకుంటుందని అంటున్నారు. 'వకీల్ సాబ్'తో మంచి డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తమ్ముడు చిత్రంలో నితిన్, సీనియర్ నటి లయ అక్క పాత్రల్లో కనిపించనున్నారు. కాంతార ఫేమ్ సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఓ కీలక యాక్షన్ ఎపిసోడ్ కోసం రెండు కోట్ల రూపాయల బడ్జెట్ వేశారన్న వార్తలు కూడా హాట్ టాపిక్ అయ్యాయి. ఈ సినిమా రిలీజ్ డేట్ పై కొంత కాలంగా సస్పెన్స్ ఉంది. ఇప్పుడు, అప్పుడు అంటూ వార్తలు తెగ వైరల్ కాగా, అన్ని అనుమానాలకు తెరదించుతూ మూవీ టీమ్ రిలీజ్ డేట్ ను ప్రకటించింది. మూవీ డైరెక్టర్ వేణు శ్రీరామ్ పుట్టిన రోజు సందర్భంగా ఓ స్పెషల్ వీడియో విడుదల చేస్తూ.. జులై 4న రిలీజ్ డేట్ ను ప్రకటించారు.



## మహేష్ హీరోయిన్‌కి త్వరలో తల్లి కాబోతుందంటూ ప్రచారం

మహేష్ బాబు నటించిన నాని చిత్రంలో కథానాయికగా నటించి తెలుగు ప్రేక్షకులని అలరించిన అందాల ముద్దుగుమ్మ అమీషా పటేల్. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయంతో ఈ అమ్మడు బాలీవుడ్‌లోను అనేక సూపర్ హిట్ చిత్రాలలో నటించింది. 49 ఏళ్ల వయస్సు వచ్చిన కూడా ఈ అమ్మడు ఇంకా పెళ్లి చేసుకోలేదు. స్టిల్ బ్యాచిలర్. అయితే ఈ వయస్సులో కూడా తాను పెళ్లి చేసుకోకపోవడం పట్ల ఎలాంటి బాధలేదని అంటుంది. పెళ్లికి ఎప్పుడు తను ప్రాధాన్యత ఇవ్వలేదని, తన పనిని ఎక్కువగా ఇష్టపడతానని అంటుంది. రిలేషన్ షిప్ లోకి ఎంటర్ కావాలంటే దానికి కొంత సమయం కేటాయించాలి. అలానే కొంత ఇంత ఇంట్రెస్ట్ కూడా ఉండాలి. ఇప్పుడు అవి రెండు తనకి లేవని అమీషా పేర్కొంది. తనలాంటి సక్సెస్ ఫుల్ ఉమెన్, ఇండిపెండెంట్ ఉమెన్‌తో ఏ పురుషుడైనా జీవించడం అంత సులభం కాదని కూడా అమీషా చెప్పారు. తన జీవితం ఇప్పటికే పూర్తి అయిందని, తన గురించి తనకు నమ్మకం ఉందని, కాబట్టి ఇప్పుడు తనకు జీవిత భాగస్వామి అవసరం లేదని అమీషా అంటుంది. బయట నుండి వచ్చి బాలీవుడ్‌లో మంచి స్థానం సంపాదించుకున్నందుకు గర్వంగా ఉందని అంటుంది. తాజాగా అమీషా పటేల్‌కి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తుంది.తాను త్వరలో తల్లి కాబోతుంది అంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం నడుస్తుంది. అందుకు కారణం ఇటీవల దుబాయ్‌లో విహారయాత్రకు వెళ్లినప్పుడు దిగిన కొన్ని ఫొటోలు ,వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది. అందులో ఆమె పొట్ట కాస్త ఉబ్బినట్టుగా కనిపించడంతో అమీషా గర్భవతి అని అంటున్నారు. ముఖ్యంగా, ఆమె ఒక వీడియోలో ఆకుపచ్చ రంగు బికినీ వేసుకొని ఉండగా, అందులో ఆమె బేబీ బంప్ లుక్‌తో కనిపించింది. దీంతో ఆమె ప్రెగ్నెంట్ అనే వార్తలు మరింత ఊపందుకున్నాయి. అంతేకాకుండా, ఆమె ఒక సందర్భంలో డ్రింక్ కోసం గ్లాసు పైకెత్తినప్పుడు వైన్ కాకుండా నీరు త్రాగడంతో అనుమానాలు బలపడ్డాయి. దీంతో నెటిజన్స్ కొన్ని క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. పెళ్లి కాకుండానే తల్లి అయిందంటూ తెగ ప్రచారాలు చేస్తున్నారు. అయితే అమీషా పటేల్ వ్యక్తిగత జీవితం ఎప్పుడూ హాట్ టాపిక్ అవుతూనే ఉంటుంది. గతంలో ఆమె నిర్వాన్ బిర్లాతో డేటింగ్ చేస్తోందనే వార్తలు వచ్చిన దానిపై స్పందించింది లేదు. ఇక తెలుగులో అమీషా పటేల్ బద్రి, నాని లాంటి చిత్రాల్లో నటించింది.






## అమెరికాలో రానా సందడి.. హాలీవుడ్ దిగ్గజాలతో భేటీ!

టాలీవుడ్ హీరో రానా నాయుడు యూఎస్‌లో సందడి చేశారు. ఇటీవల డబ్ల్యూడబ్ల్యూఈ రేజ్లింగ్ మేనియాలోనూ కనిపించారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న రానా మియామి గ్రాండ్ ప్రిక్స్ వీకెండ్ ఈవెంట్‌కు హాజరయ్యారు. అక్కడే హాలీవుడ్‌లో ప్రముఖ సంగీత దిగ్గజాలైన 50 సెంట్, ఆ?స్కార్ విజేత అయిన గూడింగ్ జూనియర్‌తో ముచ్చటించారు. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇండియాకు చెందిన లోకా లోకా పార్టీ సంస్థ ఏర్పాటు చేసిన ఈవెంట్‌కు రానా హాజరయ్యారు. ఈ నేపథ్యంలోనే లోకా లోకా సంస్థకు సహా వ్యవస్థాపకుల్లో ఒకరైన రానా దగ్గుబాటి ఈవెంట్‌లో సందడి చేశారు. ఈ కంపెనీకి హర్ష వడ్లమూడి, సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ కలిసి ముగ్గురు ఈ సంస్థకు కో ఓనర్స్‌గా ఉన్నారు. అమెరికా మార్కెట్లో తమ సంస్థ విస్తరణ కోసమే రానా అక్కడికి వెళ్లినట్లు తెలుస్తోంది. రానా చొరవతో అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ లైఫ్ స్టైల్ బ్రాండ్‌గా లోకా లోకా సంస్థ మరింత బలోపేతం కానుంది. ఈ సందర్భంగా వ్యాపారం, వినోదం, క్రీడల ప్రపంచానికి నిలయమైన మియామిలో రానా దగ్గుబాటి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు.

## 'హరి హర వీరమల్లు' ఫైనల్ షెడ్యూల్ కోసం పవన్ రెడీ



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు' చిత్రం చారిత్రక నేపథ్యంలో రూపొందుతోంది. 'రూల్స్ రంజన్' ఫేమ్ జ్యోతి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ సినిమా మొదటి భాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, వీడియో గ్లింప్స్, పాటలతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి భాగం చిత్రీకరణ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. అయితే, పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల మిగిలిన చిత్రీకరణ వాయిదా పడుతూ వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్ళీ ఈ చిత్ర షూటింగ్ ప్రారంభం కానుంది. తాజా సమాచారం ప్రకారం, పవన్ కళ్యాణ్ మే 4 నుండి షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది. మే 7-8 తేదీలలో షూటింగ్ పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభించనున్నారు. ఈ సినిమాలో మొత్తం 6 యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండగా, 20 నిమిషాల నిడివి గల ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను పవన్ కళ్యాణ్ స్వయంగా రూపొందించారు. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ స్టూడియోలో 61 రోజుల పాటు చిత్రీకరించారు. దీని కోసం పవన్ ఎంతో కష్టపడ్డారని, అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారని దర్శకుడు తెలిపారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటులు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సంగీత దిగ్గజం ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి సంగీతం మరియు నేపథ్య సంగీతం అందిస్తున్నారు.

# తీవ్ర అనారోగ్యంతో మూడేళ్ల బాలిక..
# జైన మతాచారం 'సంతార'తో మృతి

**భోపాల్:** మూడేళ్ల బాలికకు బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. శస్త్రచికిత్సతో పాటు చికిత్సలు విఫలమయ్యాయి. దీంతో మరణం అనివార్యమని భావించిన ఆ బాలిక తల్లిదండ్రులు జైన మతాచారాన్ని పాటించారు. స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షగా పేర్కొనే 'సంతార' వల్ల ఆ చిన్నారి మరణించింది. మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. పియూష్, వర్ష జైన్ దంపతులు ఐటీ నిపుణులు. వారి మూడేళ్ల కుమార్తె వియానా జైన్‌కు గత ఏడాది డిసెంబర్‌లో బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లుగా వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. ఆ చిన్నారికి నిర్వహించిన సర్జరీ విఫలమైంది. కాగా, ఆ కుటుంబం ఆధ్యాత్మిక మార్గం వైపు మొగ్గు చూపింది. మార్చి 21న జైన సన్యాసి రాజేష్ ముని మహారాజ్‌ను వారు సందర్శించారు. తల్లిదండ్రులైన పియూష్, వర్ష జైన్ అనుమతితో వారి కుమార్తె వియానా జైన్‌తో 'సంతార' ప్రతిజ్ఞ చేయించారు. దీంతో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్ష పాటించిన కొన్ని నిమిషాలకు ఆ చిన్నారి మరణించింది. మరోవైపు 'జైన ఆచారం 'సంతార'ను ప్రతిజ్ఞ చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కురాలిగా వియానాను 'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' గుర్తించింది. ఈ నేపథ్యంలో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షకు సంబంధించిన ఈ జైన మతాచారం మరోసారి చర్చకు దారి తీసింది. కేవలం మరణానికి దగ్గరగా ఉన్నప్పుడు లేదా బాగా వృద్ధప్యంలో ఉండి మతాచారాలు పాటించలేనప్పుడు, నయం కాని రోగంతో బాధపడుతున్నప్పుడు మాత్రమే 'సంతార'ను ఆచరించాలని జైన మత గ్రంథాలు చెబుతున్నాయి. కాగా,



జైన మతాచారం 'సంతార' చట్టపరమైన సవాళ్లను కూడా ఎదుర్కొన్నది. సంతారను చట్టవిరుద్ధంగా పరిగణించాలని, భారత శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్ 306 ప్రకారం ఆత్మహత్యతో సమానం చేయాలని 2015లో రాజస్థాన్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్వచ్ఛందంగా జీవితాన్ని ముగించాలన్న నిర్ణయం స్వీయ హాని అని ఆరోపించింది. దానిని మతపరమైన ఆచారంగా సమర్థించలేమని కోర్టు పేర్కొంది. మరోవైపు రాజస్థాన్ హైకోర్టు తీర్పుపై జైన సమాజం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో నెల తర్వాత ఈ తీర్పు ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిలిపివేసింది. మత స్వేచ్ఛ రక్షణ కింద సంతారాను జైనులు కొనసాగించడానికి సర్వోన్నత న్యాయస్థానం అనుమతించింది.

# తోకాడిస్తున్న పాకిస్తాన్..
# ఇగ్లా-ఎస్ మిస్సైల్స్‌ని సిద్ధం చేసిన భారత సైన్యం!

పహల్గాం తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. రోజురోజుకు పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇప్పటికే సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యం కవ్వింపులకు పాల్పడుతున్నది. ఈ క్రమంలోనే రష్యా నుంచి భారత్ ఇగ్లా-ఎస్ మిస్సైల్‌ని దిగుమతి చేసుకున్నది. అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు భారత్ ఈ స్మాల్‌రేంజ్ మిస్సైల్‌ను దిగుమతి చేసుకుంది. దాంతో భారత గగనతల రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం కానుందని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. సైన్యానికి ప్రభుత్వం ఇచ్చిన ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ పవర్స్‌ని ఉపయోగించుకొని వాటిని కొనుగోలు చేశారు. వాస్తవానికి ఈ మిస్సైల్స్ కొద్దిరోజుల కిందటే భారత్‌కు చేరుకోగా.. ప్రస్తుతం పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సరిద్దులకు తరలిస్తున్నారు. ఈ మిస్సైల్స్ ఫైటర్ జెట్స్, ఛాపర్స్, డోన్స్‌ని కూల్చొచ్చు. దాదాపు రూ.260 కోట్ల వ్యయంతో సైన్యం ఈ మిస్సైల్స్‌ని కొనుగోలు చేసింది. ఈ మిస్సైల్ పశ్చిమ సెక్టార్‌లో సరిహద్దుల్లో వాడేందుకు అనువుగా ఉండనున్నాయి. ఇవి ఇప్పటికే వాయుసేన అమ్ములపొదిలో ఉన్నాయి. ఫాస్ట్‌ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ కింద ఇటీవల కాలంలో ఆయుధాల విడిభాగాలు సైతం దిగుమతి చేసుకుంటున్నారు. దళాలను యుద్ధ సన్నద్ధతగా ఉంచేందుకు ఉపయోగపడుతున్నాయి. తాజాగా 48 లాంచర్లు, 90 ఇగ్లా-ఎస్ క్షిపణుల కోసం సైన్యం టెండర్ విడుదల చేసింది. వీటిని ఫాస్ట్‌ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ కిందే కొనుగోలు చేయనున్నారు. వీటితో పాటు తర్వాతి తరం ఇగ్లాలపై సైతం రక్షణశాఖ దృష్టి సారించింది. వీటికి లేజర్‌బీమ్ రైడింగ్ సామర్థ్యం ఉండడం విశేషం. 1990 నుంచి ఇగ్లా మిస్సైల్స్‌ని సైన్యం వినియోగిస్తున్నది. దేశీయంగా



ఉన్న సంస్థలు వీటిల్లో మార్పుతో ఇగ్లా-ఎస్ వెర్షన్ రెడీ చేశాయి. పాక్ సైన్యం పలు రకాల డ్రోన్లు, యూఏవీలు వినియోగిస్తున్న నేపథ్యంలో.. ఇగ్లా-ఎస్ మిస్సైల్ అవసరం భారత్‌కు ఎక్కువగా ఉండొచ్చని అంచనా. దేశీయంగా అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్ అండ్ ఇంటర్‌డిక్షన్ సిస్టమ్‌కి చెందిన మార్క్-1ని సైన్యం మోహరించనున్నిది. ఇది ఎనిమిది కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నుంచి డ్రోన్స్‌ని అడ్డుకునే సామర్థ్యం ఉంది. ఈ వ్యవస్థలో డ్రోన్‌లను కూల్చే లేజర్ టెక్నాలజీ ఉంది. ఇటీవల జమ్మూలో ఈ వ్యవస్థను ఉపయోగించి పాకిస్తాన్ సైన్యం డ్రోన్‌ను ఆర్మీ వైమానిక రక్షణ విభాగం కూల్చివేసింది.జ

# మాకు కావాల్సింది భాగస్వాములు.. బోధకులు కాదు


**న్యూఢిల్లీ:** యూరోపియన్ దేశాలపై భారత విదేశాంగ మంత్రి ఎన్ జైశంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ దేశాలు అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిపై ధ్వజమెత్తారు జైశంకర్. యూరోపియన్ దేశాలు భారత భౌగోళిక రాజకీయ వైఖరిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నాయంటూ విమర్శలు చేశారు. భారతదేశానికి భాగస్వాములు కావాలని, అంతే కానీ బోధకులు అవసరం లేదని చురకలంటిచారు. న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో జరిగిన ఆర్కిటిక్ సర్కిల్ ఇండియా ఫోరం సమావేశంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఐస్లాండ్ మాజీ అధ్యక్షుడు గ్రిమ్సన్ తదితరులతో జరిగిన చర్చావేదికలో యూరప్ తీరును జైశంకర్ బహిర్గతం చేశారు. యూరప్ దేశాల నుంచి భారత్ ఏం కోరుకుంటుదని అడిగిన ప్రశ్నలో భాగంగా జై శంకర్ఇలా సమాధానమిచ్చారు. 'మనం ప్రపంచాన్ని చూసినప్పుడు, భాగస్వాముల కోసం చూస్తాం. ముఖ్యంగా కొన్ని విదేశాలు చాలా బోధనలు చేస్తారు, వాటిని సొంత దేశంలో ఆచరించరు. కొన్ని యూరప్ దేశాలు ఇప్పటికీ ఈ సమస్యతో పోరాడుతున్నాయని నేను నమ్ముతున్నాను' అని అన్నారు. ఇప్పుడు యూరప్ దేశాలు వాస్తవిక వైపు అడుగులు వేయగలరా లేదా అనేది చూడాలి. మనం భాగస్వామ్యాన్ని చేసుకోవాలంటే, కొంత అవగాహన



ఉండాలి, కొంత సున్నితత్వం ఉండాలి, పరస్పర ప్రయోజనాల పట్ల అవగాహ ఉండాలి, ప్రపంచం ఎలా పనిచేస్తుందో గ్రహించాలి, ఈ విషయంలో కొన్ని యూరప్ దేశాలు సమర్థవంతంగా ఉండగా, మరికొన్ని వెనుకబడి ఉన్నాయన్నారు. గతంలో కూడా యూరప్ దేశాల తీరుపై జైశంకర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారి సమస్యల్ని ప్రపంచ సమస్యలుగా చూపిస్తారని, ప్రపంచ సమస్యల్ని మాత్రం వారు పట్టించుకోరంటూ వ్యాఖ్యలు చేశారు.

## రోడ్డుపై వెళ్తున్న కారు పేలి.. డ్రైవర్ సజీవ దహనం

**రాంచీ:** రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు చెలరేగాయి. కొన్ని క్షణాల్లోనే ఆ కారులో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో మంటల్లో కాలి డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. ఇది చూసి అక్కడున్న జనం షాక్ అయ్యారు. జార?ండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. కద్మా ప్రాంతంలో రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు వ్యాపించాయి. దీంతో డ్రైవర్ కారును రోడ్డుపై ఆపాడు. ఆ కారు డిక్కీలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఆ మంటల్లో కారు కాలిపోయింది. కారు డ్రైవ్ చేసిన వ్యక్తి సజీవ దహనమయ్యాడు. ఈ సంఘటన చూసి అక్కడున్న జనం షాక్ అయ్యారు. కాగా, ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే పోలీసులు, ఫోరెన్సిక్ బృందం అక్కడకు చేరుకున్నారు. మృతుడ్ని సునీల్ అగర్వాల్‌గా గుర్తించారు. కారు పేలిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



## వక్ఫ్ చట్టం చట్టబద్ధతపై
## రేపు 'సుప్రీం'లో మళ్లీ విచారణ..!



కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపు సుప్రీంకోర్టు సోమవారం మరోసారి విచారణ జరుపనున్నది. గత విచారణ సమయంలో చట్టంలోని రెండు వివాదాస్పద నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు కేంద్రం హామీ ఇచ్చింది. మే 5వ తేదీ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం తెలిపింది. వక్ఫ్ కౌన్సిల్, బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించొద్దని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. గత విచారణ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. అన్నిరకాలుగా జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే చట్టాన్ని రూపొందించినట్లు పేర్కొంది. ప్రభుత్వం పూర్తిస్థాయి వాదనలు వినకపోవడం సముచితం కాదని పేర్కొన్నారు. ఇవే పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొలగించొద్దని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో ఎక్స్-అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే అయ్యుండాలనీ చెప్పింది. మతంతో సంబంధం లేకుండా ఎక్స్ అఫీషియో సభ్యులను నియమించొచ్చని.. ఈ మేరకు వక్ఫ్(సవరణ) చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై స్టే విధించేందుకు ప్రతిపాదించింది. వక్ఫ్ (సవరణ) చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖయ్యాయి. ఇప్పటికే పలుసార్లు విచారించిన సర్వోన్నత న్యాయస్థానం కేంద్రం విజ్ఞప్తి మేరకు గడువు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు మే 5వ తేదీకి వాయిదా వేసింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్లప విచారించనున్నది.


## 'అది నా బాధ్యత..
## మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుంది'



దిల్లీ: భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై దాడులకు ప్రయత్నించేవారికి తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం రక్షణ మంత్రిగా తన బాధ్యత అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పని తీరు, పట్టుదల గురించి అందరికీ తెలుసన్న రాజ్‌నాథ్.. ఆయన నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది కచ్చితంగా జరిగి తీరుతుందని తాను హామీ ఇస్తున్నానన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు, పాక్‌పై ప్రతీకార చర్యలను కేంద్రం పరిశీలిస్తున్న వేళ రాజ్‌నాథ్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. దిల్లీలో జరిగిన సంస్కృతి జాగరణ్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "మన వీర సైనికులు ఎల్లప్పుడూ దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతుంటే.. రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారు. ఒక వైపు మన సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే.. సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత. దేశంపై దాడికి ప్రయత్నించేవా రికి తగిన రీతిలో బదులివ్వడం నా విధి. మీకు మన ప్రధాని గురించి బాగా తెలుసు. ఆయన వర్కింగ్ స్టైలేంటో, పట్టుదల ఏంటో తెలుసు. ఆయన సారథ్యంలో మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుందని మీకు హామీ ఇస్తున్నా. భారత్ శక్తి సాయుధ దళాల్లోనే కాదు.. దాని సంస్కృతి, ఆధ్యాత్మికతలోనూ ఉంది" అని వ్యాఖ్యానించారు.

## కోహినూర్ వజ్రాన్ని భారత్‌కు తిరిగి ఇచ్చేస్తారా..?
## బ్రిటన్ మంత్రి ఏమన్నారంటే?

**దిల్లీ:** బ్రిటన్ మహారాణి కిరిటంలో పొదివి ఉన్న కోహినూర్ వజ్రం విశిష్ఠత గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. దానిని తిరిగి భారత్‌కు ఇచ్చేస్తారా? అన్న ప్రశ్నకు బ్రిటన్ సాంస్కృతిక, మీడియా, క్రీడల శాఖ మంత్రి లీసా నాండీ బదులిచ్చారు. భారత్, బ్రిటన్ మధ్య సాంస్కృతిక కళాఖండాల మార్పిడి కోసం ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరుగుతున్నట్లు చెప్పారు. అన్నీ



సానుకూలంగా జరిగితే.. అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం రావొచ్చని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. ఇదే అంశంపై భారత్ సాంస్కృతిక శాఖ మంత్రితోనూ చర్చించినట్లు చెప్పారు. అధికారిక పర్యటనలో భాగంగా ప్రస్తుతం లీసా నాండీ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా దిల్లీలో ఆమె మీడియాతో మాట్లాడారు. సృజనాత్మకత, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో భారత్‌లో దృఢమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నట్లు లీసా తెలిపారు. " సినిమా, టీవీ, మ్యూజిక్, క్రీడా రంగాల్లో బ్రిటన్ దూసుకుపోతోంది. ఆయా రంగాలకు సంబంధించిన బ్రిటన్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. భారత్ సహకరిస్తే.. వాటిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్ల వచ్చన్న గట్టి నమ్మకం మాకుంది. అందుకు భారత్ కూడా మద్దతిస్తుందని ఆశిస్తున్నాం" అని లీసా తెలిపారు. భారత్ పర్యటన కోసం శుక్రవారం దిల్లీ చేరుకున్న ఆమె.. సాంస్కృతిక శాఖకు సంబంధించిన పలు ఒప్పందాల గురించి కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో చర్చలు జరుపుతున్నారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిపైనా ఆమె స్పందించారు. ఈ దారుణఘటనలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి నివాళులర్పించారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, ఉగ్రవాదం నిర్మూలనకు ప్రపంచదేశాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కాగా, భారత్‌కు చెందిన 108 క్యారెట్ల విలువైన కోహినూర్ వజ్రాన్ని 1849లో మహారాజ్ దులీప్ సింగ్.. విక్టోరియా మహారాణికి ఇచ్చేశారు. అప్పటి నుంచి ఆ వజ్రం వారి ఆధీనంలోనే ఉంది. రాణి కిరీటంలో అమర్చారు. అయితే, దానిని తిరిగి తీసుకోవాలని భారత ప్రభుత్వం దౌత్యమార్గాల్లో ప్రయత్నించినప్పటికీ.. అది కార్యరూపం దాల్చలేదు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.